




# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక









ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 186 గురువారం 05 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 25 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


## 26 రకాల వివరాలతో
# ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

- అసెంబ్లీ చాంబర్‌లో ఎఫ్‌బీఎంఎస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- వివిధ శాఖల నుంచి సమాచారాన్ని సమీకృతం చేయాలని సూచన
- ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటాబేస్ సిద్ధం చేయనున్న అధికారులు
- 26 రకాల అంశాలతో పకడ్బందీగా డేటాబేస్ రూపొందించాలన్న సీఎం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ
- "వైకాపా హయాంలో ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు
- గత ప్రభుత్వంలో యువత పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లిన పరిస్థితి
- 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి దానిపై ఓ కమిటీని కూడా నియమించాం



**అమరావతి**

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చేలా రూపొందిస్తున్న 'ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' (ఎఫ్ బీఎంఎస్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా అసెంబ్లీలోని తన చాంబర్‌లో అధికారులతో ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఫ్యామిలీ ఐడీ, ఆధార్, రైస్ కార్డ్, మొబైల్ నెంబర్, విద్యార్హతలు, వృత్తి, చిరునామా, వ్యవసాయ భూమి, ఇతర ఆస్తుల వివరాలు వంటి మొత్తం 26 రకాల అంశాలతో పకడ్బందీగా డేటాబేస్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ డేటాబేస్ రూపకల్పన కోసం ఎస్‌జీఎస్‌డబ్ల్యూ, డిస్కమ్స్, పురపాలక శాఖ, వెబ్‌ల్యాండ్, వాహన్, హెచ్‌ఆర్‌ఎంఎస్, - మిగతా3లో



## వర్సిటీలను బంధుగణంతో నింపేసి
# భ్రష్టుపట్టించారు

- ప్రభుత్వ బడిలోని విద్యార్థిని సొంత బిడ్డలా భావించాలన్న నారా లోకేశ్
- జీవో 117తో గత పాలకులు విద్యావ్యవస్థను కుప్పకూల్చారని ఆగ్రహం
- యూనివర్సిటీల వీసీలుగా బంధువులు, అర్హత లేనివారేనని ఆరోపణలు
- టీచర్లను వైన్ షాపుల కాపలాకు వాడిన దుస్థితి గతానిది అంటూ విమర్శలు
- త్వరలో మెగా డీఎస్సీ తరహాలో అధ్యాపక పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటన

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలిపేలా 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'ను ప్రపంచానికి చాటుదామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. శాసనసభలో విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్ల ప్రతిపాదనల సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో జరిగిన విధ్వంసం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను సవివరంగా వెల్లడించారు. రాజకీయాలకు - మిగతా3లో



## ఈ ఎన్నికల్లో విజిల్ మారుమోగుతుంది

- ఐపీఎల్‌లో సీఎస్‌కేకు విజిల్ వేస్తే ఎన్నికల్లో టీవీకే విజిల్‌కు ఓటేస్తారు
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు తనకు భావోద్వేగమన్న నటుడు విజయ్
- మిగతా పార్టీలకు సాధారణ ఎన్నిక అని వ్యాఖ్య



## 'రాజ్యసభ' బరిలో హేమాహేమీలు

- అభ్యర్థుల జాబితాను ఖరారు చేసిన బీజేపీ
- మహారాష్ట్ర నుంచి ఖాళీ అవుతున్న ఏడు స్థానాలకు గాను బరిలోకి నలుగురు కీలక నేతలు
- 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ తన పట్టును నిరూపించుకునే దిశగా అడుగులు



## మరో నాలుగైదు వారాలు
# ఈ యుద్ధం కొనసాగవచ్చు

- రక్షణ రంగ కాంట్రాక్టర్లతో డొనాల్డ్ ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్!
- రెండు రోజుల్లో అత్యవసర సమావేశం ఉండే అవకాశం
- ఇరాన్‌తో యుద్ధం కారణంగా తగ్గుతున్న క్షిపణులు, ఆయుధ సామాగ్రి
- ఆయుధ ఉత్పత్తిని త్వరితగతిన పెంచే అంశంపై చర్చించనున్న ట్రంప్



## పర్షియన్ గల్ఫ్, ఒమన్ ప్రాంతాల్లో చిక్కుకున్న భారత నౌకలు

- సముద్ర మార్గాల్లో చిక్కుకుపోయిన 37 భారత నౌకలు, 1,109 మంది నావికులు
- పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు
- హర్మూజ్ జలసంధి మూసివేత



## రాజ్యసభకు నితీశ్ కుమార్?

- నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లనున్నారా?
- నితీశ్ కుమార్ రేపు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేయనున్నారని కథనాలు
- రాజ్యసభకు ఎన్నికయ్యాక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారని ఊహాగానాలు
- కుమారుడు నిశాంత్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారని కథనాలు

## భారత్ గ్లోబల్ పవర్‌గా ఎదగకుండా చేయడానికే

- అమెరికా అగ్రరాజ్య హోదాను నిలుపుకోవడానికి ప్రపంచ ఘర్షణలను ప్రోత్సహిస్తోంది
- 'సమీప భవిష్యత్తులో ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన దేశాలుగా భారత్, చైనా, రష్యా, అమెరికా ఉంటాయి
- అయితే, భారత్ లేదా చైనా తనతో పాటు సమాన శక్తులుగా ఎదగడాన్ని అమెరికా జీర్ణించుకోదు.
- ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి (ఖమేనీ ప్రతినిధి)





## పశ్చిమాసియా యుద్ధంలోకి పాకిస్థాన్!



## హిందుత్వం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

- నీ జీవితంలో నీ భార్యతో కలిసి తిరుమలకు రాలేవు.. ఎందుకంటే!
- జగన్‌పై బీఆర్ నాయుడు ఫైర్
- అన్యమతస్తుల తొలగింపు నిర్ణయంతోనే తనపై కుట్రలు చేస్తున్నారని ఆరోపణ
- జగన్ భార్యతో కలిసి తిరుమలకు వస్తేనే జనం నమ్ముతారని స్పష్టీకరణ

**అమరావతి**

వైసీపీ అధినేత జగన్ పై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆయన జగన్‌ను ప్రశ్నిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హిందుత్వం గురించి గానీ, శ్రీవారి గురించి గానీ మాట్లాడే నైతిక అర్హత - మిగతా3లో

# మండలిలో యుద్ధం!

- మండలిని కుదిపేసిన తిరుమల కల్తీ నెయ్యి
- అధికార, విపక్షాల మధ్య తీవ్ర మాటల యుద్ధం
- శాసనమండలిని కుదిపేసిన తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి అంశం
- ప్రకటన తర్వాత చర్చ చేపట్టాలని ఛైర్మన్‌కు వినతి
- ప్రకటన లేకుండానే చర్చ చేపడతామనడంపై సభ్యుల మధ్య వాదోపవాదాలు
- భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించవద్దు



**అమరావతి**

తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసన మండలి దద్దరిల్లింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో తిరుమలలో నెయ్యి కల్తీనే జరగలేదని వైఎస్సార్సీపీ సభ్యులు వెనకేసుకు రాగా మంత్రులు దీటుగా తిప్పి కొట్టారు. నెయ్యి కల్తీకి ముమ్మాటికీ వైఎస్సార్సీపీ పాపమేనని మంత్రులు మండిపడ్డారు. పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభలో గందరగోళం నెలకొంది. జగన్ సహా ఇతర నేతలపై కూటమి నేతలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. జగన్ క్రిష్టియన్ అంటూ మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపగా వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనతో సభ రేపటికి వాయిదా పడింది. తీవ్ర గందరగోళం, వాడీవేడీ వాదనలు, ఛైర్మన్ తీరుపై మంత్రులు, కూటమి సభ్యుల అభ్యంతరాలతో కల్తీ నెయ్యి అంశంపై శాసన మండలిలో - మిగతా3లో

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పర్షియన్ గల్ఫ్, ఒమన్ ప్రాంతాల్లో చిక్కుకున్న భారత నౌకలు

పశ్చిమ ఆసియాలో అమెరికా, ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ప్రపంచ రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి మూతపడటంతో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో సుమారు 37 భారత నౌకలు నిలిచిపోయాయి. వీటిలో 1,109 మంది నావికులు ఉన్నట్లు కేంద్ర వర్గాలు తెలిపారు. వీటిలో కొన్ని నౌకలు ముడి చమురు, ాచీ+ని ఇండియన్? పోర్ట్?లకు రవాణా చేస్తున్నాయి. మరికొన్ని గల్ఫ్ దేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తులను తీసుకొచ్చేందుకు వెళ్తున్నాయి. కాగా, హర్మూజ్ జలసంధి మూసివేయడంతో రవాణాకు పూర్తిగా అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆయా కంపెనీలతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షిస్తోంది. భారతీయ నావికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు మరణించారు. భారత్ తన చమురు అవసరాల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. ఈ క్రమంలో పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 37 నౌకల్లో అత్యధిక శాతం ముడి చమురును, ఎల్?ఎన్?జీని తీసుకొస్తున్నాయి. మరికొన్ని నౌకలు పెట్రోలియం ఉత్పత్తులను తీసుకురావడానికి గల్ఫ్ దేశాల వైపు వెళ్తుండగా మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నౌకల రాకపోకలు ఆగిపోవడం వల్ల రాబోయే రోజుల్లో దేశీయంగా ఇంధన ధరలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



### క్విక్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు

సముద్ర మార్గాల్లో తీవ్రతను గమనించిన కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. కేంద్ర షిప్పింగ్, ఓడరేవుల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నౌకాయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్విక్ రెస్పాన్స్ టీమ్?ను ఏర్పాటు చేశారు. ఇది వివిధ అథారిటీల మధ్య సమన్వయం చేస్తూ, నావికులు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని ఈ టీమ్ అందించనుంది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) నిరంతరం షిప్పింగ్ కంపెనీలతో టచ్‌లో ఉంటూ నౌకల కదలికలను ట్రాక్ చేస్తుంది. నావికుల కుటుంబాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్సీల (ఆర్పీఎల్ఎస్) అందుబాటులోకి తెచ్చారు.

### భారత మిషన్లతో సన్నిహిత సమన్వయం

ఇదిలా ఉండగా, కేంద్రం నౌకాదళాన్ని కూడా అప్రమత్తం చేసింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో భారత వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు 'ఆపరేషన్ సంకల్ప్' వంటి చర్యలను వేగవంతం చేసే ఆలోచనలో ఉంది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ (×ఖీజ-×ూ=), గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ఇదిలా ఉండగా, హర్మూజ్? జలసంధి మూసివేయడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ తీవ్రంగా పరిగణించారు. ప్రపంచ ఇంధన సరఫరాకు కీలక మార్గమైన జలసంధి గుండా ప్రయాణించే చమురు ట్యాంకర్లకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ వాణిజ్యాన్ని, ముఖ్యంగా ఇంధన సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండేందుకు అమెరికా తనసైనిక శక్తిని ఉపయోగిస్తుందని ట్రంప్? పేర్కొన్నారు. గల్ఫ్ ప్రాంతంలో సముద్ర వాణిజ్యాన్ని కాపాడటానికి అమెరికా తక్షణ చర్యలు చేపడుతుందని ఆయన వెల్లడించారు. యుద్ధం పరిస్థితుల్లో లేదా రాజకీయ అస్థిరత ఉన్న సమయాల్లో రవాణా నౌకలకు సాధారణ బీమా సంస్థలు రక్షణ కల్పించడానికి వెనుకాడతాయి. అయితే, దీన్ని దృష్టిలో ఉంచుకుని అధ్యక్షుడు ట్రంప్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అమెరికా ప్రభుత్వ రంగానికి చెందిన 'యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)' ద్వారా గల్ఫ్ ప్రాంతంలో ప్రయాణించే అన్ని నౌకలకు 'పొలిటికల్ రిస్క్ ఇన్సూరెన్స్' అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# భారత్ గ్లోబల్ పవర్‌గా ఎదగకుండా చేయడానికే

**న్యూఢిల్లీ:** భారత్‌తో పాటు చైనాను గ్లోబల్ పవర్స్‌గా ఎదగకుండా చేయడానికే తమ దేశంతో అమెరికా ఘర్షణలకు దిగుతోందని ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి (ఖమేనీ ప్రతినిధి) అన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్న నేపథ్యంలో అబ్దుల్ మజీద్ ఇవాళ ఢిల్లీలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇరాన్ సుప్రీం లీడర్ కార్యాలయం నుంచి భారత్‌కు ప్రత్యేక ప్రతినిధిగా అబ్దుల్ మజీద్ ఉన్నారు.

అమెరికా అగ్రరాజ్య హోదాను నిలుపుకోవడానికి ప్రపంచ ఘర్షణలను ప్రోత్సహిస్తోందని అబ్దుల్ మజీద్ ఆరోపించారు. "సమీప భవిష్యత్తులో ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన దేశాలుగా భారత్, చైనా, రష్యా, అమెరికా ఉంటాయి. అయితే, భారత్ లేదా చైనా తనతో పాటు సమాన శక్తులుగా ఎదగడాన్ని అమెరికా జీర్ణించుకోదు. అందుకే దీన్ని అడ్డుకోవడానికి ఈ యుద్ధాలను ప్రేరేపించి అమెరికా తన ప్రపంచ ఆధిపత్యాన్ని కొనసాగించాలనుకుంటోంది" అని అబ్దుల్ మజీద్ చెప్పారు.

### అమెరికా ప్రారంభించిన యుద్ధమిది..

ఈ యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికా, ఇజ్రాయెల్ అని, ఇరాన్ కాదని అబ్దుల్ మజీద్ తెలిపారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నుంచి తమ దేశం తనను తాను రక్షించుకుంటోందని ఇరాన్ భద్రతాధికారి అలీ లారిజానీ కూడా ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. "మాపై దాడి చేసి మా పౌరులపై బాంబులు వేస్తున్నారు. మేము కేవలం మమ్మల్ని మేము రక్షించుకుంటున్నాం" అని చెప్పారు. యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికానే కాబట్టి దానిని ముగించాల్సింది కూడా ఆ దేశమేనని అబ్దుల్ మజీద్ తెలిపారు. వారు ఆపితే తాము కూడా ఆపుతామని ఆయన అన్నారు.



ఇరాన్ రెండు యుద్ధాలు ఎదుర్కొంటోందని అబ్దుల్ మజీద్ తెలిపారు. ఒకటి అమెరికా, ఇజ్రాయెల్‌తో సైనిక ఘర్షణ, మరొకటి నకిలీ వార్తల యుద్ధం అని అన్నారు. "అమెరికా, ఇజ్రాయెల్‌పై సైనిక యుద్ధాన్ని మేము ఎదుర్కోగలం. అయితే దీనికంటే పెద్ద మరో యుద్ధం జరుగుతోంది. అదే నకిలీ కథనాల యుద్ధం. ఈ యుద్ధంలో వారు నకిలీ వార్తలు సృష్టిస్తారు. ఇరాన్ ప్రజలు పాలన మార్పు కోరుకుంటున్నారని చెబుతారు" అని ఆయన అన్నారు. మొత్తానికి ఇతర దేశాల ఎదుగుదలను అడ్డుకోవడమే అమెరికా లక్ష్యమని, తద్వారా వాషింగ్టన్‌కు తన ఆధిపత్యాన్ని కొనసాగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

# పశ్చిమాసియా యుద్ధంలోకి పాకిస్థాన్!

**ఇస్లామాబాద్:** పశ్చిమాసియా యుద్ధంలోకి తాము కూడా దిగే పరిస్థితి రావచ్చని పాకిస్థాన్ సంకేతాలు ఇచ్చింది. సౌదీ అరేబియాతో తమకు ఉన్న ద్వైపాక్షిక రక్షణ ఒప్పందాన్ని కారణంగా చూపింది. ఈ ఒప్పందం నాటోను పోలి ఉంటుంది. ప్రతీకార దాడుల్లో ఇరాన్‌ను లక్ష్యంగా పెట్టుకున్న గల్ఫ్ దేశాల్లో సౌదీ అరేబియా ఒకటి. సౌదీ అరేబియాపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించవద్దని ఇరాన్‌ను హెచ్చరించినట్టు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ చెప్పారు. సౌదీ అరేబియాతో తమకు రక్షణ ఒప్పందాన్ని ఉన్నట్టు ఇరాన్‌కు అర్థమయ్యేలా చేశానని దార్ అన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించిన తర్వాత మొదలైన ఇరాన్ యుద్ధానికి కూడా ఈ రక్షణ ఒప్పందం వర్తిస్తుందని స్పష్టంగా తెలిపారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య మొదలైన ఘర్షణ ఇతర దేశాలనూ తాకిన విషయం తెలిసిందే. పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలు, రాయబార కార్యాలయాలు, ఇంధన మౌలిక వసతులపై ఇరాన్ దాడులు చేసింది. మంగళవారం రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయ ప్రాంగణంలో ఉన్న సీఐఏ ప్రధాన కార్యాలయం (సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ప్రధాన కేంద్రం)పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. ఒక రోజు ముందు సౌదీ అరేబియాలోని అతిపెద్ద రిఫైనరీలలో ఒకటైన రాస్ తనూరా చమురు శుద్ధి కేంద్రంపై దాడి జరిగింది. దాంతో కార్యకలాపాలు నిలిచిపోయాయి.



### ఇరాన్‌తో పాక్ చర్చలు

పాకిస్థాన్-సౌదీ అరేబియా మధ్య ఉన్న రక్షణ ఒప్పందం రియాద్‌పై ప్రభావం చూపిందని, భారీ దాడులు జరగకుండా చేసిందని దార్ చెప్పారు. ఇతర దేశాల కంటే సౌదీ అరేబియాపై దాడులు తక్కువగా జరిగాయని ఆయన తెలిపారు. దీనికి ప్రతిగా సౌదీ భూభాగాన్ని ఇరాన్‌పై దాడులకు వినియోగించరాదని హామీ ఇవ్వాలని టెహ్రాన్ కోరిందని దార్ తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో సౌదీ-పాక్ మధ్య కుదిరిన నాటో తరహా రక్షణ ఒప్పందం ప్రకారం.. ఒక దేశంపై దాడి జరిగితే అది ఇరు దేశాలపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. బుధవారం సౌదీ అరేబియా స్పందిస్తూ.. ఇరాన్ చేసిన దాడులపై ప్రతిస్పందించే హక్కు తమకు ఉందని స్పష్టం చేసింది. యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ అధ్యక్షతన అర్ధరాత్రి జరిగిన మంత్రివర్గ సమావేశం తర్వాత ఈ ప్రకటన వెలువడింది.

### పాకిస్థాన్‌కు ప్రమాదకరం

ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధ విమానాలను మోహరించడం పాకిస్థాన్‌కు ప్రమాదకరం. ఇరాన్‌కు మద్దతు ఇచ్చే 4 కోట్ల షియా జనాభా పాకిస్థాన్‌లో ఉంది. గత వారం అమెరికా--ఇజ్రాయెల్ దాడుల్లో సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించిన తర్వాత పాక్‌లో హింసాత్మక నిరసనలు జరిగాయి. ఈ హింసలో దాదాపు 35 మంది మరణించారు. అంతేగాక, అఫ్గానిస్థాన్‌లోని తాలిబాన్‌లతో సరిహద్దు ఘర్షణలో పాకిస్థాన్ నిమగ్నమై ఉంది. ఇలాంటి పరిస్థితిలో ఇరాన్‌తో పెట్టుకుంటే పాకిస్థాన్ సమస్యలు మరింత పెరుగుతాయి.

## ఈ ఎన్నికల్లో విజిల్ మారుమోగుతుంది



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు తనకు, తనను ప్రేమించే వారికి భావోద్వేగమని ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికలు మిగతా పార్టీ వారికి సాధారణమే అన్నారు. తమకు మాత్రం ఒక భావోద్వేగమని వ్యాఖ్యానించారు. తంజావూరు జిల్లాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పార్టీ మేనిఫెస్టోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో ఢిల్లీ టీమ్ బీజేపీతో పాటు అన్ని జట్లను టీవీకే ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఐపీఎల్ క్రికెట్‌లో తమిళనాడు చెన్నై సూపర్ కింగ్స్‌కు విజిల్ వేస్తే ఈ ఎన్నికల్లో టీవీకే విజిల్ గుర్తు మారుమోగుతుందని అన్నారు. ప్రజలకు తనతో ఉన్న అనుబంధాన్ని ఎవరూ విడదీయలేరని అన్నారు. ఈ సందర్భంగా తాను అధికారంలోకి వస్తే ఏమేం చేస్తానో హామీలు ఇచ్చారు. రెండెకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతు బిడ్డల ఉన్నత విద్యకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. అయితే ఆ కుటుంబాల్లో ఏ ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదనే నిబంధనను కూడా ఆయన స్పష్టం చేశారు. ఉన్నత విద్య కోసం భారీగా ఖర్చు చేయలేని పేద కుటుంబాలకు సహకరించాలనేది తన ఉద్దేశమని చెప్పారు. మత్స్యకారుల కుటుంబాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మరో నాలుగైదు వారాలు ఈ యుద్ధం కొనసాగవచ్చు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్‌కు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌తో ఐదు రోజులుగా అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం చేస్తోన్న విషయం తెలిసిందే. మరో నాలుగైదు వారాలు ఈ యుద్ధం కొనసాగవచ్చని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అదే సమయంలో అమెరికా వద్ద ఉన్న క్షిపణి, ఆయుధ నిల్వలు తగ్గుతున్నట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ అత్యవసర సమావేశానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. రక్షణ రంగ కాంట్రాక్టర్లు, ఇతర ఉన్నతాధికారులను ట్రంప్ శ్వేతసౌధానికి ఆహ్వానించినట్లు అంతర్జాతీయ మీడియా చెబుతోంది. ఆయుధ ఉత్పత్తిని త్వరితగతిన పెంచే అంశంపై వారితో ఆయన చర్చించే అవకాశాలున్నాయి. రెండు రోజుల్లో ట్రంప్ వారితో భేటీ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్‌తో యుద్ధం కారణంగా అమెరికా అమ్ములపొదిలో భారీగా క్షిపణులు తగ్గిపోయినట్లు పెంటగాన్ నివేదిక లీక్ అయింది. ఆయుధ కర్మాగారాన్ని తిరిగి నింపడానికి రక్షణ శాఖ పెంటగాన్ చర్యలు తీసుకుంటున్నట్లు కథనాలు వచ్చాయి. ఇందుకు భారీ మొత్తంలో ఖర్చయ్యే అవకాశం ఉందని అంచనా వేశాయి. గత మూడు నాలుగేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం సాగుతోంది. ఉక్రెయిన్‌కు నాలుగేళ్లుగా అమెరికా ఆయుధాలు అందిస్తోంది. అమెరికా వద్ద ఆయుధాలు తగ్గిపోవడానికి ఇది కూడా కారణం.


## 'రాజ్యసభ' బరిలో హేమాహేమీలు..





న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ తన అభ్యర్థుల జాబితాను ఖరారు చేస్తోంది. మహారాష్ట్ర నుంచి ఖాళీ అవుతున్న ఏడు స్థానాలకు గాను నలుగురు కీలక నేతలను బరిలోకి దించుతున్నట్లు బుధవారం పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. ఈ జాబితాలో కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, ప్రముఖ నేతలు మాయా చింతామన్ ఇవ్నతే, రాంరావు వాడ్కుటేలకు చోటు దక్కింది. మార్చి 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ తన పట్టును నిరూపించుకునే దిశగా అడుగులు వేస్తోంది. మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాలకు సంబంధించి కూడా బీజేపీ తొమ్మిది మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. బీహార్ నుంచి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో పాటు శివేష్ కుమార్‌లను బరిలోకి దించారు. నితిన్ నబిన్ నియామకం పార్టీలో సరికొత్త చర్చకు దారితీసింది. గత జనవరిలో జె.పి. నడ్డా స్థానంలో బాధ్యతలు చేపట్టిన 45 ఏళ్ల నబిన్, బీజేపీలో మూడవ తరం నాయకత్వ ఎదుగుదలకు నిదర్శనంగా నిలిచారు. అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె. అద్వానీ వంటి దిగ్గజాల మార్గదర్శకత్వంలో ఎదిగి, నేడు ప్రధాని మోదీ, అమిత్ షా నాయకత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన నబిన్, ప్రస్తుతం బంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హర్యానాలో రాజ్యసభ అభ్యర్థిగా కర్నాల్ మాజీ ఎంపీ సంజయ్ భాటియాను పార్టీ ఎంపిక చేసింది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు అత్యంత సన్నిహితునిగా పేరున్న భాటియా, తనలాంటి సాధారణ కార్యకర్తకు ఈ అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 90 మంది సభ్యులున్న హర్యానా అసెంబ్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ ఉండటంతో భాటియా ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ఇక అస్సాం నుంచి తెరష్ గోవాలా, జోగెన్ మోహన్; ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీ వర్మ, ఒడిశా నుంచి ఆ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మన్మోహన్ సామల్, సుజిత్ కుమార్‌లను బీజేపీ అధిష్టానం నామినేట్ చేసింది.

## రాజ్యసభకు నితీశ్ కుమార్?



నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారా? అనే చర్చ జాతీయ మీడియాలో జోరుగా సాగుతోంది. ఆయన రాజ్యసభకు వెళ్లనున్నారని, ఆ తర్వాత ఆయన తన పదవికి రాజీనామా చేస్తారనే ఊహాగానాలు బీహార్ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. నితీశ్ కుమార్ రేపు పార్లమెంటు ఎగువ సభకు నామినేషన్ దాఖలు చేయనున్నారని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. జేడీయూ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా బుధవారం ఢిల్లీ నుంచి పాట్నాకు వచ్చి నితీశ్ కుమార్‌తో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కూడా ఢిల్లీ నుంచి పాట్నాకు వచ్చినట్లు తెలుస్తోంది. బీహార్‌లో జరుగుతున్న పరిణామాలు నితీశ్ కుమార్ రాజ్యసభకు వెళతారని, ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తారనే ప్రచారానికి బలం చేకూరుస్తున్నాయి. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తే ఆయన తర్వాత ఎవరు అనే చర్చ సాగుతోంది. ఆయన కుమారుడు నిశాంత్ రాజకీయాల్లోకి రానున్నారని, త్వరలో జేడీయూ ఈ అంశంపై ప్రకటన చేస్తుందని బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ ఇప్పటికే వెల్లడించారు. తన కుమారుడు రాజకీయల్లోకి రావడానికి నితీశ్ కుమార్ కూడా అంగీకరించారని అంటున్నారు. నిశాంత్‌కు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం సాగుతోంది. బీహార్‌లో ఎన్డీయేకు 202 సీట్ల బలం ఉండగా, ఒక రాజ్యసభ సీటు గెలవడానికి 41 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ఎన్డీయే కూటమి 4 నుంచి ఐదు సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది.

# వర్సిటీలను బంధుగణంతో నింపేసి భ్రష్టుపట్టించారు

-మొదటిపేజీ తరువాయి
అతీతంగా ప్రజాప్రతినిధులందరూ ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని, వాటి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో విద్యాశాఖలో కోలుకోలేని విధ్వంసం జరిగిందని లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. అనాలోచితంగా తీసుకొచ్చిన జీవో 117 వల్ల ప్రభుత్వ పాఠశాలలు తీవ్రంగా నష్టపోయాయని, వ్యవస్థ మొత్తం కుప్పకూలిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో ఏకంగా 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని గణాంకాలతో సహా వివరించారు. డ్రాప్ బాక్సుల విధానాన్ని దుర్వినియోగం చేసి, సుమారు 3 లక్షల మంది పిల్లల పేర్లతో మధ్యాహ్న భోజనం, కిట్ల నిధులను డ్రా చేసుకున్నారని ఆరోపించారు. కేవలం నంబర్లను మేనేజ్ చేయడానికే గత పాలకులు పరిమితమయ్యారని మండిపడ్డారు.

**అధఃపాతాళానికి పడిపోయిన ప్రమాణాలు**

గత ప్రభుత్వ చర్యల వల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు (లెర్నింగ్ అవుట్ కమ్స్) దారుణంగా పడిపోయాయని మంత్రి తెలిపారు. 2018లో 5వ తరగతి పిల్లలు గ్రేడ్-2 తెలుగును 57 శాతం మంది అర్థం చేసుకోగలిగితే, గత ప్రభుత్వంలో అది 37 శాతానికి పడిపోయిందన్నారు. నేషనల్ ఎచీవ్ మెంట్ సర్వేలో 3వ తరగతి లాంగ్వేజ్ విభాగంలో ఏపీ 1వ ర్యాంకు నుంచి 27వ ర్యాంకుకు, మ్యాథ్స్ లో 5వ ర్యాంకు నుంచి 21వ ర్యాంకుకు పడిపోవడం గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద కాపలాకు పెట్టి అవమానించారని, ఐదేళ్లలో ఒక్క టీచర్



పోస్టు కూడా భర్తీ చేయలేదని లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**యూనివర్సిటీల్లో బంధుగణం - అక్రమ నియామకాలు**

విశ్వవిద్యాలయాలను గత ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చిందని మంత్రి ధ్వజమెత్తారు. వర్సిటీల్లో ఫ్యాకల్టీ నియామకాలను గాలికొదిలేసి, వీసీలుగా బంధువులను, అర్హత లేనివారిని నియమించి భ్రష్టుపట్టించారని విమర్శించారు. ఏయూ వీసీగా ప్రసాదరెడ్డిని నియమించి విద్యార్థులను రోడ్లపై నిలబెట్టారని, అర్హత లేకపోయినా మాజీ సీఎం బంధువు సుందరవల్లిని ఎస్వీయూ రెక్టార్ గా, విక్రమ సింహపురి వర్సిటీ వీసీగా నియమించారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి వంటి బంధువర్గానికి పదవులు కట్టబెట్టారని పేర్లతో సహా బయటపెట్టారు. వర్సిటీల్లో విగ్రహాలు పెట్టి, ఫ్లెక్సీలు కట్టి పవిత్రతను దెబ్బతీశారన్నారు. అంతేకాకుండా రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి వెళ్లిపోయారని తెలిపారు.

**సంస్కరణల బాటలో ప్రజాప్రభుత్వం**

కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖలో ప్రక్షాళన మొదలైందని లోకేశ్ తెలిపారు. జీవో 117 రద్దు చేసి, సింగిల్ టీచర్ విధానానికి స్వస్తి పలికామన్నారు. కేవలం 150 రోజుల్లోనే మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల పోస్టుల భర్తీ చేపట్టామని గుర్తుచేశారు. మరోవైపు యూనివర్సిటీల్లోని న్యాయపరమైన చిక్కులను 90 రోజుల్లో తొలగించి, త్వరలోనే అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. స్కూల్ కిట్స్, చిక్కీ, గుడ్ల సరఫరాలో అవినీతిని అరికట్టి రూ.1,000 కోట్లు ఆదా చేస్తున్నామని, ఈ నిధులను విద్యార్థుల సంక్షేమమేకే వెచ్చిస్తామని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యేలకు పిలుపు - టెక్నాలజీ వినియోగం**

ప్రతి ఎమ్మెల్యే తమ పరిధిలోని రెండు పాఠశాలలను దత్తత తీసుకోవాలని, ప్రతి వారం స్కూళ్లను సందర్శించి ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని మంత్రి కోరారు. పిల్లల్లో 'పాసివ్ లెర్నింగ్' నుంచి 'యాక్టివ్ లెర్నింగ్' వైపు మార్పు తెచ్చేందుకు 'క్లిక్కర్ టెక్నాలజీ'ని ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. అమరావతిలో ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీని ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకోసం శోభా రియాలిటీ సంస్థ రూ.100 కోట్లు విరాళం అందించిందని సభకు తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు గారి సలహాలతో పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, అందరం కలిసి ఏపీని విద్యాహబ్‌గా మారుద్దామని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## 26 రకాల వివరాలతో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

-మొదటిపేజీ తరువాయి
పంచాయతీరాజ్, మార్క్‌ఫెడ్ వంటి వివిధ ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని సేకరించి ఇందులో పొందుపరచాలని సీఎం సూచించారు. ప్రస్తుతం 82 శాతం సమాచారం సిద్ధంగా ఉందని, వచ్చే ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటాబేస్ పూర్తిచేస్తామని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి.. ప్రభుత్వంలోని అన్ని శాఖల వద్ద ఉన్న డేటాను సమీకృతం చేయడం ద్వారానే సమాచారంలో కచ్చితత్వం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 'ఫ్యామిలీ కార్డు' అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, దీనికి అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ**

వైకాపా హయాంలో అనేక కంపెనీలను తరిమేశారని సీఎం చంద్రబాబు అన్నారు. జాకీ, లులు, అమర్‌రాజా, ఫ్రాంక్లిన్, టెంపుల్‌టన్ కంపెనీలను వెళ్లగొట్టారని తెలిపారు. పెట్టుబడులు, మౌలిక వసతులు, ఉద్యోగాల కల్పన అంశంపై శాసనసభలో సీఎం ప్రసంగించారు. "వైకాపా హయాంలో ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. గత ప్రభుత్వంలో యువత పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లిన పరిస్థితి. ఎవరికీ నైపుణ్యాలను కల్పించలేకపోయారు. 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి దానిపై ఓ కమిటీని కూడా నియమించాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే చిరునామా ఏపీ ఉండేది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఏపీ మారింది. 26 పాలసీలతో వేగంగా పెట్టుబడులకు అనుమతులు ఇస్తున్నాం. పర్యాటకానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నాం. అలాగే పారిశ్రామిక ప్రోత్సాహకాలను కూడా రూ.210 కోట్ల మేర విడుదల చేశాం" "ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటిద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఎంఎస్ఎంఈలో 2.48 లక్షల మందికి, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1.46 లక్షలు, పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. మెగా డీఎస్సీ, పోలీసు కానిస్టేబుళ్ల ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు 30,500 మందికి వచ్చాయి. మొత్తంగా 6.28 లక్షల మందికి ఉద్యోగాల కల్పన ఇప్పటి వరకూ జరిగింది. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ జోన్స్‌తో అభివృద్ధి చేస్తున్నాం. 2047కు 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీ తయారవుతుంది" అని చంద్రబాబు అన్నారు.

# హిందుత్వం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

-మొదటిపేజీ తరువాయి
జగన్‌కు లేదని ఆయన స్పష్టం చేశారు. ఇది జగమెరిగిన సత్యం అంటూ ఈ మేరకు ట్వీట్ చేశారు. "హిందుత్వం గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. దేవదేవుడు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి గురించి నువ్వు మాట్లాడతావా జగన్..? ఆయన పేరు ఉచ్ఛరించే అర్హత, నైతికత నీకుందా? హిందూ వ్యతిరేకి అయిన నువ్వు సీఎంగా ఉన్నావనే కదా నీ అనుచరులకి ధైర్యం..! అందుకే వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డి రెచ్చిపోయి హిందూ మత ఔన్నత్యాన్ని మంటగలిపారు. ఒక పథకం ప్రకారం తిరుమల కొండపై యథేచ్ఛగా అన్యమత ప్రచారం చేశారు. అన్యమతస్తుడవైన నువ్వు ఇప్పటివరకు దేవదేవునిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదు? సీఎంగా ఉండగా నీ భార్యతో కలిసి గుడికి వచ్చి పట్టు వస్త్రాలిచ్చావా?... రాలేదే! నీ జీవితంలో నీ



భార్యతో కలిసి తిరుమలకు రాలేవు.. ఎందుకంటే మీ ఇద్దరూ నమ్మేది ఏసుప్రభువునే కానీ, శ్రీ వేంకటేశ్వర స్వామిని కాదు కాబట్టి... ఇది ఒప్పుకో జగన్! నేను ఛైర్మన్ అయ్యాక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు టీటీడీని ప్రక్షాళన చేస్తున్నాం. నీ అండతో నీ బాబాయ్, భూమన చేసిన అవినీతి, అక్రమాలు బయట పడుతున్నాయనే నీ బాధంతా! టీటీడీలో అన్యమతస్తులు ఉండరాదని నేను నిర్ణయం తీసుకున్న నాడే నాపై పథకం ప్రకారం కుట్రలు ప్రారంభించావు. అందులో భాగంగానే కదా నాపై డీప్ ఫేక్ వీడియోలు సృష్టించి తిరుమల ప్రతిష్ఠ దెబ్బతీయాలని చూశావు. శ్రీ వేంకటేశ్వర స్వామిని ఇంటిదైవంగా పూజించే చంద్రబాబుకు దేవదేవునిపై భక్తి లేదంటావా?చంద్రబాబు భార్యతో తిరుమలకు వస్తారు. నువ్వు హిందువువే అయితే భార్యతో తిరుమలకు రా...! అప్పుడు నిన్ను నమ్ముతారు. కానీ నువ్వు సతీసమేతంగా రాలేవు... నిన్ను ఎవ్వరూ నమ్మరు జగన్!" అంటూ బీఆర్ నాయుడు నిప్పులు చెరిగారు.

## మండలిలో యుద్ధం!

-మొదటిపేజీ తరువాయి
చర్చ రచ్చగా మారింది. తొలుత ప్రశ్నోత్తరాలు ముగిశాక కల్తీ నెయ్యిపై చర్చ చేపడుతున్నట్లు ఛైర్మన్ మోషేనురాజు ప్రకటించారు. అయితే ముందుగా ప్రభుత్వం తరపున సంబంధిత మంత్రి ప్రకటన చేస్తారని తర్వాత చర్చను ప్రారంభించాలని మంత్రులు ఛైర్మన్‌ను కోరారు. అందుకు ఛైర్మన్ అంగికరించలేదు. నేరుగా చర్చ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఛైర్మన్ నిర్ణయాన్ని తప్పుపట్టిన మంత్రులు దుస్సంప్రదాయానికి తెరలేపొద్దని, సంప్రదాయాలకు తిలోదకాలు ఇవ్వొద్దని తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య సంవాదం నడిచింది.


వైవీ సుబ్బారెడ్డి స్వయంగా ఒప్పుకున్నారు: చర్చకే అధికార పార్టీ అంగికరించడంతో నిర్ణీత సమయాన్ని కేటాయించి చర్చను ప్రారంభించారు. తొలుత వైఎస్సార్సీపీ నుంచి మాట్లాడిన పర్వత రెడ్డి చంద్రశేఖర రెడ్డి చేసిన పలు ఆరోపణలను మంత్రులు దీటుగా తిప్పికొట్టారు. నెయ్యిలో, జంతు కొవ్వు ఉండొచ్చు లేదా ఆవు బలహీనంగా ఉన్నప్పుడు ఇలా జరగవచ్చని ఎన్డీడీబీ నివేదికలో చెప్పిందని చంద్రశేఖరరెడ్డి అన్నారు. లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని చంద్రబాబు అసత్యాలు చెప్పారని ఆరోపించగా మంత్రి పయ్యావుల కేశవ్ ఖండించారు. ఎన్డీడీబీ నివేదికలో జంతుకొవ్వులు కలిశాయని స్పష్టంగా ఉందన్న మంత్రి కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి స్వయంగా ఒప్పుకున్నారన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించవద్దని సూచించారు. తిరుమల శ్రీవారిపై జగన్‌కు నమ్మకం లేదని కనీసం అఫిడవిట్?లో సంతకం పెట్టలేదన్నారు. ప్రజలు చెప్పులతో కొడతారని సంబంధం లేని అంశాలు ప్రస్తావిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. సంగం డెయిరీపై చేసిన ఆరోపణలను మంత్రి అనగాని తిప్పికొట్టారు. అనంతరం చర్చలో మాట్లాడిన ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ వైఎస్సార్సీపీ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. నెయ్యి సరఫరా నిబంధనలు సడలించి అక్రమాలకు పాల్పడింది వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని వైఎస్సార్సీపీ హయాంలో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు, వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, టెండర్ నిబంధనలు మార్చుతూ అప్పటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సంతకం చేశారన్నారు. నెయ్యి కల్తీ జరిగిందని జంతు కొవ్వు కలిసిందని ఎన్డీడీబీ స్పష్టంగా నివేదిక ఇచ్చిందని, భయంకరమైన యాసిడ్?లతోసహా జంతు కొవ్వు కలిసిందని నివేదికలో ఇచ్చినట్లు తెలిపారు. ఆర్గనైజ్డ్ క్రైం చేసి జగన్, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి బుకాయిస్తున్నారని అన్నారు. ఇది కుంభకోణమే కాదు హిందూత్వంపై దాడి అని ధ్వజమెత్తారు. అలానే వైఎస్సార్సీపీ నాయకులు హెరిటేజ్ సంస్థకు కచ్చితంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**దేవుడు మిమ్మల్ని వదలి పెట్టరు:**

ఈ క్రమంలో చర్చలో మాట్లాడిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ మాధవరావు చేసిన ఆరోపణలపై మంత్రులు మండిపడ్డారు. కల్తీ జరగలేదని సిట్ నివేదికలో తెలిపిందని, నాణ్యత లోపాన్ని పట్టుకుని కల్తీ అని మాట్లాడుతున్నారన్న మాధవరావు ఆదాయం కోసమే తిరుమల కల్తీ అంశాన్ని వాడుకుంటున్నారని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో నెయ్యి కల్తీ జరిగినట్లు ఏ భక్తుడూ ఫిర్యాదు చేయలేదన్న మాధవరావు వ్యాఖ్యలను మంత్రులు తిప్పికొట్టారు. కల్తీ జరగలేదని చెప్పేందుకు వైఎస్సార్సీపీ సభ్యులకు సిగ్గుపడాలని మంత్రి లోకేశ్ మండిపడ్డారు. దేవుడిపై నమ్మకం ఉందని డిక్లరేషన్?పై జగన్ కనీసం సంతకం పెట్టలేదని తెలిపారు. లడ్డూలో అసలు కల్తీ జరగలేదని చెబుతున్నారని దేవుడు మిమ్మల్ని వదలి పెట్టరని లోకేశ్ అన్నారు. విపక్షం చేసిన ఆరోపణలపై దీటుగా సమాధానం ఇచ్చే క్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు సభలో దుమారం రేపాయి. వైఎస్సార్సీపీ సభ్యులు వ్యవహరిస్తున్న తీరు బాధ కలిగిస్తోందని అన్నారు. మండలి ఛైర్మన్, జగన్ క్రిస్టియన్లు అని మంత్రి వ్యాఖ్యానించడంపై సభలో తీవ్ర గందరగోళం రేగింది. మంత్రి వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపిన ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తాను క్రిస్టియన్ కాదు హిందువుని ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఛైర్మన్ హిందువునని ఒప్పుకున్నందుకు తాను చేసిన మాటలు వెనక్కి తీసుకుంటున్ననట్లు మంత్రి అచ్చెన్న తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని వైఎస్సార్సీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. పోడియం చుట్టు ముట్టి నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. సభ్యుల ఆందోళన మద్యే మాట్లాడిన సోము వీర్రాజు కల్తీ నెయ్యిపై గత ప్రభుత్వ వైఖరిని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీ వారంతా హిందువులకు, శ్రీవారికి అపకారం చేశారని మండిపడ్డారు. ఈ క్రమంలో సోమువీర్రాజు మాట్లాడుతుండగా పదేపదే వైఎస్సార్సీపీ సభ్యులు అడ్డుపడ్డారు. దీంతో సభను ఛైర్మన్ గురువారానికి వాయిదా వేశారు.

# ఉగాదికి ఏం జరగుతుంది

**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న తరుణంలో సమూల మార్పులు తీసుకురావాలని భావిస్తోంది. ముఖ్యంగా పాలనలో విప్లవాత్మక మార్పులు ప్రారంభించాలని చూస్తోంది. అందులో భాగంగా ఒక కొత్త మంత్రిత్వ శాఖను తెరపైకి తెస్తోంది. సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అనే కొత్త శాఖ రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ శాఖ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరే ఉంది. అయితే దీని పేరిట ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ఒక మంత్రికి బాధ్యతలు కట్టబెట్టె అవకాశం ఉంది. అయితే ఈ ఒక్క శాఖ కోసం మంత్రివర్గ విస్తరణ చేపడతారా? లేకుంటే భారీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. రేపు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ ఉంది. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణకు సంబంధించి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. మార్చి 7 వరకు కొనసాగనున్నాయి. తరువాత మంత్రివర్గ విస్తరణ పై ఒక క్లారిటీ రానుంది. కానీ అసెంబ్లీ లాబీల తో పాటు ఎమ్మెల్యేలు ఒకచోటకు చేరే క్రమంలో దీనిపైనే చర్చ నడుస్తోంది. ప్రముఖంగా ఓ ఐదుగురు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే సమూల ప్రక్షాళన ఉంటుందన్న ప్రచారం మాత్రం నడుస్తోంది. టిడిపి నుంచి చాలామంది మంత్రులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఇప్పటికే మెగా బ్రదర్ నాగబాబు కు మంత్రి పదవి ఖాయమని ఏనాడో తేలిపోయింది. అయితే కొత్తగా ఏర్పాటు చేసే సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ శాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమావేశం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. హోలీ రోజున ఈ ఇద్దరు లంచ్ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడానికి గల కారణాలపై అనేక రకాలుగా చర్చ జరుగుతుంది. కేవలం నామినేటెడ్ పోస్టులు, పాలనాపరమైన



విషయాలపై చర్చించడానికి ఈ భేటీ జరిగిందని ఎవరూ అనుకోవడం లేదు. బలమైన కారణం ఉంటుందనే భావిస్తున్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని సొంత పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. అనవసరంగా లడ్డూను పొడిగించి దానిని తెగే వరకూ టీడీపీ నాయకత్వమే లాగుతున్నారని సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.దీనికి తోడు తాజాగా తిరుమలకు సంబంధించిన అనేక విషయాలు సోషల్ మీడియాలో నెట్టింట్ కనిపించడం, దానిపై ఎవరూ ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో అది కూడా తమ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని భావిస్తున్నారు. అందుకోసమే ప్రధానంగా ఈ సమావేశం జరుగుతుందని తెలిసింది. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తారని, ప్రజల్లోకి మాత్రం కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందన్న అభిప్రాయం కూడా నేతల్లో కలుగుతుంది. అనవసరంగా రాద్ధాంతం చేయకుండా దీనికి ఫుల్ స్టాప్ ఎలా పెట్టాలి? ఎండ్ కు ఎలా తీసుకెళ్లాలన్న దానిపైనే చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల మధ్య చర్చ జరిగే అవకాశముందని పార్టీ నేతలు చెబుతున్నారు.కూటమిలోని టీడీపీ, జనసేన ప్రజాప్రతినిధులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రధానంగా వివాహేతర సంబంధాల విషయాలు కూటమి ప్రభుత్వాన్ని ఇబ్బందికరంగా మారాయి. ఇటీవల రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను లక్ష్యంగా చేసుకోవడంతో పాటు తాజాగా మరొక దేవస్థానం కమిటీ ఛైర్మన్ పై కూడా ఆరోపణలు చేయడం పార్టీ ప్రతిష్ట మంటగలుస్తుందని, ఇటువంటి విషయాలు ప్రజల్లోకి వేగంగా, తొందరగా చొచ్చుకు వెళతాయని అందుకే దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై పవన్, చంద్రబాబు నాయుడులు చర్చించినట్లు సమాచారం. అయితే యాక్షన్ తీసుకుంటే ఎలా ఉంటుంది? తీసుకోకుండా దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కూడా చర్చ నడిచినట్లు విశ్వసనీయ సమాచారం. కూటమిలో బీజేపీ నేతల జోలికి వెళ్లే ధైర్యం లేక, జనసేన, టీడీపీ నేతలనే వైసీపీ లక్ష్యంగా చేసుకుందన్న అభిప్రాయం కూడా ఈ భేటీలో వ్యక్తమయినట్లు తెలిసింది

# తమిళనాడుపై రోజా ఫోకస్

**తిరుపతి :** ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందిన రోజా ఇప్పుడు తమిళంపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యంగా అక్కడి డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై సందడి చేశారు రోజా. డీఎంకేకు మద్దతుగా తన గళం వినిపించారు. సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్టాలిన్ సర్కార్ ను మరోసారి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారుస్టాలిన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు.తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.యస్సార్ కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా నిలవాలని చూస్తోంది. ఎందుకంటే తమిళనాడులో తెలుగు ప్రజలు అధికం. ఆపై రాయలసీమకు దగ్గరగా ఉంటుంది తమిళనాడు. ఈ క్రమంలో మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో స్టాలిన్ పార్టీ గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుంటుంది. కరుణానిధి ఉండే సమయంలో చంద్రబాబుతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. స్టాలిన్ విషయానికి వస్తే చంద్రబాబుతో మంచి సంబంధాలే కానీ.. కేంద్రంలో బిజెపితో టిడిపి ఉండడంతో స్టాలిన్ స్నేహానికి అడ్డంకిగా మారింది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు స్టాలిన్. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.బలం పెంచుకోవాలనుకుంటున్న బిజెపి.. తమిళనాడులో బలం పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు షేర్ పెరిగింది ఆ పార్టీకి. సీట్ల పరంగా ఒక్కటి కూడా రాకపోయినా ఓట్ల పరంగా మాత్రం మెరుగుపడింది. అందుకే ఈసారి మిత్రులతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీకి ధీటుగా నిలబడాలని చూస్తోంది. ఏ అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు.. ఇటువంటి పరిస్థితుల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో కూటమిపై విమర్శలు చేస్తుందే తప్ప.. కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే ఇప్పుడు తమిళనాడులో వైసిపి తీసుకున్న స్టాండ్ తో బిజెపి ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాలి. అయితే ఇప్పటివరకు కేంద్ర బిజెపి విషయంలో వైసీపీ సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. లోక్‌సభ స్పీకర్ ఎంపిక నుంచి పార్లమెంట్లో ప్రవేశపెట్టి పలు బిల్లుల వరకు మద్దతు తెలిపింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటిది తమిళనాడులో డీఎంకే కూటమికి మద్దతు అంటే సాహసంతో కూడుకున్న పని. అయితే అది రోజా స్వయంగా తీసుకున్న నిర్ణయమా? పార్టీ తీసుకున్న నిర్ణయమా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రోజా సొంతంగా నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీని ఇరకాటంలో పెట్టినట్టే..

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




## సంపాదకీయం

# ఈ యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదా?

వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి.. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చిల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5–6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకు పోవడం ఖాయం. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్దాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.



కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట,
తెలుగు దినపత్రిక

# భగ్గుమంటున్న యుద్ధ జ్వాలలు

### హోర్ముజ్ మూసివేతతో చమురు సంక్షోభం!

- హోర్ముజ్ జలసంధి మూసివేసినట్లు ఇరాన్ ప్రకటన
- ఆ మార్గంలో వచ్చే నౌకలను పేల్చేస్తామని హెచ్చరిక
- ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగే అవకాశం?
- అమెరికాపై భారీగా పడుతున్న యుద్ధ భారం.. తొలిరోజునే రూ.7 వేల కోట్లు ఖర్చు
- ఏఐ సాంకేతికతతో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ అంతం
- బహ్రెయిన్‌లోని అమెరికా బేస్‌పై ఇరాన్ డ్రోన్ల దాడి
- యూఏ ఈ, బహ్రెయిన్‌లోని అమెజాన్ డేటా సెంటర్లపై విరుచుకుపడ్డ డ్రోన్లు





**టెహ్రాన్, మార్చి 3:** పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో తమ సుప్రీంనేత ఖమేనీ మృతి చెందడంతో ఇరాన్ రగిలిపోతోంది. దానికి ప్రతీకారంగా సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. ఆధునిక సాంకేతికతతో ఇజ్రాయెల్ దాడులు చేస్తుంటే, ప్రతిదాడులతో ఇరాన్ విరుచుకుపడుతోంది.

### హోర్ముజ్ జలసంధి మూసివేత.. ఆయిల్ సంక్షోభం

అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. నౌకలు ఆ జలసంధిని దాటడానికి ప్రయత్నిస్తే నిప్పు పెడతామని, కాల్పులు జరుపుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ హెచ్చరించారు. ప్రపంచ ఆయిల్ రవాణాలో ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే జరుగుతుంది. ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ ఎన్ జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. జలసంధి మూసుకుపోతే రవాణా, బీమా ఖర్చులు భారీగా పెరిగి చమురు ధరలు భగ్గుమంటాయి. కెప్లర్ గణాంకాల ప్రకారం సుమారు 150 ఆయిల్ ట్యాంకర్లు ఈ మార్గం గుండా వెళ్లేందుకు ఎదురుచూస్తుండగా, తూర్పువైపున మరో 60 ట్యాంకర్లు నిలిచిపోయాయి.



### అమెరికా నెత్తిన భారీగా యుద్ధ భారం


'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులు మొదలైన తొలి 24 గంటల్లోనే అగ్రరాజ్యం దాదాపు రూ.7 వేల కోట్లు (779 మిలియన్ డాలర్లు) ఖర్చు చేసినట్లు అంచనా. దాడులకు ముందే పశ్చిమాసియాలో మోహరించిన బలగాలకు అదనంగా మరో రూ.5,700 కోట్లు వెచ్చించింది. ఇప్పటివరకు టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను యూ ఎస్ మిలిటరీ ధ్వంసం చేసింది. 2023 అక్టోబర్ 7 నుంచి ఇప్పటివరకు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వల్ల ఇజ్రాయెల్ కు చేసిన సాయంతో కలుపుకుంటే అమెరికాకు రూ.3.1 లక్షల కోట్లకు పైగానే ఖర్చు అయింది. యూ ఎస్ ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ లాంటి యుద్ధనౌక నిర్వహణకే రోజుకు రూ.59 కోట్లు ఖర్చవుతోంది. ఈ యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇదిలా ఉంటే కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోవడం గమనార్హం.

### ఏఐ టూల్స్, హ్యాకింగ్ తోనే ఖమేనీ హత్య

ఖమేనీ కదలికలను పసిగట్టేందుకు ఇజ్రాయెల్, అమెరికా నిఘా వర్గాలు ఏ ఐ టూల్స్, అల్గారిథమ్స్ ఉపయోగించాయి. ఇరాన్ ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను ఏళ్ల తరబడి హ్యాక్ చేసి సమాచారం సేకరించాయి. ఫిబ్రవరి 28న టెహ్రాన్ నగర నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ప్రాంగణంలో ఖమేనీ సమావేశం అవుతున్నట్లు సీ ఐ ఏ ఇచ్చిన పక్కా సమాచారంతోనే ఇజ్రాయెల్ బాంబింగ్ చేసింది. దాడికి ముందు ఇరాన్ సమాచార వ్యవస్థలను సైబర్ దాడులతో నిర్వీర్యం చేశారు.

### విరుచుకుపడుతున్న ఇరాన్, హెజ్‌బొల్లా

బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలో ఉన్న అమెరికా ఎయిర్‌బేస్‌పై 20 డ్రోన్లు, 3 క్షిపణులతో ఇరాన్ దాడి చేసింది. కమాండ్ సెంటర్ ను దెబ్బతీయడంతో ఇంధన ట్యాంకులు మంటల్లో చిక్కుకున్నాయి. ఇజ్రాయెల్‌లోని రమాత్ డేవిడ్ ఎయిర్‌బేస్‌పై హెజ్‌బొల్లా డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో బీరుట్ దక్షిణ ప్రాంతాల్లోని ఎరుపు రంగు మార్కింగ్ ఉన్న భవనాల్లోని ప్రజలు వెంటనే ఇళ్లు ఖాళీ చేసి 300 మీటర్ల దూరంగా వెళ్లాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది.




### అమెజాన్ డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు

అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతీకారంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏ డబ్ల్యూ ఎస్) డేటా సెంటర్లను డ్రోన్‌లు నేరుగా ఢీకొట్టాయి. బహ్రెయిన్‌లోని డేటా సెంటర్ సమీపంలోనూ దాడి జరిగి మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని అమెజాన్ ధ్రువీకరించింది. దీనివల్ల పశ్చిమాసియాలో క్లౌడ్ సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వినియోగదారులు కీలకమైన డేటాను బ్యాకప్ చేసుకొని ఇతర ప్రాంతాల సర్వర్లకు మారాలని ఆ సంస్థ సూచించింది



# వివిధ దేశాధినేతలతో మోడీ సంప్రదింపులు

**న్యూఢిల్లీ, మార్చి 3:** ఇజ్రాయెల్--అమెరికా దాడులు, ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు ముగ్గురు భారతీయులు మృతి చెందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పలు దేశాధినేతలతో ఫోన్‌లో మాట్లాడారు. హైథమ్ బిన్ తారిఖ్ (ఒమన్ సుల్తాన్), సభా అల్-ఖాలీద్ అల్-సభా (కువైట్ యువరాజు), తమిమ్ బిన్ హమద్ అల్ థాని (ఖతార్ ఎమిర్)లతో వేర్వేరుగా చర్చించారు. ఆయా దేశాలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడి భారతీయుల భద్రత, క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. దౌత్యపరమైన చర్చల ద్వారానే ప్రాంతీయ శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని అన్ని దేశాధినేతలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట ఇరాన్ డ్రోన్లు, క్షిపణులు ప్రయోగిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇప్పటికే ప్రధాని మోదీ బహ్రెయిన్, సౌదీ అరేబియా, జోర్డాన్, యూఏఈ దేశాల నేతలతో కూడా మాట్లాడారు. పశ్చిమాసియాలో దాదాపు 90 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా, ఇజ్రాయెల్‌లో సుమారు 40 వేల మంది, ఇరాన్‌లో 10 వేల మంది ఉన్నారు.

# రాజ్యసభకు బీజేపీ అధ్యక్షుడు

### 9మంది అభ్యర్థులను ప్రకటించిన పార్టీ



**న్యూఢిల్లీ, మార్చి 3:** ఈ నెల 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు బీజేపీ 9 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పోటీ చేయనున్నారు. ఆయనతో పాటు బిహార్ నుంచి శివేష్ కుమార్ ఎంపికయ్యారు. అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్, ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీ వర్మ, హర్యానా నుంచి సంజయ్ భాటియా, ఒడిశా నుంచి మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్, పశ్చిమ బెంగాల్ నుంచి రాహుల్ సిన్హాను అభ్యర్థులుగా ప్రకటించారు. సంజయ్ భాటియా 2019--2024 మధ్య కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం అస్సాం ప్రభుత్వంలో మంత్రి. రాహుల్ సిన్హా పశ్చిమ బెంగాల్ బీజేపీ మాజీ అధ్యక్షుడిగా సేవలందించారు. సుజీత్ కుమార్ గతంలో బిజూ జనతా దళ్‌కు చెందినవారు కాగా, తరువాత బీజేపీలో చేరి తిరిగి రాజ్యసభకు ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో చర్చలు చురుగ్గా సాగుతున్నాయి.

# ఇరాన్ చర్చల ప్రతిపాదన

- తోసిపుచ్చిన అమెరికా అధ్యక్షుడు
- ఇప్పటికే ఆలస్యమైందని ట్రంప్ వ్యాఖ్య
- ఆయుధ నిల్వలపై అనుమానాలొద్దని వెల్లడి



**న్యూయార్క్, మార్చి 3 :** పశ్చిమ ఆసియాలో యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పంథాను మరింత కఠినతరం చేశారు. చర్చలకు సిద్ధమన్న ఇరాన్ నేతల ప్రతిపాదనను ఆయన నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. "చర్చలకు సమయం మించిపోయింది.. ఇప్పటికే చాలా ఆలస్యమైంది" అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. అమెరికా వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని, సుదీర్ఘ కాలం యుద్ధం చేస్తే ఇబ్బందులు తప్పవని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ప్రచురించిన కథనాన్ని ట్రంప్ తీవ్రంగా ఖండించారు. "మా వద్ద మధ్యస్థ, ఉన్నత స్థాయి ఆయుధాలు అపరిమితంగా ఉన్నాయి. అవి అత్యంత శక్తిమంతమైనవి. అమెరికా కోసం ఇతర దేశాల్లో కూడా భారీగా ఆయుధాలను నిల్వ చేశాం. విజయవంతంగా ఎప్పటికీ యుద్ధం చేస్తూనే ఉండగల శక్తి మాకు ఉంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు మితిమీరి ఆయుధాలు పంపారని విమర్శించారు. ఇప్పటికే జరిగిన దాడుల్లో ఇరాన్ నాయకత్వంతో పాటు ఆ దేశ గగనతల రక్షణ, వాయుసేన, నౌకాదళ వ్యవస్థలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని ట్రంప్ ప్రకటించారు. దేశ ప్రయోజనాల కోసమే ఇరాన్‌పై దాడులు చేయాల్సి వచ్చిందని అమెరికా కాంగ్రెస్‌కు ఆయన అధికారికంగా నివేదించారు.

### ముంచుకొస్తున్న 24 గంటల గడువు:

ఒక అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. "మేము ఇప్పటివరకు పెద్ద దాడులే చేయలేదు. రానున్న 24 గంటల్లో ఇరాన్‌పై భీకర దాడులు జరగబోతున్నాయి" అని ఆయన హెచ్చరించారు. దీంతో ఇరాన్ అణు కేంద్రాలే లక్ష్యంగా అమెరికా తదుపరి చర్యలు ఉండబోతున్నాయన్న సంకేతాలు వెలువడుతున్నాయి.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
గురువారం 5 మార్చి 2026


### దేశ వనరులను, సంపదను కార్పొరేట్ల పరం చేయడమే

# అభివృద్ధా ?



**- మేధావులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజల్లో తీవ్ర ప్రతిఘటన**

**- దీనిపై ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది - ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజశర్మ**

**అనకాపల్లి, మార్చి 4 (మనసు లో మాట ):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సంపదను, వనరులను కార్పొరేట్ల పరం చేస్తే అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజ శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం బొప్పే ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యవక్త గా మాట్లాడారు. ఉత్తరాంధ్ర సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు కేంద్రం, మరింత స్పీడుగా కూటమి ప్రభుత్వం పని చేయడం విచారకరమని, అయితే అంతే స్థాయిలో మేధావులు, అభివృద్ధి కాముకులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజల నుంచి ప్రతిఘటన వ్యక్తం కావడం గమనార్హం అన్నారు. ఉత్తరాంధ్ర లో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకొని ప్రజలను చైతన్యం చేసేందుకు ఎక్కడికక్కడ సభలు, సమావేశాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రభుత్వాల వైఖరిని నిలువరించే చర్యలు జరగాలన్నారు. అభివృద్ధి అంటే స్థానిక ప్రజలకు జీవన ప్రమాణాలు పెరిగేలా మంచి ఉపాధి విద్య వైద్య అవకాశాలు కల్పించడం అన్నారు. తమ ప్రాంత అభివృద్ధికి ఏం కావాలో కోరుకునే స్వేచ్ఛ ప్రజలకు ఇవ్వడమే అభివృద్ధి అన్నారు. ఈ దిశలో ప్రభుత్వ విధానాలు ఉన్నాయా లేదా అన్నదే అభివృద్ధికి కొలమానం అన్నారు. అయితే దురదృష్టవశాత్తూ ఉత్తరాంధ్రలో నేడు ప్రభుత్వాలు చేస్తున్న నిర్ణయాలు అభివృద్ధికి భిన్నంగా ఉన్నాయన్నారు. 1/70, పిసా వంటి గిరిజన చట్టాలను దిక్కరిస్తూ పాడేరు పార్వతీపురం జిల్లాల్లో హైడ్రో పవర్ టూరిజం ప్రాజెక్టులకు భూములు లాక్కోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. మరోవైపు బాక్సైట్ తవ్వకాలకు చాప కింద నీరుల పావులు కదుపుతున్నారు. నక్కపల్లి లో బల్క్ డ్రగ్, మిట్టల్ స్టీల్, విజయనగరం జిల్లాలో ఐటి పార్కు, శ్రీకాకుళం జిల్లాలో కార్గో ఎయిర్పోర్ట్, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, టి సి ఎస్ వంటి సంస్థలకు 99 పైసలకే భూమిని ధారాదత్తం చేయడం ఏ అభివృద్ధికి వస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికే వచ్చిన రసాయన, ఫార్మా పరిశ్రమల వల్ల వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిందన్నారు. ఉత్తరాంధ్రకు ప్రకృతి వరాలుగా ఉన్న సముద్ర తీరం అటవీ ప్రాంతం పరాధీనం అవుతున్నాయన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఉత్తరాంధ్రలో పేదరికం పెరిగిందన్నారు. ఉపాధి కల్పించకపోగా ఉన్న ఉపాధి గల్లంతై వలసలు పోయే దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులకే ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలనే జీవో నెంబర్ 3 చట్టబద్ధతకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ 50 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేటాయించి ఉత్తరాంధ్రలోని నీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోను, మెట్రో రైల్, గిరిజన యూనివర్సిటీ నిర్మాణాలను తక్షణమే పూర్తి చేయాలన్నారు. విద్యాసంస్థల్లో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని నియమించి నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం కల్పించాలని, పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్లో కిడ్నీ వ్యాధి కారణాలను తెలుసుకునే సమగ్ర పరిశోధన చేయాలన్నారు. పాడేరు, మాకవరపాలెం ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై విశాల ఐక్యవేదిక ఏర్పాటు చేయడం ద్వారా మేధావులు, కవులు, కళాకారులు విద్యార్థులు, ప్రజలు, సోషల్ మీడియా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, జె వి బి రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులు రెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి, సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు, ఎల్ఐసి విశ్రాంత ఉద్యోగులు రంగబాబు, జే రమేష్, ఏ ఎం ఏ ఎల్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు ఇమ్మిడిశెట్టి చక్రపాణి, న్యాయవాది గంటా సురేష్, పిఎన్వి పరమేశ్వరరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, సిఐటియు నాయకులు దాకారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధ ఆశ్రమాలు ఆకస్మిక తనిఖీ

**విజయనగరం (మనసులోమాట జిల్లా ప్రతినిధి) మార్చి 04:** విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి. ఎం బబిత ఆదేశాల మేరకు విజయనగరం పట్టణంలో ఎ.టి.కె. వెలుగు వృద్ధాశ్రమం, మిర్చి మిషన్ చిల్డ్రన్ హోమ్‌ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోమ్‌లో ఉన్న వారితో మాట్లాడి వారి బాగోగులను, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న సమస్యలు సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తుందని తెలియజేశారు. ఏ విధమైన న్యాయపరమైన సమస్యలు ఉన్న అవి తమ దృష్టికి తీసుకువస్తే వాటిని తక్షణమే పరిశీలిస్తామని తెలియజేశారు అనంతరం పడక గదులను పరిశీలించారు. అవి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు, స్టోర్ రూమును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం సూపర్వైజర్ నాగూర్, సిబ్బంది పాల్గొన్నారు అనంతరం పెద్ద తాడివాడిలో మెర్సీ మిషన్ చిల్డ్రన్ హోమ్ సందర్శించారు.



### రీజినల్ కోఆర్డినేటర్ గా బూడి ముత్యాలనాయుడు

## నియామకం

**దేవరాపల్లి, మార్చి 4, (మనసులో మాట) :** శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడును వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల మాడుగుల నియోజకవర్గ వైఎస్సార్సీపీ శ్రేణులు హర్షాతిరేఖలు వ్యక్తం చేశారు. తమ నాయుకుడికి పార్టీలో ఎల్లప్పుడూ సముచిత స్థానం కల్పిస్తున్న వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీలు, వైస్ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, వైఎస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్గా నియమితులైన తమ అభిమాన నాయుకుడు బూడి ముత్యాలనాయుడుకు బుధవారం నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయుకులు, శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

### మహిళలు, విద్యార్ధినులు ఆత్మ రక్షణ

## మెళుకువలు, స్వశక్తితోనే రక్షణ పొందవచ్చు






విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి : మార్చి: 4:: మహిళా సాధికారత వార్తోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ వారి ఆదేశాలమేరకు విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండులో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆధ్వర్యంలో బుదవారం శార్వాణి పోలీసు వెల్ఫేర్ ఆంగ్ల పాఠశాల విద్యార్థినులకు ప్రత్యేక మహిళ శిక్షకురాలు చేత స్వీయ రక్షణ మెళుకువలు నేర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ - ప్రతీ మహిళ ఇతరులపై ఆధారపడకుండా తమను తాము స్వశక్తితో రక్షించుకొనేందుకు స్వచ్ఛందంగా ఆత్మరక్షణ మెళుకువలను విద్యార్థి దశ నుండే నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థినులపై జరిగే దాడులు, ఈవ్ టీజింగు, ఆకతాయిల వేధింపులు, లైంగిక దాడులను ప్రతిఘటించి, వారి దాడులను త్రిప్పి కొట్టేందుకు, తమను తాము రక్షించుకొనేందుకు కొన్ని స్వీయ రక్షణ మెళుకువలను మహిళా సాధికారత వార్తోత్సవాలలో భాగంగా ప్రత్యేక శిక్షకురాలితో నేర్పించటం జరిగిందన్నారు. ఈ తరహా శిక్షణతో విద్యార్థినుల్లో ఆత్మన్యూనత భావంను పోగొట్టి, తమను తాము రక్షించేందుకు అవసరమైన ఆత్మ విశ్వాసం, ధైర్యం వస్తుందని, తద్వారా తమను రక్షించేందుకు ఎవరి కోసం వేచి చూడకుండా తామే వారిని ప్రతిఘటించి, రక్షించుకోవచ్చునన్నారు. ప్రస్తుతం మహిళల రక్షణ కోసం జిల్లాలో ఐదు శక్తి టీమ్స్ పని చేస్తూ, విద్యార్థినులు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాల పట్ల, శక్తి (ఎస్.ఓ.ఎస్) యాప్ పట్ల, యాప్ వినియోగించి పోలీసుల సహాయం ను ఏవిధంగా పొందవచ్చునో వివరిస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రతీ పాఠశాల, కళాశాలలోను చదువుతున్న విద్యార్థినులకు కూడా ప్రత్యేక శిక్షకులతో స్వీయ రక్షణ మెళుకువలను పోలీసు అధికారుల ఆధ్వర్యంలో నేర్పించి, తమను తాము ఏ విధంగా రక్షించుకోవచ్చునో వివరించటం జరిగిందన్నారు.

### జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ

## మహిళా దినోత్సవ వేడుకలు

### పోలీస్ బ్యారెక్స్ వేదికగా ఆదివారం ఉత్సవాలు

**- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్**



విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి : మార్చి: 04 : ఈనెల 8న తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రం లోనూ, నియోజకవర్గం స్థాయి లోనూ కూడా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా స్థాయి లో డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో, నియోజకవర్గ స్థాయిలో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో జరపాలన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం పోలీస్ బ్యారెక్స్ లో నిర్వహించే ఈ ఉత్సవాలకు సుమారు 3 వేల మంది వరకు మహిళలు హాజరవుతారని, వారికి తాగునీరు, స్నాక్స్, శానిటేషన్ తదితర ఏర్పాట్లు చూడాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. అన్ని మండలాల నుండి రవాణా కోసం బస్ సౌకర్యం కల్పించాలని ఆర్.టి.సి వారికి తెలిపారు. మహిళ పారిశ్రామిక వేత్తలను సన్మానించడానికి, వారి విజయ గాథలను వారే వివరించేలా ఏర్పాట్లను చేయాలని డి.ఆర్.డి.ఏ పి.డి కు సూచించారు. అలాగే డి.ఆర్.డి.ఏ, మెప్మా, సంక్షేమ శాఖలు, పరిశ్రమల శాఖ, పోలీస్, శాఖల ద్వారా స్టాల్స్ ను ఈఓటు చేయాలని, ప్రత్యేకంగా మహిళలకు అందించే పథకాలకు సంబంధించిన అసెట్స్ పంపిణీకి సిద్ధం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జె.సి.సేదు మాధవన్, అదనపు ఎస్.పి సౌమ్య లత, విజయనగరం ఆర్.డి.ఓ వెంకటేశ్వర రావు, సి.పి.ఓ బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

## తక్షణమే అర్జీలను పరిష్కరించాలి

**- రెవిన్యూ అధికారులకు ఆదేశం - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**పాడేరు మర్చి 04 మనసులో మాట..** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీర్స్ ) ద్వారా వచ్చే దరఖాస్తులను అధికారులు అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని మండల తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్, విఆర్వోస్ సంబందించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రెవిన్యూ సంబంధించిన సమస్యలపై, పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్ పై వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఆదికాండ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమైన సూచనలు చేశారు. సీఎం డ్యాష్ బోర్డు (సీఎం దాష్ బోర్డు ) ద్వారా అందిన అప్లికేషన్లను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించాలి. క్షేత్రస్థాయిలో సమస్యను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలి. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ లాగిన్ లో ఉన్నటువంటి అప్లికేషన్లు డౌన్లోడ్ చేసుకొని సమస్యను ముందుగా అవగాహన తెచ్చుకుని, అర్జీదారులతో ముఖాముఖి చర్చ పి.జి.ఆర్.ఎస్ (పీజీర్స్ ) లో నమోదైన అర్జీల విషయంలో కేవలం కాగితపు పనులకే పరిమితం కాకుండా, అర్జీదారుడితో నేరుగా ఫోన్లో లేదా వ్యక్తిగతంగా మాట్లాడాలి. వారి సమస్యలోని లోతుపాతులను తెలుసుకుని, సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించాలన్నారు .

సోమవారం ప్రతి మండల స్థాయిలో జరిగే పి.జి.ఆర్.ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. శుక్రవారం జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమం ద్వారా వచ్చే అప్లికేషన్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సత్వర చర్యలు తీసుకోవాలి.

రెవెన్యూ సమస్యలు - ఐ వి ఆర్ ఎస్ ప్రగతి రెవెన్యూ సంబంధిత సమస్యల పట్ల అధికారులు తక్షణమే స్పందించాలి. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యతను పెంచడం ద్వారా ఐ.వి.ఆర్.ఎస్ (ఐ వి ఆర్ ఎస్ ) ఫీడ్‌బ్యాక్ రేటింగ్‌లో మెరుగైన ప్రగతిని సాధించాలనే లక్ష్యంగా పని చెయ్యాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి అప్లికేషన్ పారదర్శకంగా, వేగంగా పరిష్కారం కావడమే ప్రభుత్వ ప్రాధాన్యత గుర్తించి పనిచెయ్యాలని అన్నారు. పి జి ఆర్ ఎస్ పరిష్కారంలో వెనుకబడి ఉన్న మండలాలు వెంటనే అర్జితరంతో మాట్లాడి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. అప్లికేషన్ పదేపదే రిపీట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో రెండు జిల్లాల రెవిన్యూ అధికారులు, పాడేరు ఇన్చార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇన్చార్జ్ ఆర్డిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంబీఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

### రీసర్వే, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి**



విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి: మార్చి 4 : జిల్లాలో జరుగుతున్న రీ సర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, సిసిఎలఏ జి.జయలక్ష్మి బుధవారం జిల్లా కలెక్టర్లతో అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అంశాలైన 22/ఏ, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, రీ సర్వే, పిజిఆరఎస్, ఐవీఆరఎస్ సర్వే తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో రీసర్వే ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువులోగా రీసర్వేతో పాటు ఈ-కేవైసీ ప్రక్రియను శత శాతం పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఐవీఆరఎస్‌లో ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ విసిలో జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్, డీఆర్వో ఇ.మురళి, ఆర్డీవోలు సుధారాణి, మోహనరావు, సర్వే ఎడి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### గాజువాక నియోజకవర్గంలో ఉన్న చెరువులు, పార్కుల సుందరీకరణకు మహర్దశ

## త్వరలోనే అభివృద్ధి పనులు

**- మొల్లి పెంటిరాజు**



**గాజువాక (మనసులోమాట )మార్చి 4..** గాజువాక నియోజకవర్గం ఎమ్ ఎల్ ఎ పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నియోజవర్గ అభివృద్ధిలో భాగంగా, జీవీఎంసీ 86 వ వార్డ్ పరిధిలో ఉన్న చెరువులు, పార్కులను సుందరీకరణ కోసం పర్యటనలో భాగంగా, ఎ పి స్టేట్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజువార్డులో ఉన్న రావుల చెరువు, లక్కరాజు పాలెం చెరువు, రాజీవ్ నగర్ పార్కు, మాతృశ్రీ లేఅవుట్ పార్కులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి, వారి ఆరోగ్యం కోసం, జీవన ప్రమాణాల మెరుగుకు పార్కులు, చెరువుల అభివృద్ధి ముఖ్యమని, వాటిని సుందరంగా తీర్చిదిద్ది, ప్రజలకు ఆహ్లాదకరమైన జీవనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే వీటిని గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డిపార్ట్మెంట్ పరిధిలో అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నల్లూరు సూర్యనారాయణగారు పాల్గొని వార్డులో ఉన్న చెరువులును, పార్కులను అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీను, రాష్ట్ర టిఎన్ టీ యూ సి నాయకులు కోగంటి లెనిన్, ప్రధానకార్యదర్శి జగదీష్, వైస్ ప్రెసిడెంట్ రమేష్ , గాజువాక తెలుగుయువత అధ్యక్షులు గణపతి, నాగార్జున, వెంకటేష్, సుబ్బయ్య, బుజ్జమ్మ, గోవింద్, నాయుడు, నక్కా గంగరాజు, సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### అదానీ గంగవరం పోర్ట్ 12,637 టీఇయూ లతో అత్యధిక నెలవారీ కంటైనర్

## త్రూపుట్ రికార్డును నెలకొల్పింది



గాజువాక (మనసులోమాట )మార్చి 4

భారతదేశంలోని అత్యంత లోతైన మరియు అత్యంత ఆధునిక ఓడరేవులలో ఒకటైన అదానీ గంగవరం ఓడరేవు నేడు ఫిబ్రవరి 2026లో అత్యధికంగా 12,637 టీ ఇ యూ ల నెలవారీ కంటైనర్ నిర్గమాంశను నమోదు చేయడం ద్వారా గణనీయమైన కార్యాచరణ మైలురాయిని సాధించింది, ఇది అక్టోబర్ 2025లో నెలకొల్పబడిన 11,545 టీ ఇ యూ ల మునుపటి అత్యుత్తమ రికార్డును అధిగమించింది. ఈ మైలురాయి విజయం పోర్ట్ యొక్క బలమైన కార్యాచరణ సామర్థ్యాలు, అధునాతన మౌలిక సదుపాయాలు మరియు దాని వినియోగదారులకు ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్ పరిష్కారాలను అందించడంలో నిబద్ధతను హైలైట్ చేస్తుంది.

ఈ రికార్డు స్థాయి పనితీరు ఓడరేవు యొక్క బలమైన కార్యాచరణ సమన్వయం, యాంత్రిక వ్యవస్థలు, డీప్-డ్రాఫ్ట్ బెర్తులు మరియు అత్యుత్తమ నౌకల టర్న్‌రౌండ్ మరియు ఉత్పాదకతను ఎనేబుల్ చేసిన సమర్థవంతమైన మల్టీమోడల్ కనెక్టివిటీని ప్రతిబింబిస్తుంది.

అదానీ గంగవరం నౌకాశ్రయం భారతదేశ తూర్పు తీరంలో ప్రాధాన్యత గల ద్వారంగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటూ, విశ్వసనీయత, సామర్థ్యం మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సముద్ర పరిష్కారాలను అందిస్తోందని తెలియ చేసారు.అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూమా అత్యధిక నెలవారీ కంటైనర్ నిర్గమాంశ 12,637 టీ ఇ యూ లను సాధించడం మా బృందానికి గర్వకారణమైన మైలురాయి మరియు మా కస్టమర్లు మరియు షిప్పింగ్ లైన్ భాగస్వాములు మాపై ఉంచిన నమ్మకానికి ఇది ప్రతిబింబం. ఈ విజయం కార్యాచరణ శ్రేష్ఠత, మౌలిక సదుపాయాల పెట్టుబడి మరియు అధిక సామర్థ్యం, నమ్మకమైన లాజిస్టిక్స్ పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది, ఎందుకంటే ఈ ప్రాంతానికి ప్రధాన గేట్‌వేగా అభివృద్ధి చెందుతూనే ఉన్నామని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



### వడదెబ్బకు గురికాకుండా
## జాగ్రత్తలు పాటిద్దాం
**- డీఎంహెచఓ డా. ఎస్. జీవనరాణి**

విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి : మార్చి 04::వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలందరూ వడదెబ్బ (హీట్ స్ట్రోక్) పై పూర్తి అవగాహన కలిగి జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. జీవనరాణి ఒక ప్రకటనలో తెలిపారు. “వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటిద్దాం -- వడదెబ్బ వలన సంభవించే మరణాలను అరికడదాం” అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆమె సూచించారు.ఎండ తీవ్రత కారణంగా శరీర ఉష్ణోగ్రత 104.9 డిగ్రీల ఫారెన్‌హీట్ వరకు పెరిగి మెదడుపై ప్రభావం చూపుతుందని, దీనివల్ల శరీర ఉష్ణోగ్రత నియంత్రించే మెదడు కేంద్రం దెబ్బతిని హీట్ స్ట్రోక్ లేదా సన్ స్ట్రోక్ (వడదెబ్బ) సంభవిస్తుందని తెలిపారు. ఇది అత్యంత ప్రమాదకరమై, ప్రాణాంతకమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

వడదెబ్బ లక్షణాలు:

చెమట పట్టకపోవడం,శరీర ఉష్ణోగ్రత అధికంగా పెరగడం,వణుకు పుట్టడం,మగత నిద్ర, కలవరింతలు,ఫిట్స్ రావడం లేదా అపస్మారక స్థితి. ఎండలో బయటికి వెళ్లినప్పుడు పై లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే సమీప వైద్యున్ని సంప్రదించి ప్రథమ చికిత్స పొందాలని సూచించారు. గొడుగు వాడటం, తెలుపు రంగు లేదా పలుచటి చేనేత వస్త్రాలు ధరించడం తలకు టోపీ లేదా రుమాలు ధరించడం,వేడి గాలులు తగలకుండా జాగ్రత్తపడడం,ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయకపోవడం.దూర ప్రయాణాలు చేయాల్సి వచ్చినపుడు ఉదయం 11.00 గంటల లోపు లేదా సాయంత్రం 4.00 గంటల తరువాత చేయడం,ఇంటి నుండి బయటకు వెళ్లే ముందు ఒక గ్లాసు మంచినీరు త్రాగడం,ఎండలో తిరిగేటప్పుడు తాగునీరు వెంట తీసుకువెళ్లడం వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడగల ప్రదేశానికి తీసుకెళ్లి, చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలని తెలిపారు. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చల్లబరుస్తూ ఉండాలని సూచించారు. చల్లని గాలి తగిలేలా చూడాలని తెలిపారు. డీహైడ్రేషన్ నివారణకు ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ ద్రావణం లేదా ఓఆరఎస్ ద్రావణం త్రాగించవచ్చని తెలిపారు.అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదని, వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. జీవనరాణి సూచించారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి వడదెబ్బ నివారణ చర్యలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

### అన్నవరం
## శ్రీ సత్యనారాయణ మూర్తిని దర్శించుకున్న దొడ్డి శ్రీనివాసరావు



**మునగపాక, మార్చి 4, మనసులో మాట..** శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, పోలమరశెట్టి నాగ వెంకట సత్యనారాయణ,మోర రమేష్,మొల్లేటి ఆదినారాయణ,కొణతాల రామేశ్వరరావు,పెంటకోట శివ,అడపా నరేంద్ర,స్వామి వారి దర్శనం అంగరంగ వైభవంగా జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామిని రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందేలా కూటమి నాయకులకు శక్తిని ప్రసాదించాలని ఆయన కోరినట్లు తెలిపారు.

### హుకుంపేటలో పొలాల వద్ద..
# మద్యం సీసాల బెడద రైతుల ఆవేదన తీవ్రం
**- విచ్చలవిడిగా పంట పొలాల్లో దర్శనమిస్తున్న మద్యం సీసాలు**





**హుకుంపేట మార్చి 4 మనసులో మాట..** హుకుంపేట మండల కేంద్రంలోని గడుగుపని సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాలు ప్రస్తుతం మద్యం సీసాల చెత్తతో కలుషితమవుతున్నాయి. రాత్రివేళలలో మద్యం సేవించే కొంతమంది వ్యక్తులు ఖాళీ సీసాలను పొలాల అంచుల్లో, రహదారి పక్కన, కాలువల దగ్గర నిర్లక్ష్యంగా విసిరేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సీసాలు పగిలి గాజు ముక్కలుగా మారి పంట పొలాల్లో వ్యాపించడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయి.

వ్యవసాయ పనుల కోసం తెల్లవారుజామునే పొలాలకు వెళ్లే రైతులు, వ్యవసాయ కూలీలు పాదరక్షలు లేకుండా పనిచేస్తుంటారు. ఈ సందర్భంలో గాజు ముక్కలు కాళ్లకు గుచ్చుకుని గాయాలు అవుతున్నాయని వారు వాపోతున్నారు. చిన్న గాయాలు పెద్ద ఇన్ఫెక్షన్లకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పశువులు మేతకు వెళ్లినప్పుడు కూడా గాజు ముక్కలు కాళ్లకు గుచ్చుకుని గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని రైతులు తెలిపారు.

ప్రతి సంవత్సరం పంటకాలం ప్రారంభానికి ముందు రైతులే స్వచ్ఛందంగా పొలాల్లో ఉన్న మద్యం సీసాలను ఏరి పారేయాల్సి వస్తోంది. ఇది వారికి అదనపు శ్రమతో పాటు ఖర్చును కూడా పెంచుతోంది. ఇప్పటికే ఎరువులు, విత్తనాలు, కూలీల ఖర్చులతో వ్యవసాయం భారంగా మారిన పరిస్థితుల్లో ఇలాంటి సమస్యలు మరింత ఇబ్బందులు కలిగిస్తున్నాయని రైతులు పేర్కొన్నారు. ఈ సమస్యపై సంబంధిత శాఖలు స్పందించి ఆ ప్రాంతంలో రాత్రివేళల పహారా ఏర్పాటు చేయాలని, మద్యం సేవించి సీసాలు పడేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే ప్రజల్లో అవగాహన కల్పించి పర్యావరణాన్ని, వ్యవసాయ భూములను కాపాడేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వ్యవసాయం గ్రామీణ జీవనాధారం. అలాంటి పంట పొలాలను చెత్తతో కలుషితం చేయడం బాధాకరమని రైతులు అంటున్నారు. మద్యం సేవించి పొలాలు విసిరేయకుండా మందు బాంబులపై కేసులు బనాయించాలని పలువురు రైతులు కోరుతున్నారు. వెంటనే చర్యలు తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### భారత సైన్యంలో ‘అగ్నివీర’
# ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయనగరం (మనసులోమాట జిల్లా ప్రతినిధి) మార్చి 04::** భారత సైన్యంలో అగ్నివీర్ (జనరల్ మరియు టెక్నికల్) ఉద్యోగాల భర్తీకి అవివాహిత పురుష అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నట్లు యువజన సర్వీసుల శాఖ (సెట్విజ్) ముఖ్య కార్యనిర్వహణాధికారి వి. విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 13, 2026 నుండి ఏప్రిల్ 01, 2026 వరకు www.joinindianarmy.nic.in వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ పరీక్షలో ఉత్తీర్ణులైన జిల్లా యువతకు మాత్రమే తదుపరి దశలో ఆర్మీ ర్యాలీ (ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్) నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ పోస్టులకు 10వ తరగతిలో 45 శాతం మార్కులు, టెక్నికల్ పోస్టులకు ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని వివరించారు. అలాగే క్లర్క్/స్టోర్ కీపర్ పోస్టులకు ఇంటర్మీడియట్ (ఏ గ్రూపు అయినా) 60 శాతం మార్కులు, ట్రేడ్స్‌మెన్ పోస్టులకు 8 లేదా 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి. అభ్యర్థుల వయస్సు జూలై 01, 2005 నుండి జూలై 01, 2009 మధ్య జన్మించిన వారై ఉండాలి. శారీరక ప్రమాణాల విషయానికి వస్తే జనరల్ డ్యూటీ వారికి 166 సెం.మీ., టెక్నికల్ వారికి 165 సెం.మీ., క్లర్క్ పోస్టులకు 162 సెం.మీ. ఎత్తు ఉండాలని, ఛాతి కనీసం 77 సెం.మీ. ఉండి గాలి పీల్చినప్పుడు 5 సెం.మీ. విస్తరించాలని తెలిపారు.ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, దళారులను నమ్మి మోసపోవద్దని అభ్యర్థులను హెచ్చరించారు. ఎంపికైన వారు 4 ఏళ్ల పాటు సర్వీసులో కొనసాగుతారని పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం కార్యాలయ పనివేళల్లో జూనియర్ సహాయకులు కె. శ్రీనివాసరావును 94943 34044 నంబరులో సంప్రదించాలని కోరారు.

# నాగేంద్ర ప్రసాద్ మరణ వార్త కంటతడి పెట్టించింది
**- ఆయన వదిలి వెళ్లిన సరళ జీవన, ఉన్నత ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి**
**- అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు**
**- సంతాప సభలో పాల్గొన్న సీనియర్ నాయకులు**



**అనకాపల్లి రూరల్, మార్చ్ 4 (మనసులో మాట):** నాగేంద్ర ప్రసాద్ మరణ వార్త అందరిని కంట తడి పెట్టించిందని, ఆయన సృష్టించుకున్న ఆత్మీయ అనుబంధాలకు నిదర్శనమని అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అన్నారు. బుధవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జ్యేష్ఠ కార్యకర్త, పూర్వ బీజేపీ ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ బీవీ నాగేంద్ర ప్రసాద్ కు అనకాపల్లి జిల్లా బిజెపి కార్యాలయంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు మాట్లాడుతూ
నాగేంద్ర ప్రసాద్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కు అంకితభావంతోసేవలందించారని, సమాజ సేవనే జీవిత లక్ష్యంగా తీసుకుని ఎంతో మందిని యువకులను స్వయం సేవకులగాను, జాతీయ స్థాయి నాయకులుగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. నాగేంద్ర ప్రసాద్ వదిలి వెళ్లిన సరళ జీవనం ఉన్నత ఆశయాలు కష్టపడే తత్వం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సందర్భాన్ని బట్టి ఏ అంశం మీదనైనా మాట్లాడుతూ తన వాగ్ధాటి పటిమతో శత్రువులను సైతం మంత్రముగ్ధులను చేసి, ఆకొట్టుకోవడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఆయనతో గడిపిన అనేక పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని ఆవేదన చెందారు. పుట్ట గంగయ్య మాట్లాడుతూ మరణం ఆయన శరీరాన్ని తీసుకువెళ్తుంది కానీ ఆయన బిజెపి, ఆర్ఎస్ఎస్ కు అంకితం చేసిన బ్రహ్మచారి జీవిత జ్ఞాపకాలు జీవితాంతం మనందరికీ గుర్తుంటాయని గంగయ్య భావోద్వేగానికి గురయ్యారు. అప్పటి ఉత్తరాంధ్ర లో గ్రామ, గ్రామానికి పర్యటించి, ప్రతి కార్యకర్తను పేరుపేరునా పిలిచిన ఘనత ఆయనదేనన్నారు. ఈ సందర్భంగా అనేక విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డేడ నాగేశ్వరరావు, పొన్నగంటి అప్పారావు, ఓరుగంటి నాగమణి, జి భానుమతి, కొణతాల అప్పలరాజు, గోకివాడ శ్రీరాములు, పీలా మురళి, గొంతిన భక్త సాయిరాం, శేషు,బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు.

# మాతా, శిశు మరణాలను తగ్గించాలి
**- ఆరోగ్య సేవలు అందించుటలో అధికారులు నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలి**
**- 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా విద్యార్థినీ, విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలి**
**- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



**పాడేరు రూరల్ మార్చి 04 (మనసులో మాట)..** రక్త హీనతతో బాధపడుతున్న , హై రిస్క్ గర్భిణీ స్త్రీ లను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోని వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం అల్లూరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అల్లూరి సీతారామరాజు , పోలవరం జిల్లా అధికారులతో జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశించారు . ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి రిజిస్ట్రేషన్ పోర్టల్ నందు నమోదు చేయించాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు ఎర్లీ ప్రెగ్నెన్సీ, బాల్య వివాహాలు , చదువు మధ్యలో మానేయడం మొదలగు విషయాలలో జరిగే నష్టాలపై గ్రామాలలో , పాఠశాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఆరోగ్య కేంద్రాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలనీ, స్థల సమస్యలు ఉన్న చోట స్థానికులు అధికారులతో మాట్లాడి అధిగామించాలన్నారు. బర్త్ వెయిటింగ్ ప్రదేశాలను ముందస్తుగా గర్భిణీ స్త్రీలకు చూపించి, ఆరోగ్య కేంద్ర వాతావరణాన్ని ,ఆరోగ్య సిబ్బందిని పరిచయం చేయడం వలన ప్రభుత్వ సేవలపై గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలుగుతుందన్నారు. అంబులెన్సు లను ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంచాలనీ, వాటిపై ఆరోగ్య కేంద్రాల డాక్టర్ల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు .చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి వారికి మెరుగైన ఫలితాలు సాధించే విధముగా చూడాలనీ,పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో రాణించే విధముగా జిల్లా లో ఉన్న విద్యార్థినీ ,విద్యార్థులకు తర్ఫీదు నిచ్చి ఉత్తీర్ణతా శాతం పెంచాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో నీటి నాణ్యత, ఆహార నాణ్యత ను పరిశీలించాలనీ, పరిసరాలను, వసతి గృహాలను, మరుగుదొడ్లను పరిశుభ్రముగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలనీ విద్యా శాఖ అధికారులను, సంక్షేమ వసతి గృహ అధికారులను ఆదేశించారు. ఆహార పదార్థాలు, వస్తువులు కల్తీ లేకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులతో ప్రజలకు అవసరమైన నాణ్యమైన వస్తువులను సంతలలో స్టాల్స్ లో అందుబాటులో ఉంచాలన్నారు. ఆహార భద్రతా అధికారులు జిల్లా వ్యాప్తంగా వస్తువులు ఆహార పదార్థాల కల్తీని నివారించడానికి తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. అంగవైకల్యం తో బాధపడుచున్న వారికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో గుర్తించి సహాయ సహకారాలు అందించాలన్నారు. పిఎమ్ జన్మన్, ప్రధాన మంత్రి అవాస యోజన పధకంలో భాగముగా జిల్లా లో మంజూరైనా గృహాలను త్వరగా పూర్తి చేయాలనీ, బిల్లులను త్వరగా మంజూరు చేయాలనీ, ఉగాది నాటి గృహప్రవేశానికి సిద్ధం చేయాలన్నారు. టేక్ హోమ్ రేషన్ ను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సిగ్నల్ సమస్యలను అధిగమించి పంపిణీ చేపట్టాలన్నారు. పోషణ్ ట్రాకర్ యాప్ లో శాఖ ద్వారా అందిస్తున్న సేవలను నమోదు చేయాలనీ, ఐవిఆర్ఎస్ ద్వారా వచ్చే కాల్స్ లో సరియైన సమాధానాలు గుర్తించే విధముగా లబ్దిదారులకు అవగాహనా కల్పించాలన్నారు. సంతృప్తి స్థాయి పెంచే విధముగా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం వేదిక ద్వారా వచ్చే సమస్యలు మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా చేయాలన్నారు. ౹౨4 పధకంలో మార్గదర్శులను, బంగారు కుటుంబాలతో ట్యాగ్ చేయాలనీ, ౹౨4 పధకంలో విజయ గాధలను పత్రికలలో ప్రచురించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఐ టి డి ఏ ఇంచార్జ్ పి వో శుభం నోఖ్వాల్ , డి ఎమ్ హెచ్ వో డాక్టర్ డి కృష్ణ మూర్తి నాయక్ ,జిల్లా విద్యా శాఖాధికారి కె.రామకృష్ణారావు , జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, డిఆర్డిఏ పి డి వి.మురళి , స్త్రీ మరియు శిశు సంక్షమే శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి బి కె పరిమళ , జిల్లా వ్యయసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్ , డ్వామా పి డి విద్యా సాగరరావు, జిల్లా పంచాయతీ అధికారి కె .చంద్ర శేఖర్, మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, సిడిపిఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### బాలికలు స్వీయ సంరక్షణకు
# మెలుకువలు అవసరం
**- సిఐ రామకృష్ణ**

**ఎస్. రాయవరం, మార్చి4,(మనసులోమాట):** బాలికలు తమ ఆత్మరక్షణ, స్వీయ సంరక్షణ కోసం కొన్ని మెలుకవలు తెలుసుకోవాలని నక్కపల్లి రూరల్ సి ఐ ఎల్ రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు బుధవారం ఎస్. రాయవరంమండలం కోరుప్రోలు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థినిలుకు స్వీయ రక్షణ కోసం తెలుసుకోలసిన మెళుకవలను స్థానిక తైక్వాండో క్రీడాకారులు స్వయంగా ప్రదర్శించి వివరించారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ, శారీరక ఆరోగ్యం పెంపుదించుకోవాలని సూచించారు. తైక్వాండో వంటి క్రీడ లో మెలుకవలు తెలుసుకుంటే మహిళలు తమకుతాము రక్షించుకోవచ్చుననిఅన్నారు. విద్యార్థినిలుచే పలు మెలుకవలువివరించి, స్వయం గా ప్రదర్శించి చూపించారు. ఈ కార్యక్రమం లో ఎఎస్ ఐ వేంకటేశ్వరావు, పాఠశాల హెచ్ ఎంతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రారంభమైన
# ఆలయ ప్రతిష్టా మహోత్సవము



విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి : మార్చి 04::ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ సుదర్శన నారసింహస్వామి వారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది బుధవారం ఉదయం శ్రీ విష్వక్సేన ఆరాధన, భగవత్పుణ్యాహవాచనము, పరిషత్, ఋత్విక్ వరుణ, రక్షబంధనము, అంకురార్పణ, యాగశాలార్చన, అగ్నిప్రతిష్ఠాపన, వాస్తు, యోగేశ్వర, లక్ష్మీనారాయణ మంటప ఆవాహనలు, నిత్య విశేష హవనములు, మంగళాశాసనము భక్తిశ్రద్ధలతో గావించారు .వేదమంత్రాలు నడుమ జరిగిన ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు దుర్గా అశ్విన్, స్వప్న, రమ్య, నీరజ మన్నే తదితరులు పాల్గొన్నారు

### 66వార్డు ప్రధాన గెడ్డల్లో
# పూడికలు తొలగింపు



**గాజువాక (మనసులోమాట )మార్చి 4..** 66వ వార్డు కైలాష్ నగర్ లో గాజువాకలో ప్రధానంగా ఉన్న పెద్ద గడ్డ జామ అవడంతో జీవీఎంసీ అధికారులకు, శానిటేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే చర్యలు తీసుకొని అధికారుల సమక్షంలో పెద్ద మిషన్ తీసుకొచ్చి పూడిక తీయటం జరిగింది.చెప్పిన వెంటనే సహకరించిన శానిటేషన్ సిబ్బందికి జీవీఎంసీ అధికారులకు కైలాష్ నగర్ లో ఉన్న ఈ ప్రధాన కాలువ చుట్టూ ఇల్లులు సముదాయం ఏర్పడడంతో వీలైనంతవరకు పెద్ద మిషన్ తో, తరువాత చిన్న మిషన్ కూడా తీసుకొచ్చి ప్రధాన కాల్వ పూడికలు తొలగించారు.ఈ కార్యక్రమం వార్డ్ అధ్యక్షులు గోమాడ వాసు, 73వార్డ్ వార్డు అధ్యక్షులు సింగూర్ అనంతు, టిడిపి నాయకులు లక్ష్మణరావు, గ్రామ పెద్దలు భాష్యం త్రినాథ్ , భద్రం , వేణుబాబు, దగ్గరుండి పనులు పర్యవేక్షించారు.

### నూతన ఆలయాలులో
# విగ్రహా ప్రతిష్ఠామహోత్సవాలు



**ఎస్. రాయవరం, మార్చి4,(మనసులో మాట):**ఎస్. రాయవరం మండలం పెద్దగుమ్ములూరు గ్రామంలో శ్రీనూకాంబికా, మరిడిమాంబ నూతన ఆలయాలు పునర్నిర్మాణం సందర్భంగా అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవాలులో భాగంగా బుధవారం ఆలయం వద్ద అమ్మవారి విగ్రహానికి పాలు, జలంతో గ్రామస్తులు అభిషేకాలు నిర్వహించారు. ముందుగా ప్రతిష్ఠాసంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ,అగ్ని ప్రతిష్ఠ, హోమములు నిర్వహించారు.మైలవరభట్ల సత్యనారాయణ సిద్దాంతి అధ్వర్యంలో వేదపండితులుమంత్రోచ్చరణ మధ్య కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో యేజర్ల వినోద్ రాజు, నవీన్ రాజుతో పాటుగ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



మునగపాక బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో

## ముఖ్య నాయకులతో ఇస్టాగోష్టి

**మునగపాక మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు**

మునగపాక, మార్చి 4, మనసులో మాట
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో అనకాపల్లి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగానూతనంగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ 05-03-2026దిన అనగా గురువారం ఉదయం 10:00 గంటలకు మండలంలోనిఅందరితో ఇష్టా - గోష్ఠి కార్యక్రమాన్ని మునగపాకలో పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయడమైనది .కావున మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తప్పనిసరిగా రావలసిందిగా మండల వైయస్సార్సీపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు కోరారు.

## ముచ్చటగా మూడవసారి అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, మార్చి 4, మనసులో మాట ..**వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా మూడోసారి పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు మంగళవారం కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాలు వచ్చాయి. గతంలో బొడ్డేడ ప్రసాద్ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. తరువాత 2023 ఆగస్టు నెలలో రెండోసారి అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా సమర్ధవంతంగాబాధ్యతలు నిర్వహించారు. మరొకసారి అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా మూడవసారి జిల్లా అధ్యక్ష పదవి ప్రసాద్ ను వరించింది. ఇప్పటికే అరుకు పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకునిగా, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో నమ్మకంతో తనకు మూడోసారి జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని, నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బొడ్డేడ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పెంటకోట విజయ్



**మునగపాక , మార్చి 4, మనసులో మాట..** శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ని మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకమైన పూజలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా రాష్ట్రంలోనే కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి సాధించి రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలాగా ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగిందని విజయ్ అన్నారు.

# బ్రహ్మోత్సవాలకు తరలి రండి



గాజువాక (మనసులోమాట )మార్చి 4 జీవీఎంసీ 65 వార్డ్ వంబే కాలనీ గరుడాద్రి కొండపై శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ తోపాటు ఇతర కమిటీ సభ్యులు ఆహ్వానం పలికేరు. దీనికి సంబంధించిన కరపత్రాలను ఆలయ ప్రాంగణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలను ఈనెల 12 13 14 తేదీలలో అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 11వ తేదీన స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం తో ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలలో ఈ మూడు రోజులు స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, ఆఖరి రోజు స్వామివారి చక్కర స్నానం తో పాటు స్వామివారికి ఎంతో ఇష్టమైన కోలాటం, భజనలు, భక్తి గీతాలు వివిధ సంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ మహోత్తర కార్యక్రమంలో భక్తులు యావన్మంది పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలను తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పూడి శాంతి, పప్పల ఆదిలక్ష్మి, తిప్పల స్వాతి, ఓమి ఈశ్వరి,పెంటకోట రాజు, రమణ, రుక్మందర్రావు, లాభాల దుర్గాప్రసాద్, హిమజ, ఉషారాణి, స్వాతి మరియు ఆలయ సేవకులు భక్తులు పాల్గొన్నారు

## ‘నానీ కేర్ సర్వీసెస’ కోర్సులో
# శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- మహిళలకు శిక్షణ కోర్సు కాల పరిమితి 6 నెలలు
- కోర్సు పూర్తి చేసిన వారికి విదేశాలలో, మెట్రో నగరాలలో ఉద్యోగవకాశాలు
- మహిళా ప్రాంగణం జిల్లా మేనేజరు బి.రెబెక్కా సామ్యుల్

**విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి : మార్చి 04:** విజయనగరంలోని నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి మరియు మహిళా సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం) లో మహిళలకు ‘నానీ కేర్ సర్వీసెస’ సర్టిఫికేట్ కోర్సులో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ బి. రెబెక్కా శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. నానీ కేర్ సర్వీసెస్ (పిల్లల సంరక్షణ, అభివృద్ధి, భద్రత మరియు ప్రథమ చికిత్స) శిక్షణ కోర్సు కాలపరిమితి 6 నెలలు అని, 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వయోపరిమితి 25 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలు అర్హులని తెలిపారు. కోర్సు ఫీజు రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) చెల్లించవల్సి వుంటుందని తెలిపారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి విదేశాలలో (కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలు), దేశంలోని మెట్రో నగరాల్లోని సంపన్న కుటుంబాలలో మరియు ప్రీ-స్కూల్స్‌లో ఆకర్షణీయమైన జీతంతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ధ్రువీకరణ పత్రాలతో ధరఖాస్తులు నేరుగా విజయనగరం, బి.సి. కాలనీలోని మహిళా ప్రాంగణం కార్యాలయం నందు నేరుగా కలిసి సంప్రదించగలరని తెలిపారు. కార్యాలయ పనిదినాల్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చునని, మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు: 08922-255619, 8333921338 ను సంప్రదించాలని ఆమె కోరారు.

## హుకుంపేటలో ఆగని అక్రమ కట్టడాలు 1/70 చట్టం అమలు చేయాలంటూ
# గిరిజనుల డిమాండ్

- హుకుంపేటలో జోరుగా అక్రమ నిర్మాణాలు - పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నిర్మాణాలు
- ఎన్ని కథనాలు ఫిర్యాదులు వచ్చిన ఆగని అక్రమ నిర్మాణాలు



**హుకుంపేట మార్చి 4 మనసులు మాట..** హుకుంపేట మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు. బిఎస్ఎన్ఎల్ టవర్ వెనకాల ప్రభుత్వ స్థలంలో నిర్మాణం కొనసాగుతుండటంపై గిరిజన సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బిఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తున్న ఈశ్వరరావు ప్రభుత్వ భూమిలోనే పునాది నుంచి ఇంటర్ లెవెల్ వరకు నిర్మాణం చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని గిరిజనులు అంటున్నారు.
ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూమి హక్కులను రక్షించేందుకు అమల్లో ఉన్న 1/70 చట్టం సక్రమంగా అమలు కావడం లేదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. గిరిజనేతరులు గిరిజనులను వివాహం చేసుకోవడం, నకిలీ గిరిజన సర్టిఫికెట్లు పొందడం ద్వారా భూములు కొనుగోలు చేయడం వంటి అక్రమాలు పెరుగుతున్నాయని వారు చెబుతున్నారు. గిరిజనులకే ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకునే అవకాశం లేకపోతే, గిరిజనేతరులు ఎలా ఆక్రమణలు చేపడుతున్నారని సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.
బిఎస్ఎన్ఎల్ టవర్ పరిసర ప్రాంతమంతా ప్రభుత్వ భూమిగా ఉండగా, అక్కడ జరుగుతున్న ఆక్రమణలను అధికారులు వ ట్టిం చు కో క పో వ డ ం అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ సేవలో ఉన్న ఉద్యోగులే ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చట్టాలపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని గిరిజన నాయకులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, భూమిని రక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేసి గిరిజనుల భూమి హక్కులను పరిరక్షించాలని గిరిజన సంఘాలు, అఖిలపక్ష నాయకులు హెచ్చరిస్తున్నారు

# బాలికలకు ఆత్మ రక్షణపై అవగాహన



దేవరాపల్లి, మార్చి 4 (మనసులో మాట) : మహిళలపై దాడులు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకునేందుకు మెలుకువలు అవసరమని స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ అన్నారు. ఈ మేరకు మండలంలోని బేతపూడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆత్మ రక్షణ మెలకువలను నేర్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క అంశంపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ నిపుణులతో విద్యార్థులకు లైవ్ డెమినిస్ట్రేషన్ అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, 100/112 కాల్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని మహిళలకు ధైర్యాన్ని ప్రబోధించే ప్రసంగాలను చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంచార్జ్ ఎస్ఓ కె.లక్ష్మి, పిఈటి కుమారి, ఉపాధ్యాయుని బృందం, మహిళ కానిస్టేబుల్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులలోకలస ప్రతిష్ఠ సందర్భంగా గణపతి పూజ





**వి మాడుగుల మార్చి 4 (మనసులో మాట)..** మండల కేంద్రమైన మాడుగుల బస్టాండ్ ఆవరణలో కొలువైన శ్రీదేవి అమ్మవారి ఆలయ నూతన కలస ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని నున్న శ్రీనివాస ఆచార్యులు ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారి ఆలయంలో సింహాచలం ఆరుగురు వేద పండితులు సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ శ్రీనివాసరావు దంపతులు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కలస ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని రేపు గురువారం శ్రీదేవి ఆలయంలో శ్రీ చండీ మహా యాగాన్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవి తల్లి ఆలయ కార్యదర్శి అన్నం ప్రసాద రావు ఆర్టీసీ సివిల్ ఆటో ఓనర్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## కూటమి ప్రభుత్వ హయాంలోనే
# గ్రామీణ రహదారులకు మహర్దశ

**మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరుశురాం**

**మునగపాక, మార్చి 4, మనసులో మాట..** ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామీణ రహదారులకు మహర్దశపట్టిందని మునగపాక మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం అన్నారు. బుధవారం మునగపాక లోని ఆడారి సింగారం షెడ్డు నుండి ఆడారి దానయ్య షెడ్ వరకు 5 లక్షల రూపాయలతో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాడి ముసిలి నాయుడు, బిజెపి నేత బద్దం సూర్యనారాయణ, జనసేన నేత బొడ్డేడ అప్పలనాయుడు, టిడిపి యువ నేత దాడి అప్పలనాయుడు, ఆడారి గణేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ కు స్వాగత ర్యాలీ



**గాజువాక (మనసులోమాట )మార్చి 4..** మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో షీలానగర్ పెట్రోల్ బంక్ నుండి భారీ ర్యాలీగా విమానాశ్రయానికి తరలివెళ్లారు. ఈ ర్యాలీని జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు , మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## టమాటా రైతు బజార్ లో
# అమ్ముకునేందుకు వెసులుబాటు

- రైతులకు ఉద్యానవన శాఖ అధికారులు హామీ



**దేవరాపల్లి, మార్చి 4, (మనసులో మాట) :** మండలంలోని సుమారు 40 ఎకరాలు పైబడి టమాటా సాగు చేస్తున్న రైతులకు రైతు బజార్లో అమ్ముకునేందుకు వెసులుబాటు కల్పిస్తున్నామని ఉద్యానవన శాఖ అధికారులు బుధవారం దేవరాపల్లి హోల్ సేల్ కాయగూరల మార్కెట్ లో రైతులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఉద్యానవన శాఖ మార్కెటింగ్ కమిటీ ఏడి ఎల్. అశోక్ కుమార్, మండల ఉద్యానవన శాఖ అధికారిణి కిరణ్మయి మాట్లాడుతూ.. టమాటా రైతులంతా రైతు బజార్లో అమ్మకాలు సాగించేలా చర్యలు చేపడతామని, అలాగే మండలంలోని టమాటా తోటలను పరిశీలించడం జరిగిందన్నారు. డిమాండ్ కు మించి సీజన్లో అధిక టమాటా రావడంతో ఒక్కసారిగా ధర పడిపోయిందని, టమాటా తో అధిక రకమైన పచ్చడ్లు తయారు చేసి మరింత డబ్బులు చేసుకునే అవకాశాలు ఉన్నాయని, వీటి కోసం ప్రభుత్వం సబ్సిడీలు కూడా అందజేస్తుందని రైతులకు తెలిపారు. డిమాండ్ ను బట్టి కాయగూరల పంటలు వేయడంతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని వారు తెలిపారు. మార్కెటింగ్ సెక్రెటరీ ఎస్. బంగారురాజు, కాయగూరలు మార్కెట్, రైతు పండించే కాయగూరల, పండ్ల తోటలను పరిశీలించిన వారిలో ఉన్నారు.

## అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షలలో పాల్గొన్న మహిళలు



**రావికమతం మార్చి 4 (మనసులో మాట) :** అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షలలో 3300 మంది మహిళలు పాల్గొన్నారు. నిరక్షరాస్య మహిళ లను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు అక్షర ఆంధ్ర కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా నిరక్షరాస్యులు నేర్చుకున్న పదాలు అక్షరాలపై ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు మండలంలో 66 సెంటర్లో పరీక్షలు నిర్వహించారు. వెలుగు ఏపీఎం ఈశ్వరరావు, సి సి కృష్ణ పరీక్షల నిర్వహణ తనిఖీ చేశారు.

# లక్ష్యం మేరకు ఉద్యాన సాగు విస్తీర్ణం సాధించాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి మార్చి 4:** జిల్లాలో లక్ష్యం మేరకు ఉద్యాన సాగు విస్తీర్ణం పెంచడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, అర్హత కలిగిన రైతులందరికీ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను అదేశించారు. వరి వంటి నీటి ఆధారిత పంటలను పండిస్తున్న రైతులను ఉద్యాన పంటలు సాగు చేయుటకు ప్రోత్సహించే చర్యల్లో భాగంగా రబీ కాలంలో 4500 ఎకరాలు సాధించడం జరిగిందని, వచ్చే ఖరీఫ్ కు లక్ష్యంగా నిర్ణయించిన 6 వేల ఎకరాల్లోనే కాకుండా అధికంగా సాగు చేసేలా చూడాలన్నారు. రైతు సేవా కేంద్రాలు వారీగా క్లస్టర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి క్లస్టర్లో కనీసం ఐదు ఎకరాలు ఉండాలన్నారు. నీటి సదుపాయం లేనిచోట్ల బోరు బావి, బిందు సేద్యం ఏర్పాటు చేయాలని, యిప్పటికే నీటి సదుపాయం గల రైతులకు బిందు సేద్యం ఏర్పాటు చేయాలన్నారు. ప్రతివారం 1000 ఎకరాలు లక్ష్యంగా రైతులను గుర్తించాలని, వారికి కావలసిన రుణ సదుపాయం తదితర ఏర్పాట్లు గ్రామీనాభివృద్ధి సంస్థ, ఉద్యాన పంటలు సాగు చేయుటకు కావలసిన ప్రణాళికను వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతి వ్యవసాయ, మైక్రో ఇరిగేషన్ అధికారులు చేపట్టాలని తెలిపారు. ఏప్రిల్ నెల ఆఖరి కల్లా నిర్దేశించిన లక్ష్యం మేరకు రైతులను భూమిని గుర్తించి, జూన్ నెలలో మొక్కలు నాటుటకు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి గల రైతులకు కావలసిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఛాంపియన్ ఫార్మర్స్ ను గుర్తించాలని, వారికి బోర్వెల్స్ మంజూరు చేయాలని, డి.ఆర్.డి.ఏ నుండి రుణాలను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ఫాణి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చిట్టిబాబు, ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఇ ఎం. లక్ష్మణరావు , సి పి ఒ పి. బాలాజీ , జిల్లా వ్యవసాయ అధికారి వి. టి. రామారావు, ఏ పి ఎం ఐ పి పిడి లక్ష్మీనారాయణ, ఎల్ డి ఎం మూర్తి పాల్గొన్నారు.



## నేడు చెట్టుపల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం

చీడికాడ, మార్చి4, (మనసులో మాట)
మండలంలో చెట్టుపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం గురువారం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు వారు బుధవారం మాట్లాడుతూ తీర్థం సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో పూజలు జరగుతాయి అన్నారు మధ్యాహ్నం యువకులు పరుగు పందాలు జరుగుతాయన్నారు సాయంత్రం జిల్లా ఎడ్ల పోటీలు పోటీలు ప్రారంభం అవుతాయన్నారు రాత్రికి పలు సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## విశ్రాంత ఎంఈఓ కోటేశ్వరరావుకు సత్కారం



అనకాపల్లి రూరల్, మార్చ్ 4 (మనసులో మాట): అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారిగా అత్యుత్తమ సేవలు అందించి ఇటీవల పదవీ విరమణ పొందిన ఎస్ కోటేశ్వరరావును బుధవారం సి ఆర్ పి జిల్లా సంఘం, అనకాపల్లి మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఐఈఆర్టీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనకాపల్లి మండల ఒకటో విద్యాశాఖ అధికారి ఎన్ కే శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పరవాడ మండల విద్యాశాఖ అధికారి ఎం దివాకర్ రావు, అనకాపల్లి కసింకోట మండలాల విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి కే చిట్టిబాబు, సిఆర్పిల సంఘం జిల్లా అధ్యక్షుడు సబ్బవరపు శంకరరావు తదితరులు సత్కరించి ఆయనకు జ్ఞాపకం బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, విద్యాభివృద్ధి, ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యల పరిష్కారంకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయా సంస్థల ప్రతినిధులు లక్ష్మి, అప్పారావు, నీలవేణి, వెంకటేష్, యేసు రత్నం, రమాదేవి, దేవి, పద్మజ, వెంకట అప్పారావు, తులసి, కుమారి, రమాదేవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## నేడు తోటాడ పంచాయతీ పరిధిలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం

**గ్రామ సర్పంచ్**
**దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో**



మునగపాక, మార్చి 4, మనసులో మాట
మండలంలో గల తోటాడ పంచాయతీ పరిధిలో శ్రీ త్రిమూర్తులు ఆలయం సమీపంలో ఇటీవల నూతనంగా పునర్నిర్మాణం చేసిన శ్రీ మరిడిమాంబ అమ్మవారి దేవాలయం అంగరంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించడానికి గవర్ల అనకాపల్లి, తోటాడ గ్రామాల పెద్దల సమక్షంలో పండుగను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం వేకువ జాము నుండే భక్తులు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఉత్సవ కమిటీ సభ్యులు పలమర శెట్టి బాగేశ్వరరావు, పొలమరశెట్టి ఆనందరావు తెలిపారు. అమ్మవారిని కూటమి నేతలు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, వైయస్ఆర్సీపీ నేతలు గుడివాడ అమర్నాథ్, బొడ్డేడ ప్రసాద్, ధర్మ శ్రీ ప్రముఖులు దర్శించుకుంటారని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు సందర్భంగా కోలాటాల ప్రదర్శన, చిటికెళభజనలు, చితతలు, సేవలు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. రాత్రికి ప్రధాన కూడళ్ళలో డాన్స్ బేబీ డాన్స్ వంటి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## మూలపేట స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

**- శంకుస్థాపన చేస్తున్న గ్రామ సర్పంచ్ బి శెట్టిగంగప్పల నాయుడు**



**మునగపాక, మార్చి 4, మనసులో మాట..** మండలంలో గల మూల పేట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ నిధులతో సంపద తయారీ కేంద్రం మరియు స్మశాన వాటిక వద్ద ప్రహరీ గోడ మరియు టాయిలెట్స్ నిర్మాణం కొరకు సర్పంచ్ బిసెట్టి గంగ అప్పల నాయుడు భూమి పూజ చేయడం జరిగింది. పంచాయతీ పాలకవర్గం గ్రామంలో గల రెండు స్మశానాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, ఆడారి సన్యాసినాయుడు, మొల్లేటి గోవిందరావు, కాండ్రేగుల శ్రీనివాసరావు తో పాటు ఆవకాలవ చైర్మన్ ఆడారి సన్యాసినాయుడు, విశాఖ డైరీ మాజీ అధ్యక్షులు కాండ్రేగుల నాగేశ్వరరావు, సరగడం నాగేశ్వరరావు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఎల్లపు రాజేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఆడారి కాశీ రావు, గ్రామ పెద్దలు మొల్లేటి పరమేష్, బొడ్డేడ ఆదికుమార్, బొడ్డేడ నాగరాజు, ఆడారి నూకరాజు, బొడ్డేడ ఆదిరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాలువల్లో చెత్త వేయొద్దు

## పంచాయతీ సెక్రెటరీ సత్యనారాయణ హెచ్చరిక

**- రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తప్పవు - కాలువలో నుంచి చెత్తను సేకరిస్తున్న క్లాప్ మిత్రలు**



**హుకుంపేట మార్చి 4 మనసులో మాట..** హుకుంపేట మండల కేంద్రంలో గ్రామ పరిశుభ్రతకు ప్రజలు, దుకాణదారులు సంపూర్ణ సహకారం అందించాలని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన మురుగు కాలువలను శుభ్రపరచే పనులు చేపట్టామని, ఇకపై కాలువల్లో ఎవరూ చెత్త వేయకూడదని పిలుపునిచ్చారు.
ప్రతిరోజూ ఉదయం క్లాప్ మిత్రలు చెత్త సేకరణ వాహనాలతో గ్రామంలో తిరుగుతూ ఇంటింటి నుంచి వ్యర్థాలను సేకరిస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఇళ్లలో ఉన్న చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా రెండు వర్గాలుగా వేరుచేసి క్లాప్ మిత్రలకు అందించాలని సూచించారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ వ్యర్థాలను కూడా వేరుగా అందించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. కాలువల్లో చెత్త వేయడం వల్ల మురుగునీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం కలుగుతుందని, దీంతో దోమలు పెరిగి వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాన మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడికను స్వయంగా పర్యవేక్షిస్తూ తొలగించిన సత్యనారాయణ, గ్రామ శుభ్రత కోసం కృషి చేస్తున్న క్లాప్ మిత్రలను గౌరవించాలని కోరారు. ఇకపై రోడ్లపై లేదా కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరు నియమాలను ఉల్లంఘించినా వెంటనే పంచాయతీకి సమాచారం అందించాలని గ్రామ ప్రజలకు సూచించారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**- మునగపాక ఎంపీడీవో ఉషారాణి**



మునగపాక, మార్చి 4, మనసులో మాట.. మునగపాక మండలం పరిది లో "అక్షర ఆంధ్ర " కార్యక్రమం లోభాగంగా అన్ని పంచాయతీ లలో అక్షర ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామశీ లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయుటకు డి ఆర్ డి ఏ ద్వారా 2000 మంది మహిళను డ్యూమ ద్వారా 1000 మందిని, అక్షర్యులు గా చేయుటకు ఎంపీడీవో మునగపాక వారు టార్గెట్ ను నిర్ణయించి యున్నారు. దానిలో భాగగా 10మంది లెర్నర్స్ కు ఒక్క వాలంటర్ టీచర్ ఏర్పాటు చేసి లర్నర్స్ కు 100గంటలు విద్య బోధన చెయ్యాలి అని ఎంపీడీవో ఉషారాణి . వెలుగు ఏపీఎం, డి ఆర్ డి ఎ. ఏపీవో డ్యూమ వారి సహకారం తో ప్రతి గ్రామం లో తరగతులు నిర్వహించి యున్నారు. వీటీ లో క్లాసు రూమ్ బోధన 40 గంటలట ప్రాక్టీసింగ్బోదన 45 గంటలు, వీడియోస్ ద్వారా బోధన 15గంటలకు మొత్తం 100 గంటలకు బోధన చేయుట జరుగుతుంది. మునగపక మండలం లో 3024 మంది రిజిస్ట్రేషన్ చేయుట జరిగింది 302 మంది వాలంటీర్ టీచర్స్ సహాయం తో జరుగుతుంది .ప్రభుత్వం అదికారు ఆదేశాలు అనుసనుశించి ఈ రోజు వారి శిక్షణ ఇచ్చిన అక్షర ఆంధ్ర సాధన పత్రాలు నుండి ప్రశ్నపత్రం 5 పేపర్ ను ఫ్రీ ఫైనల్ పరిక్ష ను దిగ్విజయంగా నిర్వహించి యున్నాము. 50 సెంటర్స్ లో 3002 మంది . లెర్నర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఎంపీడీవో కార్యాలయం ఏవో ప్రసాద్, ఏపీఎం బాలరాజు, ఏపీవో శివ పాల్గొన్నారు.

# అనకాపల్లి లో ఘనంగా హోలీ వేడుకలు



**అనకాపల్లి, మార్చి 4 (మనసు లో మాట ):** అనకాపల్లి పట్టణంలో బుధవారం ఉదయం నుంచి హోలీ పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి విష్ణు సేవా సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకల్లో భాగంగా మహిళలు, పురుషులు రంగులు తుల్లుకుంటూ ఆనందంగా ఉత్సాహంగా గడిపారు. అలాగే దాండియా డాన్సు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. ఈ వేడుకల్లో అనకాపల్లి, గాజువాక, అచ్చుతాపురం, సబ్బవరం ప్రాంతాలలో నివాసముంటున్న మహిళలు, పురుషులు, పిల్లలు పెద్ద సంఖ్యలో ఇక్కడ నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా ఉల్లాసంగా రంగులు చల్లుకుంటూ గడిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు సేవా సంఘం అధ్యక్షులు భగవాన్ రామ్ చౌదరి, చావాల్ సింగ్, ఉమేష్ సింగ్, సెల్ సింగ్, కిసాన్ లాల్ చౌదరి, లక్ష్మణ్, మోదీ, విధింలాల్ చౌదరి, మోహన్లాల్ , పెద్ద సంఖ్యలో మహిళలు పిల్లలు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**- ఐ.సి.డి.ఎస్.పోస్టర్ల ను ఆవిష్కరించిన కలెక్టర్**

విజయనగరం (మనసులోమాట) జిల్లా ప్రతినిధి : మార్చి 04:: జిల్లాలోని ప్రతి మహిళకు భద్రత మరియు సాధికారత కల్పించడమే మన లక్ష్యం" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సాధికారత నేతృత్వంలో బుధవారం "మిషన్ శక్తి -- ఉమెన్స్ డే స్పెషల్ కార్యక్రమం" (మార్చి 2వ తేదీ నుండి 20వ తేదీ వరకు) పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ , జిల్లాలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు, పీడీ కార్యాలయ సిబ్బంది, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మరియు డీవీసీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో మహిళలు సాంకేతికతను వినియోగించుకుంటూనే, ఆన్లైన్ వేదికలపై పొంచి ఉన్న సైబర్ ముప్పుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా వేధింపులు, లోన్ యాప్ మోసాలు మరియు ఇతర ఆన్లైన్ ఆర్థిక నేరాల నుండి మహిళలు తమను తాము ఎలా రక్షించుకోవాలో ఈ పోస్టర్ల ద్వారా వివరించారు. సైబర్ నేరాలకు గురైన వారు భయపడకుండా వెంటనే 1930 హెల్ప్లైన్ నంబర్కు కాల్ చేయాలి లేదా సంబంధిత ఆన్లైన్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.

## అటవి చైతన్య ద్రావణం ప్రయోగ క్షేత్రం పరిశీలించిన అధికారులు



**హుకుంపేట మార్చి 4 మనసులో మాట..** మండలంలోని రంగశీల పంచాయతీ బోడిగాపుట్టు గ్రామంలో ఆర్వైఎస్సెస్, ఏపీసీఎన్ఎఫ్ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ భాస్కరరావు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతు టి. రాజబాబు నిర్వహిస్తున్న "అటవి చైతన్య ద్రావణం" ప్రయోగ క్షేత్రాన్ని పరిశీలించారు.అటవి ఆధారిత ఈ ద్రావణాన్ని వినియోగించడం వల్ల పంటల పెరుగుదల, నేల సారవంతతలో వచ్చిన మార్పులను అధికారులు తెలుసుకున్నారు. రైతు రాజబాబు తన అనుభవాలను వివరించి, పంటల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు సాగు ఖర్చులు తగ్గినట్లు తెలిపారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గడం ద్వారా సహజ పద్ధతుల్లో మెరుగైన దిగుబడులు సాధిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు రైతు చేస్తున్న వినూత్న ప్రయత్నాన్ని అభినందించారు. సహజ వ్యవసాయ విధానాల్లో అటవి ఆధారిత ద్రావణాల ప్రాముఖ్యతను వివరించారు. జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ భాస్కరరావు మాట్లాడుతూ, ఈ విధానాన్ని ఇతర రైతులు కూడా అనుసరించాలని సూచించారు. ప్రయోగ ఫలితాలను శాస్త్రీయంగా నమోదు చేసి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ఈ సందర్శనతో గ్రామ రైతుల్లో ఉత్సాహం పెరిగింది. ఇతర రైతులు కూడా ప్రయోగ క్షేత్రాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. సహజ వ్యవసాయం ద్వారా స్థిరమైన ఆదాయం సాధ్యమని అధికారులు పేర్కొన్నారు.

## రేషన్ డిలర్లు సమస్యలు పరిష్కరించండి..



కె కోటపాడు, (మనసులో మాట) మార్చి 4 :రేషన్ డిలర్లు సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న డిమాండ్ చేసారు. బుధవారం అయిన ఓప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడారు.ఒకప్పుడు రేషన్ డీలర్ అంటే సమాజంలో ఒక ప్రత్యేక మైన గుర్తింపు ఉండేదని.ఆర్థిక ఇబ్బందులు లేకుండా సొంత ఊరిలోనే ఉపాధిని పొందుతూ దర్జాగా జీవించే పరిస్థితులు ఉండేవని. ఒక గౌరవ ప్రదమైన సేవగాను భావించేవారని తెలిపారు. రేషన్ డీలర్లు బతుకులు ప్రస్తుతం చిన్న భిన్నమయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.జీరో ఆదాయంతో బతుకు జీవుడా అంటూ రేషన్ డీలర్ షిప్లను వదులు కోలేక మరో పని చేసు కోలేక బతుకు తున్నారని తెలిపారు. 10 ఏళ్ల క్రితం వరకు గౌరవ ప్రదంగా జీవించిన రేషన్ డీలర్లును ప్రభుత్వాలు ఒక దొంగలాగ ప్రజల్లో చూపించిందని తెలిపారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి పౌరసరఫరాల వ్యవస్థ ప్రక్షాళన పేరుతో డీలర్లు ఆదాయ మార్గాలను నియంత్రించి, వెట్టి చాకిరి చేయిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎండియు వ్యవస్థను రద్దు చేయడంతో గత వైభవం తిరిగి లభిస్తుందని రేషన్ డీలర్లంతా ఎంతో ఆశపడి సీఎం చంద్రబాబు చిత్ర పటానికి అభిషేకాలు కూడా చేశారని అయిన వారి ఆశలు అడి యాశలుగా మిగిలాయని తెలిపారు. ప్రత్యమ్నయంగా తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేలకు పైగా రేషన్ డీలర్ల బతుకులకు కనీస ఆదాయ మార్గాన్ని చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వ తీసు కోవాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## కూరగాయలకు మద్దతు ధర

**- ప్రకటించాలని కలెక్టర్ కు వినతి**



దేవరాపల్లి, మర్చి 4, (మనసులో మాట) : మండల కేంద్రం లోని హోల్సేల్ కూరగాయల మార్కెట్లో టమాటా ధరలు పతనమవడంతో రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి.వెంకన్న, రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన్ బాబు తెలిపారు. కూరగాయలకు మద్దతు ధర ప్రకటించి మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలనిబుధవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు వినతిపత్రం సమర్పించారు. హోల్సేల్ మార్కెట్లో దళారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను మోసం చేస్తున్నారని, ధర ఒక్కసారిగా తగ్గించేయడంతో రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆ ఫిర్యాదులో వారు పేర్కొన్నారు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు

గురువారం 5 మార్చి 2026




## సహజ వ్యవసాయానికి

# ప్రాధాన్యం

**- కలెక్టరేట్‌లో అవగాహన - శిక్షణా కార్యక్రమం నిర్వహణ**

**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**







**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ మీటింగ్ హాల్ (బొమ్మూరు)లో సహజ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం ద్వారా కలిగే ఆరోగ్య, పోషణ ప్రయోజనాలపై అవగాహన- శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు అనుబంధంగా పనిచేస్తున్న ఏపీసీఎన్ఎఫ్ రైతు సాధికార సంస్థ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షత వహించారు.

**రసాయన వ్యవసాయానికి దూరంగా-ఆరోగ్యకర జీవనానికి సహజ వ్యవసాయం..**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రసాయన వ్యవసాయం, పురుగు మందులు, యూరియా వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. సహజ వ్యవసాయం ద్వారా పండించిన ఆహారాన్ని వినియోగించడం వల్ల కుటుంబ ఆరోగ్యం కాపాడుకోవచ్చని, భవిష్యత్తు తరాలకు సురక్షితమైన జీవన విధానం అందించవచ్చని తెలిపారు. ఇంటి వద్ద స్థలం ఉన్న వారు హౌస్ గార్డెన్స్, టెర్రస్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవాలని, సహజ పద్ధతుల్లో పండించిన కూరగాయలు, పండ్లు, ధాన్యాలు శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందిస్తాయని అధికారుల ద్వారా వివరించారు.

**అంగన్‌వాడీ, పాఠశాలల ద్వారా సహజ ఉత్పత్తుల వినియోగం పెంపు..**

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఉత్పత్తులను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, పాఠశాల విద్యార్థులకు, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు అందిస్తే సమాజంలో ఆరోగ్య స్థితి మెరుగుపడుతుందని జిల్లా స్థాయి అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ప్రకృతి వ్యవసాయ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పీఎంఎఫ్ఎంఈ, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు.

**మహిళా సంఘాల పాత్ర కీలకం-ప్రణాళికల సమీక్షకు ఆదేశాలు..**

డీఆర్డీఏ పీడీ బీ నాగేష్ మాట్లాడుతూ మహిళా సంఘాలు కమిటీలుగా ఏర్పడి గ్రామ స్థాయిలో సేంద్రీయ వ్యవసాయ సాగును ప్రోత్సహించాలని, ఉత్పత్తుల వినియోగంపై ప్రతి సంఘ సభ్యురాలికి అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు తమ తమ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగాన్ని పెంపొందించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, వాటి అమలును ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని కోరారు. కార్యక్రమం సందర్భంగా రైతుల స్టాళ్లు ఏర్పాటు చేసి సహజ వ్యవసాయ ఉత్పత్తులు, ఆకుకూరలు, కూరగాయలు, అవసరమైన ఇన్‌పుట్స్ ప్రదర్శించారు. రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ సహజ వ్యవసాయం ద్వారా ఖర్చులు తగ్గి, వినియోగదారుల ఆదరణ పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీ నాగేష్, జిల్లా వ్యవసాయ అధికారి కే రాబర్ట్ పాల్, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ దుర్గేష్, జిల్లా ఉద్యానవన అధికారి ఎన్ మల్లికార్జున రావు, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు అధికారి బీ తాతా రావు, డీఆర్డీఏ ఏపీడీ సత్యం నాయుడు , సహాయ జిల్లా ప్రాజెక్టు అధికారి ఎస్ మహబూబ్ వాలి, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ కే అరుణ కుమారి, సెక్రటరీ డీ లక్ష్మి పార్వతి, ట్రెజరర్ ఎస్కే ఫాతిమా, డీఆర్డీఏ డీపీఎంలు, ఏపూఎలు, ఏపీ సీఎన్ఎఫ్ జేపీఈలు, ఎన్ఎఫ్ఏలు, మండల సమాఖ్య అధ్యక్షులు, హెల్త్ సబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నాగాంజలి తండ్రికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి

# ఆర్థిక సహాయం అందజేత

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** బొల్లినేని ఆసుపత్రిలో ఫార్మశీ ఇంటర్న్‌గా చేస్తూ ఆత్మహత్య చేసుకున్న నాగాంజలి (అంజలి) అనే విద్యార్థిని ఘటన తెలిసిందే. అయితే ఆ సంఘటన జరిగిన సమయంలో ఆమె కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఆ మేరకు బుధవారం పోస్టల్ కాలనీలోని జనసేన పార్టీ రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ ఇంటి వద్ద ఆయనతో కలసి నాగాంజలి తండ్రికి 2 లక్షల రూపాయలు నగదు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తాము అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, నాగాంజలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

**అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు, మార్చి , 4 (మనసులో మాట)..** అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో నిర్దేశించిన నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు నగరంలో మూడో డివిజన్ నవాబుపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు జరుగుతున్న అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 97 వేల 200 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి అనుగుణంగా బుధవారం ఏలూరు జిల్లా వ్యాప్తంగా 9,270 సెంటర్లలో అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షలకు హాజరైన అభ్యాసకులు ఈనెల 15వ తేదీన నిర్వహించే ఫైనల్ పరీక్షలకు అర్హత సాధించాలన్నారు. ఫైనల్ పరీక్షలలో కూడా ఉతీర్ణులు అయ్యేలా ఉత్తమ విద్యా బోధనా చేయాలని, అక్షర ఆంధ్ర కార్యక్రమం ఏలూరు జిల్లాలో పూర్తిస్థాయిలో విజయవంతమయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



## గ్రామాల్లో మౌలిక సదుపాయాలు నిధులు మంజూరు గురించి

# అసెంబ్లీలో యనమల దివ్య

**కోటనందూరు( మనసులో మాట )మార్చి 4..** పల్లె ప్రగతిపై ప్రభుత్వ విఫ్ యనమల దివ్య పట్టుబిగిస్తున్నారు.తుని నియోజకవర్గంలో తిష్ట వేసిన ప్రధాన సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న ఎమ్మెల్యే అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు.ఇవాళ అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే యనమల దివ్య గ్రామీణ ప్రాంతాల్లో బలహీనవర్గాల లేఅవుట్ స్థలాల్లో రోడ్లు డ్రైనేజీలు, విద్యుత్,త్రాగునీరు వంటి మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కోటనందూరు మండలంఅల్లిపూడి,బిళ్ళనందూరు, బొద్దవరం,అప్పలరాజు పేట, తుని మండలం వెలమ కొత్తూరు,హంసవరం, ఎస్.అన్నవరం, తొండంగి మండలం దానవాయిపేట, పైడికొండ,ఏ.కొత్తపల్లి, తొండంగి తదితర గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనపై అసెంబ్లీలో ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు.

# బలవంతపు భూసేకరణ అన్యాయం..

**- నేవీ ఆయుధ డిపో నిర్మాణానికి మా భూములు ఇవ్వలేం.. నిర్మాణ ప్రతిపాదన విరమించుకోవాలి**

**- బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా త్వరలో రిలే దీక్షలు.. - బాధిత రైతులు ప్రజల సదస్సు తీర్మానం**



**ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం (బోడిగూడెం ) మార్చి 4(మనసులో మాట)..** బలవంతపు భూసేకరణ అన్యాయమని,నేవీ ఆయుధ డిపోకు మా భూములు ఇవ్వలేమని, ఆయుధ డిపో నిర్మాణ ప్రతిపాదన విరమించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బోడిగూడెంలో జరిగిన రైతు సదస్సు డిమాండ్ చేసింది.

బుధవారం బోడిగూడెంలోని రామాలయం వద్ద నేవీ ఆయుధ డిపోకు బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా జరిగిన సదస్సుకు పోరాట కమిటీ నాయకులు సంసాని కిషోర్ అధ్యక్షత వహించారు. బలవంతపు భూసేకరణ పై త్వరలో రిలే దీక్షలు చేపట్టాలని సదస్సు తీర్మానించింది.

ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు.

పచ్చని పంట భూములు ధ్వంసం చేస్తే ఇక్కడ రైతులు, ప్రజల జీవితాలు నాశనం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు వాస్తవాలు మాట్లాడాలని కోరారు. నేవీ ఆయుధ డిపో పేరుతో ఇచ్చిన ప్రాజెక్టు రిపోర్ట్ లో వాస్తవ విషయాలు ఉన్నాయని చెప్పారు. ఈ డిపో నిర్మాణం జరిగితే ఆ పరిధిలో కొత్తగా నిర్మాణాలు చేయడానికి ఉన్నదని, ప్రజలకు పెద్దగా ఉపాధి వచ్చే పరిస్థితి కూడా లేదని, ఆయుధ డిపో చుట్టూ ఉన్న భూములు విలువ పడిపోతుందని చెప్పారు. అబద్ధాలు, అవాస్తవాలతో రైతులను, ప్రజలను మోసం చేయడం తగదన్నారు. ఈ ప్రాంతంలో భూములను బాగు చేసుకుని ఉద్యాన,వ్యాపార,ఆహార పంటలను రైతాంగం పండిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా నీటిపారుదల సౌకర్యం ఉన్న ఈ భూములు నాశనం చేయడం అన్యాయమని విమర్శించారు. ఆయుధ డిపో నిర్మాణ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. పంటలు పండని ప్రాంతాలలో నిర్మాణం చేయాలని కోరారు. బలవంతపు భూసేకరణ పై రైతులు చేపట్టే దీక్షలకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని తెలియజేశారు. పోరాడుతున్న రైతాంగానికి అండగా ఉంటామని చెప్పారు.

## కల్తీ పాల ఘటనలో

# మరొకరు మృతి

**- ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** రాజమహేంద్రవరం 'కల్తీ పాల' ఘటన నేపథ్యంలో బుధవారం మరొకరు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య 8కి చేరింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్ సూర్యకుమారి (62) బుధవారం మరణించినట్టు తెలిపారు. ప్రస్తుతం 12 మంది వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. రోగుల ఆరోగ్య పరిస్థితి నిరంతరం పర్యవేక్షణలో ఉండగా, అవసరమైన అన్ని వైద్య చర్యలు కొనసాగుతున్నాయని డీఎంహెచ్ఓ తెలిపారు. నగరంలోని కిమ్స్ ఆసుపత్రిలో 5గురు, డెల్టా ఆసుపత్రిలో ముగ్గురు, రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆసుపత్రిలో ముగ్గురు, రవి చైతన్య ఆసుపత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నారని చెప్పారు. రోగులకు సంబంధిత నిపుణుల వైద్యుల పర్యవేక్షణలో సముచిత వైద్య చికిత్స అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డీఎంహెచ్ఓ కే వెంకటేశ్వరరావు తెలిపారు.

## ఒడిశాలో వీల్‌చైర్ క్రికెట్‌లో

# ఏపీకి ద్వితీయ స్థానం

**తూర్పు గోదావరి క్రీడాకారుల ప్రతిభకు కలెక్టర్ అభినందనలు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** దివ్యాంగ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమీర్ దివ్య సాహిత్య ట్రస్టు నిర్వహణలో ఒడిశా రాష్ట్రంలో ఫిబ్రవరి 21 నుండి 23 వరకు జరిగిన వీల్‌చైర్ క్రికెట్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఈ జట్టులో మొత్తం 8 మంది క్రీడాకారులు తూర్పు గోదావరి జిల్లాకు చెందినవారు కావడం విశేషం. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి క్రీడాకారులను అభినందించారు. దివ్యాంగ క్రీడాకారులు ప్రతిభతో రాష్ట్రానికి కీర్తి తీసుకువచ్చారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిపాలన తరఫున అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీఓ) శేషగిరి, యోగా కోచ్ నాగేంద్ర, ఫుట్‌బాల్ కోచ్ నాగరాజు, చెస్ కోచ్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు'లో పర్యటించనున్న జాతీయ అనుసూచిత జాతుల కమిషన్ చైర్మన్

**- ఈ నెల 7, 8 తేదీలలో..**

**- వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ కీర్తి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మార్చి 7, 8 తేదీల్లో జాతీయ అనుసూచిత జాతుల కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా జిల్లాలో పర్యటించనున్నారు. జాతీయ షెడ్యూల్ జాతుల కమిషన్ చైర్మన్, కేంద్ర కేబినెట్ మంత్రి హోదా కలిగిన కిషోర్ మక్వానా ఈ నెల 7, 8 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 7న జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సెక్రటరీ గుడే శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ జీ సునీల్ కుమార్ బాబు, చైర్మన్ సహాయ సిబ్బంది పీఎస్ నితీష్ కుమార్, సీహెచ్ నవీన్ కుమార్ తదితర అధికారులు పాల్గొంటారు.

జిల్లాలో షెడ్యూల్ కులాల సంక్షేమం, అమలులో ఉన్న పథకాలు, సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహిస్తారు. స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో మార్చి 7 వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటల నుంచి ఈ సమావేశం ప్రారంభం కానున్నదని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎస్కే జియజుద్దీన్ తెలిపారు.

## మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై

# రవాణా కార్మికులకు అవగాహన

**- జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్**







**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్సీఓఆర్డీ) కార్యకలాపాలలో భాగంగా బుధవారం రాజమహేంద్రవరం నగరంలోని పలు ప్రాంతాలలో రవాణా కార్మికులకు మాదక ద్రవ్యాల నివారణ, రహదారి భద్రత, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచారం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) పరిధిలోని శ్రీ గణపతి ఆటో అండ్ అంబులెన్స్ యజమానులు, కార్మికుల సంఘం.. ఆనం కళా కేంద్రం సమీపంలోని శ్రీ శివ గణేష్ కార్ టాక్సీ స్టాండ్, రైల్వే స్టేషన్ ఆటో – టాక్సీ స్టాండ్ యూనియన్, అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటో వర్కర్స్ యూనియన్‌లలో నిర్వహించారు. రవాణా రంగంలో పనిచేసే డ్రైవర్లు ప్రజల ప్రాణాలకు బాధ్యత వహించే స్థితిలో ఉంటారని, కాబట్టి మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి తీవ్రమైన ప్రమాదం కలిగిస్తుందని అధికారులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు కుటుంబాలకు, సమాజానికి, దేశానికి అపార నష్టాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. మోటార్ వెహికల్స్ చట్టం 1988 లోని సెక్షన్ 185 ప్రకారం మద్యం సేవించి వాహనం నడిపితే విధించే శిక్షలు, జరిమానాలు, లైసెన్స్ రద్దు వంటి చట్టపరమైన చర్యలపై ఆర్ సురేష్ వివరించారు. చట్ట ప్రజారం మాదకద్రవ్యాల కలిగి ఉండటం, రవాణా చేయడం, పంపిణీ చేయడం వంటి నేరాలకు కఠినమైన శిక్షలు, భారీ జరిమానాలు విధించబడతాయని తెలియజేశారు. చట్టాల కఠినత్వం ద్వారా యువతను రక్షించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న రవాణా కార్మికులకు మాదక ద్రవ్యాలు లేని ఆరోగ్యకర జీవనశైలిని అవలంభించాల్సిన అవసరాన్ని, కుటుంబ బాధ్యతలను గుర్తుంచుకుని సురక్షిత డ్రైవింగ్ అలవాటు చేసుకోవాల్సిన ప్రాముఖ్యతను వివరించారు. మాదక ద్రవ్యాల వల్ల ఆరోగ్య సమస్యలు, ఆర్థిక నష్టం, కుటుంబ విభేదాలు, రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా మాత్రమే ఈ సామాజిక సమస్యను తగ్గించవచ్చన్నారు. రవాణా కార్మికులు సమాజానికి ఆదర్శంగా నిలిచి, సురక్షితమైన, బాధ్యతా యుతమైన రహదారి వినియోగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

## కాకినాడ పశుసంవర్ధక శాఖ పాలిక్లినిక్ డిప్యూటీ డైరెక్టర్ గా వి.శ్రీధర్




**కాకినాడ (మనసులో మాట) మార్చి 4..** కాకినాడ జిల్లా పశు సంవర్ధక శాఖ ఇన్చార్జి జేడీ (ఎఫ్ఏసీ) గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో ఆయన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## పెద్దాపురం ఆర్డీవో గా ట్రైనీ కలెక్టర్??

**పెద్దాపురం (మనసులో మాట) మార్చి4;** పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారిగా ట్రైనీ కలెక్టర్ మనీషాను ప్రభుత్వం నియమించినట్లుగా ప్రచారం సాగుతోంది. సామర్లకోట మండలం వేట్లపాలెం లో ఇటీవల సంభవించిన బాణాసంచా పరిశ్రమ ప్రమాద ఘటనలో ప్రస్తుతం ఆర్డీవో గా పని చేస్తున్న శ్రీ రమణిని సస్పెండ్ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు కాకినాడలో ప్రకటించారు. కానీ అధికారికంగా ఇంతవరకు ఉత్తర్వులు వెలువడ లేదు. కానీ ఇంతలోనే ఆర్డీవో శ్రీ రమణి స్థానంలో ట్రైనీ కలెక్టర్ మనీషాను నియమించినట్లుగా ప్రచారం సాగుతోంది. పెద్దాపురం ఆర్డీవో కార్యాలయ అధికారుల బృందాన్ని ఈ విషయమై వివరణ కోరగా ఇంతవరకు ఎటువంటి ఉత్తర్వులు ఆదేశాలు కూడా రాలేదన్నారు. ప్రస్తుత ఆర్డీవో శ్రీరమణి సస్పెన్షన్, కొత్త ఆర్డిఓ గా ట్రైనింగ్ కలెక్టర్ మనీషా నియామకం పై పూర్తి సమాచారం ఇంకా రావలసి ఉంది.

## ఎస్ పైడిపాల లో మెగా వైద్య శిబిరం



**రౌతులపూడి, (మనసులో మాట) మర్చి 04:** మండలంలోని ఎస్ పైడిపాల గ్రామంలో మండల తెలుగుదేశం నాయకుడు ఈగల సత్తిబాబు యూత్ ఆధ్వర్యంలో పాండురంగ మెగా వైద్యశాల సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యుడు వరహాలు మాట్లాడుతూ ఈరోజు ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి సుమారు 250 పైగా ప్రజలు విచ్చేసారని గిరిజన గ్రామాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారని వరహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## నేను క్షేమం - బెహరైన్ నుండి సఖినేటిపల్లి వాసి



**రాజోలు మార్చి 04 మనసులోమాట:** బెహరైన్ దేశానికి పర్యటనకు వెళ్లి యుద్ధం కారణంగా చిక్కుకున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లికి చెందిన నల్లి స్టీఫెన్ బాబ్జి నేను క్షేమంగా ఉన్నానంటూ సోషల్ మీడియా ద్వారా బుధవారం సమాచారం అందించారు. తన సోషల్ మీడియా ఫేస్బుక్ ఖాతా ద్వారా వీడియోస్ సందేశం అందించడంతో స్థానికంగా ఉన్న వారి కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకొన్నారు. బెహరైన్లో ఉన్నటువంటి జిటీసీఎం వారు ఏర్పాటుచేసిన క్రిస్టియన్ కాన్ఫరెన్స్ కు తనతోపాటు పలువురు హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. యుద్ధం ప్రారంభమయ్యే నాటికి తాము బెహరైన్ లోని ఆల్ - ఘర్బి అనే ప్రాంతంలో ఉన్నామని ఆ ప్రాంతంపై ఇరాన్ చెప్పను దాడులు చేయడంతో, తనతోపాటు ఉన్నటువంటి సుమారు 70 మందిని అక్కడి నుండి రెసిడెన్షియల్ జోన్ అయినటువంటి ఆల్ - హాజర్ అనే ప్రాంతానికి సురక్షితంగా హోటల్లోకి చేర్చారని తెలిపారు. అయితే బెహరన్ అధికారులు, ఇక్కడ ఉన్నటువంటి సుమారు 15 తెలుగు సంఘాల వారు తమకని సౌకర్యాలు కల్పించారని ఆయన పేర్కొన్నారు. బెహరన్ ఎయిర్పోర్ట్ యుద్ధం కారణంగా బంద్ కావడంతో, బెహరన్ అధికారులు తమను సౌదీ అరేబియా గుండా ఇండియాకు పంపించే ఏర్పాట్లు చూస్తున్నారని ఆయన తెలిపారు. అన్ని అనుకూలిస్తే త్వరలోనే క్షేమంగా ఇంటికి చేరుతామని ఆశ భావం ఆయన వ్యక్తం చేశారు.

# జిల్లాలో రెవెన్యూ సేవలు వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం(మనసులోమాట) మార్చి 4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రెవెన్యూ సేవలను వేగవంతం చేసి ప్రజలకు సులభంగా అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన పలు కార్య క్రమాల సమర్థవంతం గా అమలు చేసి ఆయా అంశాలలో ఆశించిన పురోగతిని చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్ భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మిలు రెవెన్యూ క్లినిక్ భూముల బదలా యిశీపు పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పులు సవరణ, రీ సర్వే 2.0 కుల విచారణ డిజిటల్ రెవెన్యూ రిజిస్టరీ అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పీ జీ ఆర్ ఎస్ రెవెన్యూ క్లినిక్లు ద్వారా భూ సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గ్రామ/వార్డు స్థాయిలో నిర్వహి స్తున్న ఈ క్లినిక్లలో భూ వివాదాలు, రికార్డు లోపాలు, హక్కుల బదిలీలు వంటి అంశాలపై అధికారుల సమక్షంలోనే పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు..మ్యూటేషన్లు భూ హక్కుల బదిలీ నమోదు విషయంలో, దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులోగా ఆమోదాలు పూర్తిచేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా సిబ్బంది అంకిత భావం జవాబుదారీతనం తో పాటుపడాలన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకా లలో తప్పుల సవరణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి. పేర్లు, సర్వే నంబర్లు, విస్తీర్ణం వంటి వివరాల్లో ఉన్న పొరపాట్లను సరిచేసి రైతులకు ఖచ్చితమైన రికా ర్డులు అందించేందుకు పటిష్టమైన చర్యలను కొనసాగించాలన్నారు.

జీరో ఖాతాలు సంబంధిత సమస్యలను పరిష్కరించేం దుకు క్షేత్ర స్థాయిలో పరిశీ లనలు చేస్తూ నిజమైన సాగుదారులకు న్యాయం జరిగేలా సమగ్ర పరిశీలన అనంతరం సవరణలు చేయాలన్నారు.రీ-సర్వే మూడోదశ పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టి గ్రౌండ్ వాల్యుయేషన్ నోటిఫికేషన్ జారీ డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్ జనరేట్, ఫైనల్ ఆర్వార్ జనరేషన్ ఈ కేవైసీ ప్రక్రియలు పూర్తిచేసి ఖచ్చితమైన డేటాతో వాస్తవంగా క్షేత్రస్థాయిలో, రికార్డులలో ఒకే విధమైన విస్తీర్ణాలు ఉండే విధంగా చర్యలు గైకొనాలన్నారు భూసరిహద్దుల స్పష్టత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా ఖచ్చితమైన మ్యాపింగ్ చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియను భూ యజమా నుల సమక్షంలోనే చేయాలని సూచించారు అందుకు ప్రజల సహకారం ఈ కార్యక్రమానికి అత్యంత కీలకమన్నారు., కుల విచారణ అంశాలలో పారదర్శకత, న్యాయం పాటిస్తూ, అర్హులైన వారికి సమయానికి ధృవపత్రాలు జారీ చేస్తూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను సకాలంలో విద్యా ఉద్యోగ అవకాశాలలో అమలు జరిగేలా చర్యలు తీసుకో వాలన్నారు డిజిటల్ రెవెన్యూ రిజిస్టరీ అమ లుతో భూ రికార్డులు పూర్తిగా డిజిటలైజ్ చేయడం మూలంగా ఎప్పుడైనా, ఎక్కడి నుండై నా రికార్డులను సులభంగా పరిశీలించే అవకాశం కలుగుతుందన్నారు భవిష్యత్తులో భూ లావాదేవీలు మరింత పారదర్శకంగా జరిగేలా ఈ ప్రక్రియ దోహదపడుతుంద న్నారు.జిల్లాలో రెవెన్యూ పరిపాలనను ప్రజాకేంద్రీకృ తంగా మార్చేందుకు రెవిన్యూ సిబ్బంది పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, సర్వే ఏడి కే ప్రభాకర్ ఇన్చార్జి ఆర్డీవో జీ మమ్మీ కలెక్టరేట్ సిబ్బంది సుబ్బరాజు చినబాబు తదితరులు పాల్గొ న్నారు.

### శ్రామిక భావన నిర్మించి కార్మికులకు అప్పగించకుంటే

# హైకోర్టును ఆశ్రయిస్తాం

**-శ్రామిక భవనం వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ మార్చి 20 న అర్ధ నగ్న ప్రదర్శన**

**-ఘనంగా గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4 :** నిర్మాణంలో ఉన్న శ్రామిక భవనాన్ని వెంటనే పూర్తి చేసి శ్రామికులకు అప్పగించకుంటే హైకోర్టును ఆశ్రయిస్తామని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ హెచ్చరించారు. బుధవారం రాజమహేంద్రవరం క్వారీ మార్కెట్ సెంటర్ లో ఉన్న శ్రామిక భవనం వద్ద గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా ఎన్నికైన బొజ్జ రామకృష్ణ కు, కార్యదర్శిగా ఎన్నికైన శ్రీనివాస్ లకు శుభాకాంక్షలు తెలిపారు. తన హయాంలో శ్రామిక భవనం నిర్మాణానికి 1800 గజాల స్థలానికి కేటాయించి, భవన నిర్మాణానికి రూ. కోటి రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికయి 2 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ శ్రామిక భవనం నిర్మాణం చేయకపోగా శ్రామికులపై నిందలు వేస్తోందని విమర్శించారు. ఈ భవనం నిర్మాణం యోగ్యం కాదని అంటున్నారని, తాను ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నా.. భవనానికి అనుకునే అన్నా కాంటీన్ ఉందని, దానికి స్లాబ్ వేశారని, శ్రామిక భవనానికి కూడా స్లాబ్ వేయవచ్చు కదా అని ప్రశ్నించారు. శ్రామిక భవనం నిర్మాణానికి జీ ప్లస్ టూ నిర్మించుకునేందుకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పర్మిషన్ ఇచ్చారని తెలిపారు. బిల్డింగ్ కట్టడానికి పనికి రానప్పుడు పర్మిషన్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. అనుమతించిన అధికారులపై కేసులు నమోదు చేసి, ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండు చేశారు. శ్రామికుల పొట్టకొట్టడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. శ్రామిక భవనం నిర్మాణానికి 2 సంవత్సరాల కాలం ఎందుకు పట్టిందని, ఎవడబ్బ సొమ్ముతో భవనం నిర్మాణం చేస్తున్నారని ప్రశ్నించారు. శ్రామిక భవనం నిర్మాణంలో జాప్యం జరగటం వల్ల శ్రామికులు నడి రోడ్డు మీద నిలబడవలసి వస్తోందన్నారు. శ్రామిక భవనం వెంటనే నిర్మించకపోతే హై కోర్టును ఆశ్రయిస్తామని భరత్ హెచ్చరించారు. గోదావరి ఎలక్ట్రికల్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గోదావరి ఎలక్ట్రికల్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ 2026 నుంచి 2028 వరకు నూతన కార్యవర్గం పనిచేస్తుందని తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేసేందుకు మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రావడం ఆనందదాయకమని అన్నారు. శ్రామిక భవనం వెంటనే నిర్మించాలని డిమాండు చేశారు. శ్రామికులకు ఈఎస్ఐ ప్రతిపాదన చేసిన ఏకైక సంస్థ గోదావరి ఎలక్ట్రికల్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రామికులకు 4 వరాలు ప్రకటించారని, అయితే అవి మార్చి 1వ తేదీ నుంచి ఆ పథకాల ప్రారంభిస్తామని చెప్పడం దారుణమని అన్నారు. గతంలో మృతి చెందిన శ్రామికులు, వివాహం చేసుకున్న వారు, ప్రమాదాలలో గాయపడిన శ్రామికులు బీమా సౌకర్యం కోల్పోతారని అన్నారు. రాష్ట్రంలో శ్రామికులకు సంబంధించిన 46 లక్షల క్లైములు పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని, అయితే సంక్షేమ బోర్డు చైర్మన్, డైరెక్టర్లను ఇంకా నియమించలేదని వివరించారు. రాజమహేంద్రవరంలో శ్రామిక భవనం నిర్మాణంలో జాప్యం జరగటం వల్ల కార్మికులు నడి రోడ్డు మీద నిలబడవలసి వస్తోందని అన్నారు. కార్మికుల పట్ల పక్షపాతం వీడి శ్రామిక భవనం జి ప్లస్ టు ను వెంటనే నిర్మించి శ్రామికులకు అప్పగించాలని డిమాండు చేశారు. శ్రామిక భవన్ వెంటనే నిర్మించుకుంటే మార్చి 20వ తేదీ నుంచి శ్రామిక భవనం వద్ద అన్ని కార్మిక సంఘాలతో కలిసి అర్ధనగ్న నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే ఆటోమేటిక్ ఫైన్




**కాకినాడ (మనసులో మాట) మార్చి 4 ..** కాకినాడలో ట్రాఫిక్ సిగ్నల్స్ జంక్షన్ నందు ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం వాహనదారులకు అవగాహన కల్పించారు.కాకినాడ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ద్వారా, ట్రాఫిక్ నియమ, నిబంధనలను ఉల్లంగించిన వాహనదారులకి ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా, ఈ ఛలాన్ ఫైన్స్ వేయు బడతాయని, ఫైన్స్ వేసిన వివరములను వాహనదారులకి సెల్ ఫోన్ నకు టెక్ట్స్ మెసేజ్ రూపంలో వస్తాయని కావున కచ్చితంగా ఈ క్రింది ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని వాహనదారులు అవగాహన కల్పించడం జరిగింది.మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,రెడ్ సిగ్నల్ పడినప్పుడు వాహనదారులు తప్పనిసరిగా స్టాఫ్ లైన్ వెనుక ఆపవలెనని,ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని,రాష్ అండ్ నెగ్లిజెన్స్ గా డ్రైవ్ చేయరాదని, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని,సెల్ ఫోన్లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా అందరు పాటించాలని మోటార్ వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్,ట్రాఫిక్ రిజర్వ్ ఎస్సై సత్యనారాయణ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు




## పెద్దాపురం ఆర్టీవో గా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్

**పెద్దాపురం (మనసులు మాట) మార్చి 5;** పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ అధికారిగా శ్రీధర్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎస్ఎస్ మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఆర్డీవో గా పని చేస్తున్న శ్రీ రమణిని ముఖ్యమంత్రి చంద్రబాబు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం పాఠకులకు విధితమే. పశుసంవర్ధక శాఖ పోలీస్ క్లినిక్ డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేస్తున్న వి. శ్రీధర్ ను జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ మోహన్ మోహన్ ఆర్డిఓ గా నియమించారు. బుధవారం సాయంత్రం శ్రీధర్ పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డిఓ గా బాధ్యతలు చేపట్టారు. సామర్లకోట మండలం వేట్లపాలెం బాణాసంచా పరిశ్రమ ప్రమాదంలో 26 మంది మృతి చెందారు. అధికారుల తనిఖీల వైఫల్య ఫలితంగా ప్రమాదం సంభవించినట్లు ప్రాథమికంగా లభించిన నివేదిక ప్రకారం ఆర్డిఓ శ్రీ రమణిని సస్పెండ్ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతలు చేపట్టే ముందు శ్రీధర్ కాకినాడలో జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## బాలికలకు స్వీయ రక్షణ పై శిక్షణ




**కాకినాడ (మనసులో మాట) మార్చి 4..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహణ పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ లో చేపట్టారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అర్బన్ పాఠశాలాలు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులలో అవగాహన పెంపొందించి, తమను తాము రక్షించుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ప్రమాద పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, స్వీయ రక్షణకు అవసరమైన ప్రాథమిక పద్ధతులు, అప్రమత్తత, భద్రతా చర్యలపై ప్రాక్టికల్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. అదనంగా మహిళల భద్రత కోసం పోలీసు శాఖ అందిస్తున్న సేవలు, అత్యవసర పరిస్థితుల్లో డయల్ చేయవలసిన 112, శక్తి టీమ్స్ సహాయం, మరియు మహిళల రక్షణకు సంబంధించి శక్తి యాప్ మరియు చట్టాల గురించి కూడా విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ సిఐ రవి కుమార్,ఎస్సై అనూష మరియు సిబ్బంది, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

### ఇంటి పన్ను చెల్లించాలని

## జీఎంఆర్ సంస్థను కోరిన ఎంపీడీఓ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం వేమగిరి జీఎంఆర్ సంస్థ గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్నును చెల్లించాలని ఎంపీడీవో కే రమేష్ కోరారు. బుధవారం ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓ ఎన్ శ్రీనివాస్, కార్యదర్శులు రూప్ చంద్, ఏ శ్రీనివాసరావులు జీఎంఆర్ సంస్థ ప్రతినిధులను కలిశారు. ప్రభుత్వం నుంచి ఒత్తిడి వస్తున్నందున ఇంటి పన్నులు చెల్లించాలని కోరారు. మొత్తం ఆ సంస్థ కోటి 47 లక్షల 72 వేల 197 రూపాయలు చెల్లించాల్సి ఉంది. దీంతో వేమగిరి గ్రామ పంచాయతీ పన్నుల వసూళ్లలో మండలంలో చాలా వెనకబడి ఉందని అధికారులు వత్తిడి తీసుకొస్తున్నారు.

### పిఠాపురం చేనేత

## పైలట్ ప్రాజెక్టుపై ముందడుగు

### - కలెక్టర్ సానుకూల స్పందన



పిఠాపురం (మనసులో మాట) మార్చి 4 : పిఠాపురం నియోజకవర్గ చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిపాదించిన సుమారు 15 కోట్ల రూపాయల పైలట్ ప్రాజెక్ట్ పనులు వేగవంతం కానున్నాయి. పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ బుధవారం జిల్లా కలెక్టర్ ని కలిశారు. గతంలో కేంద్ర చేనేత శాఖ అధికారులు నియోజకవర్గంలోని పలు గ్రామాలను సందర్శించి ఇచ్చిన నివేదిక ఆధారంగా, జిల్లా చేనేత అధికారులతో కలిసి ప్రాజెక్టు అమలుపై కలెక్టర్‌తో చర్చించారు. ప్రాజెక్టు రూపకల్పనలో సూచించిన అంశాలకు కలెక్టర్ గారు ఆమోదం తెలిపారని జయకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ అధికారులు, జనసేన పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గరికిపాటి నోట అపస్వరాలు!

- హిందువుల మనోభావాలను గాయపరుస్తున్నారు.. - పూజ్యులు..అపకీర్తిని మూటగట్టుకోవద్దు
- ఆంధ్రప్రదేశ్ పేరు మార్పు పై గరికిపాటి నరసింహారావు మాటలు అర్ధరహితం..
- ఆంధ్రప్రదేశ్ పేరులో ప్రదేశ్ ను తొలగించి ఆంధ్ర రాష్ట్రంగా మార్చాల్సిందే
- తెలుగు రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ హిందీ పదంతో ఆంధ్రులను అవమానించటం తగదు
- ఎన్టీఆర్ తెలుగునాడు గా ప్రకటించాలనుకున్న పేరును ఎన్టీఆరే ఉప సంహరించుకున్నారు..
- మీడియా సమావేశంలో ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** పండిత లోకం ఖ్యాతిని పెంచేలా ఉండాలే కానీ.. దిగజార్చుకునేలా ఉండరాదని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ సూచించారు. గరికిపాటి నరసింహారావు వారికి వేదం పైన, రామాయణ, ఇతిహాసాల పట్ల ఎంతో పట్టు గల పండితుడిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించారన్నారు. అయితే ఈ మధ్య కాలంలో గరికిపాటికి అస్సలు సంబంధం లేని వాటిపై కొన్ని వ్యాఖ్యానాలు చేస్తూ ఆపకీర్తికి గురవుతున్నారన్నారు. హిందూ ధర్మం పవిత్రత కోసం, ఆ ధర్మం యొక్క శక్తి సామర్థ్యాల కోసం ఎంతగానో జ్ఞానోదయం గల గరికిపాటి ఈ మధ్య పురాణ పురుషులను, దేవ దేవతలను ఏకవచనంతో సంభోదిస్తూ తన అహాన్ని, తన అహంకార ఉపన్యాసాలను బోధిస్తున్నారని మేడా ఆవేదన వ్యక్తం చేశారు. గరికిపాటి ప్రసంగాలు హిందూ మనోభావాలను గాయ పరుస్తున్నట్టుగా వుంటున్నాయన్నారు. అప్పుడప్పుడు ఒక రాజకీయ పార్టీ ఆధ్యాత్మిక విభాగం ప్రతినిధిగా ఉపన్యాసాలు గుప్పిస్తూ ఆ ముసుగులో రాజకీయ ప్రసంగాలు చేస్తున్నారనేది మేడా ఆవేదన. పీఠాధిపతులు, మత ఉద్బోధకులు సామాజిక చైతన్యాన్ని, హిందూ ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పేవిగా ఉండాలే కానీ... ఉన్మాదాన్ని ప్రేరేపించే విధంగా ఉండ కూడదని ఆయన హితవు పలికారు. పండిత బిరుదాంకితుడైన గరికిపాటికి ఆంధ్ర ప్రాశ్చత్యం కోసం, చరిత్ర మూలాలు కోసం, పౌరాణిక పవిత్రత, పోరాటాల కోసం తెలియవంటారా..తెలిసే ఆంధ్రప్రదేశ్ పేరును తెలుగునాడుగా ప్రకటించమని గరికిపాటి దుందుడుకు ప్రకటన చేస్తున్నారా?..అని మేడా ప్రశ్నించారు. తమిళనాడు రాష్ట్రం పేరును, ఈ మధ్య కేరళం పేరును మార్చుకున్నారని, అందుకని కొంత మంది మేధావులుగా పేర్కొంటున్న వారు ఆంధ్రప్రదేశ్ పేరును కూడా తెలంగానాడంగా మార్చుకోవాలని గరికిపాటి తదితర మేధావులు ఎక్కువగా అనవసరమైన వ్యాఖ్యానాలు చేస్తున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్ర, గొప్పతనం, ఆ పేరులో గల శక్తి తెలియక అసందర్భ మాటలతో గరికిపాటి వంటి మేధావులు, వారి అనుంగ సేనలతో ఆంధ్రరాష్ట్ర ప్రతిష్ఠ దిగజారే ప్రమాదం వుందని మేడా శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్ర అనే నామం రామాయణ, మహాభారత కాలానికి ముందు నుండి ఆచరణలో వుందని గరికిపాటి గ్రహించాలన్నారు. ఆదికవి నన్నయ ఆంధ్ర మహాభారతం గాను, ఆధునిక కవిత్వాన్ని అచ్చు వేయించిన బమ్మెర పోతన వంటి మహనీయులు ఆంధ్ర మహాభారతం, శ్రీ మద్ ఆంధ్ర భాగవతం గానే పురాణ కాల నిజాలను వ్రాశారని గరికిపాటి గుర్తించాలన్నారు. 12 వ శతబ్దానికి ముందు తెలుగు అనే పద ఉచ్ఛారణ లేదని, పురాతన గ్రంథాల్లో సైతం ఆంధ్ర పద ఉచ్ఛారణ వుందని తెలుసుకోవాలన్నారు. భాష (తెలుగు), జాతి , ప్రదేశం , సంస్కృతి కలిసిన సమైక్యతకు వారధిగా ఆంధ్ర పద ఉచ్ఛారణ దైవ సంకల్పంతో ఆవిర్భవించిన పదమే 'ఆంధ్ర' అని గరికిపాటి వంటి మేధావులు ఆలోచింప చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రతిష్ఠకు వెన్నుదన్నుగా నిలవాలని ఆయన హితబోధ చేశారు.

ఆంధ్ర పద ఉచ్ఛారణకు పురాణ కాల చరిత్రతో పాటుగా ఉద్యమ చరిత్ర కూడా వుందని, నిజాం కాలంలో జరిగిన అనేక పోరాటాల పోరు బాటల్లో ఆంధ్ర అనే పదం లేకుండా ఉద్యమాలే లేవన్నారు. ఆ కోణంలోనే ఆనాడు

"ఆంధ్ర మహాసభ" ఆవిర్భవించిందని గుర్తు చేశారు. ఆంధ్ర పదాన్ని తొలగించమని నిజాం పాలనలో ఎన్ని ఒత్తిడిలు, వేధింపులు వచ్చినా ఆంధ్ర పదాన్ని తొలగించలేదనేది జగమెరిగిన సత్యమని మేడా అన్నారు. తొలి రాష్ట్ర విభజన సమయంలో మద్రాసు రాష్ట్రం నుండి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని కర్నూల్ రాజధాని గా విడిపోయింది ఆంధ్ర రాష్ట్రంగానేనని గరికిపాటి మరువరాదన్నారు. పొట్టి శ్రీరాములు, టంగుటూరు ప్రకాశం పంతులు త్యాగాలతో ఏర్పడిన విభజన రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం గానే విడిపోయిందని మేధావులు , పండితులు గమనించాలన్నారు. ఆంధ్రీకరించారు అనే ఉచ్ఛారణ నుండి పురుడు పోసుకున్న పదమే తెలుగు నామం అన్నారు. నిజాం నిరంకుసత్వంపై జరిపిన పోరుబాటలో కూడా ఆంధ్ర పదం తొలగించటం కుదరదని నాటి కమ్యూనిస్టులు సైతం ఆంధ్ర మహాసభ వేదికగ జరిగిన ఉద్యమాల్లో అండగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. గరికిపాటి వారి పండిత నైపుణ్యాన్ని హిందూ ధర్మం కోసం, ఖ్యాతి కోసం మాత్రమే ఉపయోగించగలరని,

ఈ దేశానికి మోదీ ఒక్కడే ఉత్తముడు, ఆంధ్రప్రదేశ్ పేరు మార్చి తెలుగునాడుగా ప్రకటించండి అంటు మిమ్మల్ని అనుసరిస్తున్న వారికి మీ బోధనగా చెప్పి ఆంధ్ర ప్రతిష్ఠకు మకిలి పట్టించకండి అని మేడా వేడుకున్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి కృత్రిమ వ్యాధి ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే కొంతమందిలో వుందన్నారు. గరికిపాటి వంటి మేధావులు , సినిమా వారు ఏది చెప్పినా వినటమే పనిగా ఆంధ్ర రాష్ట్రంలో మానసిక వైకల్యం పెరిగిపోయిందని, . అనుసరించే వారు భక్తి మార్గం గాను, వినోదపు మాయా జాలంలోను ఒక రకమైన మత్తులో ప్రజల సొంత మేధస్సును నిర్వీర్యం చేసుకుంటున్నారని మేడా ఆందోళన వ్యక్తం చేశారు. గరికిపాటి కొన్ని సందర్భాల్లో పవిత్ర రామాయణ, మహాభారతం కోసం కూడా వ్యంగ్యంగా ఛలోక్తులు వేస్తూ భక్తి సూక్తులను అపహాస్యం చేస్తున్నారని అన్నారు. అఖండ భారత దేశంలోనే రామాయణ, మహా భారతాలకు ఒక ప్రాశస్త్యం వుందని, మితి మీరిన అహంతో పవిత్ర గ్రంథాలను, దైవ యోధులను గౌరవ ఉచ్ఛారణ లేకుండా మాట్లాడటం గరికిపాటికి అలవాటుగా మారిందన్నారు. దైవ సందేశంలో ఉండాల్సింది హాస్యం కాదని, ఏకగ్రత ముఖ్యం అని గరికిపాటి వంటి అవధానులు వారికి తెలిసి కూడా..ఈ మధ్యన ఎందుకో వారి ఉపన్యాసాలు దారి తప్పి రాజకీయ బోధనలుగా మారుతున్నాయని అన్నారు. నా హిందూ ధర్మం పవిత్రత కోసం, నా ఆంధ్ర రాష్ట్ర ప్రస్థానం దారి తప్పుతున్న పరిస్థితులకు తీవ్ర ఆవేదనతో మిమ్మల్ని ప్రశ్నించాల్సి వస్తోందని, యావత్ భారతదేశం లోనే ఏ రాష్ట్రానికి లేనటువంటి అదృష్టం, ఖ్యాతి ఆంధ్ర రాష్ట్రానికి వుందని మేడా గరికిపాటిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. హిందూ ధర్మ ఆవిర్భావానికి ఏ విధంగా లెక్క కట్టలేమో.. ఆంధ్ర నామానికి కాలమానాన్ని లెక్కించలేరని మేడా అన్నారు. మద్రాస్ రాష్ట్రం నుండి కర్నూల్ రాజధానిగా విడిపోయిన అనంతరం హైదరాబాద్ లో విలీనం జరిపిన సందర్భంలో 'ప్రదేశ్' అనే పదాన్ని చేర్చి ఆంధ్రప్రదేశ్ గా నామకరణం చేశారని అన్నారు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించిన సమయంలో కొంతమంది అప్పటి మద్రాసు రాష్ట్రం వారు తమిళనాడు అని పెట్టుకున్నారని, మనం కూడా తెలుగునాడు అని పెట్టుకుందామని చర్చ జరిపిన సందర్భంలో అప్పటి కొంత మంది మేధావులు కలుగజేసుకుని ఆంధ్ర ప్రాశస్త్యం, ఆంధ్ర మూలాలు, ఆ పదం యొక్క శక్తి, గొప్పతనం కోసం వివరించగా ఎన్టీఆర్ ఆ ఆలోచనను విరమించుకున్నారనే నిజాన్ని గరికిపాటి తెలుసుకోవాలన్నారు. మండలి వేంకటేశ్వర రావు, మండలి బుద్ధ ప్రసాద్ సారథ్యంలో నిర్వహించిన తొలి ప్రపంచ తెలుగు మహా సభలో కూడా వక్తలు ఆంధ్ర చారిత్రక మూలాలను కొనియాడిన విషయాన్ని ఈ సందర్భంగా మేడా గుర్తు చేశారు. ముల్కి రూల్స్ కు వ్యతిరేకంగా పుట్టిన ప్రజా ఉద్యమం కూడా జై ఆంధ్ర నినాదంతోనే సాగిందని, ఆంధ్రప్రదేశ్ పేరును ఆంధ్ర రాష్ట్రంగా పేరు మార్చే దిశగా ప్రభుత్వం పరిశీలన చేయాలని ఆర్పీసీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ కోరారు. ఆంధ్రుల త్యాగాల కోసం, చారిత్రిక మూలాల కోసం ఉద్వేగంతో మాట్లాడారు. ఈ మీడియా సమావేశంలో ఆర్పీసీ నేతలు లంక దుర్గా ప్రసాద్, పెండ్యాల కామరాజు, సిమ్మా దుర్గారావు, దుద్దే త్రినాద్, బర్ల ప్రసాద్, వర్ధనపు శరత్ కుమార్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, కొల్లి సత్యనారాయణ, కాకర ప్రసాద్, ఎస్ కే దేవి, మేకా అయ్యప్ప, కంతి రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీకి పన్నులు చెల్లించిన మండల పరిషత్

**పెదపూడి (మనసులో మాట) మార్చు 4;** పెదపూడి గ్రామపంచాయతీకి చెల్లించవలసిన హౌస్ టాక్స్ బకాయిలను మండల పరిషత్ అధికారులు బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతాప్ కు చెల్లించారు. మండల పరిషత్ కార్యాలయం నుండి హౌస్ టాక్స్ రావలసిన విషయాన్ని కార్యదర్శి ప్రతాప్ పెదపూడి ఎంపీడీవో నరేంద్ర రెడ్డికి వివరించారు. ఎంపీడీవో నరేంద్రరెడ్డి రికార్డులను పరిశీలించి మండల పరిషత్ నుండి 25 వేల రూపాయల చెక్కును బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ కు అందించారు. హౌస్ టాక్స్ వసూళ్లను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఎంపీడీవో నరేంద్ర రెడ్డి ఆదేశించారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, మండల పరిషత్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

### - అధికారులను హెచ్చరించిన కలెక్టర్



**అమలాపురం( మనసులోమాట) మార్చి 4:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆర్డబ్ల్యూఎస్ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు గ్రామీణ త్రాగునీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగం జలజీవన్ మిషన్ ఆప రేషన్ మరియు నిర్వహణ వాటర్ గ్రిడ్, సిపిడబ్ల్యు స్కీముల నిర్వహణ ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం సంక్షేమ వసతి గృహాలు అంగన్వాడీ లలో మరుగు దొడ్ల నిర్మాణానికై చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా క్లోరినేషన్ మరియు శుభ్రపరిచిన నాణ్యమైన త్రాగునీరు సరఫరా చేస్తూ పైపు లీకేజీలు ఏర్పడకుండా డయేరియా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను బలోపే తం చేయాలన్నారు. వసతి గృహ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరో ప్లాంట్లు మరుగుదొడ్లు స్థితిగతులపై ప్రతినెల పర్యవేక్షణ తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి తావు లేకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలపరచాలన్నారు. జిల్లా లో ప్రతి గ్రామానికి సురక్షిత తాగునీరు అందించే దిశగా పైపులైన్ పనులు, ఓవర్ హె డ్ ట్యాంకుల నిర్మాణం, బోర్ వెల్ల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రతి గృహానికి ట్యాప్ కనెక్షన్ కల్పించే ల క్ష్యంతో అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ కార్యక్రమ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి కొరత ఉన్న గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ట్యాంకర్ల ద్వారా సరఫరా అవసరమైతే ముందస్తు ప్రణాళిక రూపొం దించాలని ఇంజనీర్లకు సూచించారు.గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు.

పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు మరియు మరుగుదొడ్ల సదుపాయాలు సమగ్రంగా తనిఖీలు చేయాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి, పనుల పురోగతిని వారానికోసారి సమీక్షించాలని తెలిపారు.జిల్లాలోని ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు అందించడం శుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం ప్రభుత్వ ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారు లు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సమయానికి చేరుకోవాలని, నాణ్యతలో ఎటువంటి రాజీ పడకూడదని సూచించారు.సమావేశం చివరలో శాఖల వారీగా పెండింగ్ పనులపై చర్చించి, త్వరితగతిన పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభా గ పర్యవేక్షణ ఇంజ నీర్ ఏవీఎస్ రాజన్ జిల్లాలో చేపట్టిన త్రాగునీటి వస తుల కల్పన పారిశుద్ధ్య పరంగా కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మాణాల పురోగతిని పనుల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ వారికి వివరించారు. గ్రామా లలో పైప్ లైన్ లీకేజీ వల్ల డయేరియా కేసులు ప్రబలితే అందుకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు పద్మనాభం రాంప్రసాద్ రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

### జగ్గంపేట సబ్ డివిజన్ లో

## పెరిగిన పంట సాగు విస్తీర్ణం

### - వ్యవసాయ శాఖ అధికారులను అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 4..** ప్రస్తుత రబీ కాలంలో జగ్గంపేట సబ్ డివిజన్ లో గల గండేపల్లి జగ్గంపేట ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాల్లో రైతులు వివిధ రకాల పంటలు వరి, మొక్కజొన్న, శనగలు, మినువులు, పెసలు, నువ్వులు, పొగాకు సాగు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ఈ పంట నమోదు ద్వారా సాగు విస్తీర్ణాలు లెక్కించారు. మొత్తం సబ్ డివిజన్లో 27530 ఎకరాలలో పంట సాగు జరుగుతుంది అని గత రబీ లోని 19417 ఎకరాలతో పోలిస్తే సుమారు 8వేల ఎకరాలు విస్తీర్ణం పెరిగిందని సహాయ వ్యవసాయ సంచాలకుడు గరిమెళ్ళ శ్రీనివాస్ తెలియజేశారు. వరి, మొక్కజొన్న,శనగలు, మినువులు విస్తీర్ణం గణనీయంగా పెరగడం మరియు పంట నమోదు కూడా శాస్త్రీయబద్ధంగా చేయడం ద్వారా ఈ అభివృద్ధి కనబడిందని తెలిపారు. ఈ వివరాలన్నీ బుధవారం ఉదయం ఆయన అసెంబ్లీకి బయలుదేరే ముందు జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి వివరాలను తెలియచేశామని ఆయన ఎంతో సంతోషించి వ్యవసాయ శాఖని సిబ్బందిని అభినందించారని తెలియజేశారు. ప్రస్తుతం గండేపల్లి మండలంలో శనగల కొనుగోలు కేంద్రం ఎల్లమెల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే రబీ వరి కొనుగోలు కేంద్రాలు కూడా గండేపల్లి మండలంలో మరో 10-15 రోజుల్లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి ప్రొక్యూర్మెంట్ సెంటర్లు కూడా సమయానికి ఏర్పాటు అవుతాయని తెలిపారు.



### రాష్ట్రము లోని గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతీ ఇంటి కులాయి

## పవన్ లక్ష్యం

**కాకినాడ (మనసులో మాట) మార్చి 4..** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కుటుంబాలకు రక్షిత తాగునీరు అందించాలనేది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రక్షిత మంచినీరు ప్రజల ప్రాథమిక హక్కు అని వారికి సురక్షితమైన తాగునీరు అందివ్వడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తెరిగిన పవన్ కళ్యాణ్ ఆ దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై తగినన్ని నిధులు కేటాయించాలంటూ కేంద్ర జల వనరుల శాఖ మంత్రిని పవన్ కళ్యాణ్ స్వయంగా కలిసి కోరడం జరిగిందన్నారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని జలజీవన్ మిషన్ లక్ష్యం సాధించడానికి రూ. 70 వేల కోట్లు అవసరమని కేంద్ర మంత్రి దృష్టికి పవన్ కళ్యాణ్ తీసుకువెళ్లారని అన్నారు. ఈ పథకం అమలుకు కేంద్రం 45 శాతం రాష్ట్రం 45 శాతం ,లబ్ధిదారులు 10 శాతం భరించాల్సి ఉందన్నారు . కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ గా 45 శాతం వాటాకు గాను 2026- 27 బడ్జెట్లో రూ. రూ 4 వేల కోట్లు కేటాయించడానికి పవన్ కృషి చేశారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మ్యాచింగ్ గ్రాంట్ సమకూర్చకపోవడంతో ఈ పథకం అమలులో 19వ స్థానానికి దిగజారిందన్నారు. 2027 నాటికి జలజీవన్ మిషన్ ద్వారా 95.44 లక్షల గృహాలకు కుళాయిల ద్వారా రక్షిత తాగునీరు నిరంతరాయంగా సరఫరా చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్న పవన్ కళ్యాణ్ ప్రపంచ బ్యాంకు, నాబార్డ్ తదితర సంస్థల నుండి నిధుల కోసం చేస్తున్న ప్రయత్నంలో భాగంగా నాబార్డ్ నుంచి రూ. 8,650 కోట్లు మంజూరు కావడం హర్షనీయమని అన్నారు. జల జీవన్ మిషన్ పనులను సకాలంలో పూర్తిచేసి ఆంధ్రప్రదేశ్ ను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్న మంత్రి పవన్ కళ్యాణ్ అభినందనీయులని అడబాల తెలిపారు.

## బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### - డిసిసిబి చైర్మన్ బాబు





సామర్లకోట (మనసులో మాట) మార్చు 4; వేట్లపాలెం బాణాసంచా ప్రమాదంకు గురైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. బుధవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అందించిన సహాయాన్ని బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. మేడపాడు, వేట్లపాలెం, సామర్లకోట కు చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25వేల రూపాయల నగదు, 25 కేజీల బియ్యాన్ని రైస్ మిల్లర్స్ సమకూర్చగా డిసిబి చైర్మన్ తుమ్మల బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాథ్, కూటమిన్ నేతలు పంపిణీ చేశారు. భారీ ప్రమాదం సంభవించడం దురదృష్టకరమని, బాధితులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని చైర్మన్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు నున్న రామకృష్ణ, గుమ్మెళ్ళ సత్యనారాయణ, సైరా శ్రీనివాసరావు, మట్టి శ్రీనివాస్, నేతలు బడుగు శ్రీకాంత్, యార్లగడ్డ రవిచంద్ర, కంటే జగదీష్ మోహన్, గుమ్మెల్ల రామకృష్ణ, బలుసు వాసు, ముత్యం రాజబాబు పాల్గొన్నారు

### రోడ్డు నియమాలను ఉల్లంఘించిన వారి

## కఠిన చర్యలు తీసుకోవాలి కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) మార్చి 4:** రోడ్డు నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవాణా శాఖ అధికారులు ఆదేశించారు.

బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు రవాణా సంస్థ, రావుల పాలెం రామచంద్రపురం మోటార్ వెహికల్ ఇన్స్పె క్టర్ల కార్యాలయాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వాహనాల రిజిస్ట్రే షన్, లైసెన్స్ జారీ ప్రక్రి యలు వేగవంతం చేస్తూ సకా లంలో పూర్తి చేయాలన్నారు. పెండింగ్ దర ఖాస్తులను నిర్దిష్ట గడువు లో పరిష్కరించాలని సూ చించారు .రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనల పట్ల అపరాధపు రుసుములు విధించడం తోపాటు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.ఆన్లైన్ సేవలను ప్రజ లకు సులభంగా అందు బాటు లో ఉంచాలని సూచించారు. అవినీతి రహిత సేవలు అం దించేందుకు పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శక వ్యవస్థలు అమలు చేయాలని, ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధి కారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా సూచించారు. రవాణా సేవల సామర్థ్యం వాహనాల ఫిట్నెస్ ధ్రువ పత్రాలు లైసెన్సులు జారీ సవ్యంగా చేపడుతూ రోడ్డు భద్రతా చర్యల్లో మెరుగైన పురోగతి కనబరచాలన్నారు. హెల్మె ట్ , సీట్ బెల్ట్ ధరించడం రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్య లు తీసు కుంటూ ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించి రక్షణతో కూడిన రవాణా వ్యవస్థను తీసుకుని రావాలన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాలు- 2026లో ప్రజల కు రహదారి భద్రత నియమావళి పట్ల అవగాహన పెంపొందించా లన్నారు.బ్లాక్ స్పాట్లలో రోడ్డు ప్రమాదాల నివారణ కు మరిన్ని భద్రత చర్యలు తీసుకోవాలన్నా రు.ఆర్టిసి బస్సుల్లో జీరో ప్రమాదాల లక్ష్యంతో డ్రైవర్ల శిక్షణను బలోపేతం చేయా లన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను సరుకుల రవాణా వ్యవస్థ లను మరింత శక్తివంతం చేయా లన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో (వాహన మిత్ర) భాగంగా అర్హులైన వారందరికీ రూ 15,000 గ్రాంట్ అందిస్తూ జిల్లా రవాణా శాఖ పరంగా జిల్లాను ముందు వరుసలో నిలపాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్డు రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ శ్రీనివా సరావు రవికుమార్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# అన్ని వర్గాలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి

- పిపిపి విధానాన్ని అడ్డుకునేందుకు కుట్ర
- మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటాను రద్దు చేసిన జగన్
- అసెంబ్లీలో మాట్లాడిన తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు (మనసులో మాట) మార్చి 4..** రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకున్న గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 5 కాలేజీలు మాత్రమే పూర్తిచేసి మిగిలినవన్నీ అసంపూర్తిగా వదిలివేసారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.
పేద ప్రజలకు మెడికల్ సీట్లు కేటాయిస్తున్నామని నా ఎస్సీ నా బీసీ నా ఎస్టి అంటూ మాటల జపం చేసిన జగన్మోహన్ రెడ్డి ఆయా వర్గాలను మోసం చేశారని ఆరోపించారు.
బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు.
మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటాను రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి సెల్ఫ్ ఫైనాన్సింగ్ పేరుతో ఏ బి సి కేటగిరీలో సీట్లు అమ్ముకున్నారని విమర్శించారు.
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలో అమలవుతున్న పిపిపి మోడల్ అధ్యయనం చేసి గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి మధ్యలోనే వదిలేసిన మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో తీసుకురావడం అభినందనీయమని అన్నారు.
గత ప్రభుత్వం రూ. 8 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది అని గుర్తు చేశారు.
ఇందుకు సంబంధించి దాదాపు రూ. 5 వేల కోట్లు అప్పులు కూడా తీసుకున్నట్లు తెలుస్తోందన్నారు. కేంద్రం నుంచి రూ. 975 కోట్లు తీసుకోవడంతో పాటు ఆరోగ్యశ్రీ నిధులను మళ్లించారని చెప్పారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన రూ. 4,948 కోట్లు అప్పు కళాశాలలకు ఖర్చు చేశారా లేక వేరే దానికి మళ్లించారా అనేది మంత్రి తెలియజేయాలని కోరారు. పిపిపి విధానంలో ఏ ఏ సంస్థలకు మెడికల్ కాలేజీలను అప్పగించారు, ఎప్పుడు అందుబాటులోకి వస్తాయో తెలియజేయాలని కోరారు.
పీజీ సీట్లకు సంబంధించిన నిధులు గత ప్రభుత్వంలో మళ్ళించారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో పీజీ సీట్లకు సంబంధించి కేంద్రం చెల్లించిన నిధులు మళ్లించిన విషయం వాస్తవమేనా అనే ప్రశ్నించారు. సంబంధిత అంశాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరారు. పీపీపీ విధానాన్ని అడ్డుకోవడానికి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జగన్మోహన్ రెడ్డి చేపట్టారని ఎమ్మెల్యే రాధాకృష్ణ గుర్తు చేశారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**తాళ్ళరేవు (మనసులో మాట) మార్చి 04:** మండల పరిధిలోని కోరింగ పంచాయతీ సీతారామపురం గ్రామంలో బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు కోరంగి ఎస్ ఐ పి. సత్యనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు స్థానిక గుడ్డివాని తూము సెంటర్ లో రాజేష్ కూల్ హోమ్ ప్రక్కన దూళిపూడి చంద్రశేఖర్ రొయ్యల మేత బస్తాలు వేయటానికి అద్దెకు తీసుకున్న బోచ్చు లక్ష్మీనారాయణ డాబా ఇంటిపైన ఉత్తరం దిశగా ఉన్న పిట్టగోడ ప్రక్కన మృతదేహం ఉన్నట్లు తెలిపారు. తల పడమరకు కాళ్ళు తూర్పువైపుకు బోర్ల పడి వున్న వ్యక్తికి సుమారు 35 నుండి.40 సంవత్సరాలు వయస్సు ఉంటుందన్నారు. అతని వివరాలు తెలియ రాలేదనారు. ఉబ్బిపోయి చర్మం ఊడిపోతు పురుగులు పట్టి దుర్వాసన వస్తుందని, శవం పై ఎర్రటి రంగు పై నల్ల రంగు డిజైన్ కల టీషర్ట్, నలుపు రంగు ప్యాంటు కల్గి ఎడమ చేతికి స్టీల్ కడియం ఎడమచేతి బ్రోటన వ్రేలుకి స్టీల్ ఉంగరం, కుడి చేయి మణికట్టు వద్ద నలుపు రంగు రబ్బర్ బ్యాండ్, కాళ్ళు దగ్గరలో తెలుపు రంగు 2 ప్లాస్టిక్ చెప్పలు ఉన్నట్లు తెలిపారు. కోరంగి విఆర్ఓ శ్రీ వల్లి అలివేలు మంగ ఇచ్చిన ఫిర్యాదిపై కోరంగి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆర్. శివ ప్రసాద్ అనుమానస్థితి మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మత దేహాన్ని పోస్టుర్టం నిమిత్తం కాకినాడ తరలించారు. ఆచూకీ తెలిసినవారు కోరంగి పిఎస్ ఎస్ఐ సెల్ నెంబర్ 94407 96558 కు తెలియ చేయాలని కోరుతున్నారు.

## పురంధేశ్వరి తక్షణమే

# ఎంపీ పదవికి రాజీనామా చేయాలి

- ఆమెకు పది కోట్ల రూపాయలు జరిమానా విధించాలి
- ఆమె విదేశీ పర్యటలపై సీబీఐ, ఈడీ విచారణ జరపాలి
- అమెరికాలో రాజమండ్రి పేరుతో సంపాదించిన అస్తులు కాపాడుకోవటం కోసం యుద్ధంపై ఎంపీ మౌనంగా ఉన్నారు..
- కాంగ్రెస్ సీనియర్ నేత, ఏపీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జేటీ రామారావు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** రాజమహేంద్రవరం లోక్‌సభ స్థానం నుంచి ఎన్డీఏ కూటమి వలస వచ్చిన బీజేపీ ఎంపీ పురంధేశ్వరి చౌదరి తక్షణమే ఎంపీ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత, ఏపీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జేటీ రామారావు డిమాండు చేశారు. ఆలాగే ఆమెకు రూ. 10 కోట్లు జరిమానా విధించాలని, పురంధరేశ్వరి విదేశీ పర్యటనలపై సీబీఐ, ఈడీ విచారణ జరపాలని డిమాండు చేశారు. ఈ మేరకు జేటీ రామారావు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అమెరికాలో రాజమహేంద్రవరం పేరుతో సంపాదించిన ఆస్తులు కాపాడుకునేందుకే ఎంపీ పురంధరేశ్వరి యుద్ధంపై మౌనంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. అమెరికాతో అణు ఒప్పందం, విదేశాంగ విధానం, దౌత్య సహకారం, అక్కడ ఐఏఈఏ సమావేశాలు అంటూ సుమారు 3 నెలలు అమెరికాలో కాలం గడిపి రాజమండ్రి నియోజకవర్గం నిధులు, ప్రజల పన్నుల ద్వారా వచ్చిన డబ్బు తన సరదాల కోసం, కుటుంబ విలాసాల కోసం విచ్చలవిడిగా ఖర్చులు చేశారని ఆరోపించారు. తీరా నేడు యుద్ధం అమెరికా–ఇరాన్ మధ్య భీకరంగా జరుగుతున్నా, ఇరాన్ సుప్రీం నేత ఖమేని హత్య జరిగి అంతర్జాతీయ చట్టాలు ఉల్లంఘించినా ఎంపీ పురంధరేధ్వరి అమెరికాలో ఉన్న అస్తులు కాపాడుకోవటం కోసం హైదరాబాదులో దాక్కొన్నారన్నారు. ఎంపీ పదవికి వెంటనే రాజీనామా చేసి, ఆమె జీతం, అస్తి నుంచి10 కోట్ల రూపాయల జరిమానా విధించాలని జేటీ రామారావు ఘాటుగా డిమాండు చేశారు. ఐఏఈఏ సమావేశాలు అంటూ అమెరికా పర్యటనల పేరుతో
ప్రజల రక్తం, చెమటతో వచ్చిన ప్రజాధనాన్ని వృథా చేసిన పురంధేశ్వరి ఈ రోజు ప్రపంచం యుద్ధ మంటల్లో కాలిపోతుంటే, సుమారు వెయ్యి మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయినా, అమెరికాకు ఒక్క మాట సూచన గానీ, మానవతా విజ్ఞప్తి గానీ చేయకపోవడం అమానుషం, అప్రజాస్వామ్యం అని జెటి రామారావు మండిపడ్డారు. అంతర్జాతీయ వేదికలపై తిరిగిన వ్యక్తి నంటూ కేఏ పాల్ మాదిరిగా సొంత ప్రచారం చేసుకుని, తీరా ప్రపంచ శాంతి కోసం గొంతెత్తాల్సిన సమయంలో హైదరాబాద్‌లో దాంకోవడం రాజకీయ భయభ్రాంతులకు పరాకాష్ఠ అని జేటీ తీవ్రంగా విమర్శించారు. కనీసం గల్ఫ్‌లో చిక్కుకున్న తూర్పు గోదావరి జిల్లా వాసులకు గట్టి భరోసా గాని, వెనక్కి రప్పించడం గాని, టోల్ ఫ్రీ నెంబర్ గానీ చెయ్యలేక చేతులెత్తేశారని జేటీ రామారావు అగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి ప్రజలు ఓటు వేసింది
విదేశీ టూర్లకు కాదని, ప్రజా ప్రయోజనాల కోసం అని గుర్తించాలన్నారు. కానీ పురంధేశ్వరి మాత్రం ప్రజాధనం దుర్వినియోగం, మానవతా విలువల తుంగలో తొక్కడం, ప్రజలకు జవాబుదారీతనం లేకపోవడం..అనే మూడు నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తి ఇకపై రాజమండ్రి ప్రజలకు ప్రాతినిథ్యం వహించే నైతిక అర్హత కోల్పోయారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాము చేసే డిమాండ్లలో ప్రధానంగా పురంధరేశ్వరి ఎంపీ పదవికి తక్షణమే రాజీనామా చేయాలని, రూ. 10 కోట్ల పెనాల్టీ విధించాలని, విదేశీ పర్యటనలపై న్యాయ విచారణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు జేటీ రామారావు తెలిపారు. ప్రజల డబ్బుతో రాజకీయ విలాసాలు చేసే నేతలకు ఇది ఒక హెచ్చరిక కావాలని జేటీ రామారావు చెప్పారు.

## ఆన్ లైన్ మోసాలపై

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి


- ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పూర్ణిమ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 4..** సమాజంలో పెరుగుతున్న డిజిటల్ మోసాలు నేపథ్యంలో మహిళలు ఆర్థిక అక్షరాస్యత పెంచుకోవాలని మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిడిపిఓ ఎం పూర్ణిమ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పేరిట 20 రోజులు అవగాహన కార్యక్రమాలు మార్చ్ 2 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు జగ్గంపేటలోని 3 మండలాలలో నిర్వహించాలి అందులో భాగంగానే బుధవారం జగ్గంపేట లో గల మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు సైబర్ భద్రత డిజిటల్ అవగాహన పై మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఏ.ఎస్.ఐ రాజశేఖర్ మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రైవేసి పాటించాలని, అనుమానస్పద లింకులు, ఈమెయిల్, కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని. తెలియని వారు పంపిన లింక్ లు ఓపెన్ చేయకుండా ఉండాలి, ఎవరికీ అయిన ఆన్లైన్ బెదిరింపులు, వేధింపులు జరిగితే సహాయం కోరాలని అన్నారు, ఈ కార్యక్రమం లో ఏపిఎం వై. ఉమా మహేశ్వరరావు, ఎం ఎస్ కె రేవతి, సూపరవైజర్ లు సునీత, అమ్మాజీ, మహిళా సంఘ సభ్యులు మరియు అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు

# పేదలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

- జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్
- 98 మంది లబ్ధిదారులకు 54 లక్షల 92,000 వేల రూపాయల చెక్కుల పంపిణీ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 4..** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆర్థిక భరోసా అని, పేద కుటుంబాలు వైద్యంకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక రావులమ్మ నగర్ లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. 98మంది ఆపన్నులకు రూ. 54 లక్షల 92 వేల రూపాయల సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి అనారోగ్య రుగ్మతలు వస్తున్నాయని కానీ వైద్యం చేయించుకోలేని పరిస్థితి ప్రతి ఒక్కరిలోనూ ఉందని రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, నియోజవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎంతో కష్టపడుతున్నారని వారికి మీ ఆశీస్సులు ఇవ్వాలని అన్నారు. మీరు తీసుకోవడమే కాకుండా పదిమందికి ఈ పథకం గురించి తెలియజేయాలని ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో టీడీపీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అడపా భరత్, కమ్మ, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు కందుల చిట్టిబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, మండల పార్టీ అధ్యక్షుడు జీను మణి బాబు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు, పుష్కర, సూరంపాలెం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ లు అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, టౌన్ టిడిపి అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు, జిల్లా టిడిపి కార్యదర్శి చదరం చంటిబాబు, తూము కుమార్, బోదిరెడ్ల సుబ్బారావు, జనసేన పార్టీ నాయకులు రామకుర్తి నరసింహ, సింగులూరి రాందేవ్, పాఠం శెట్టి రవి, రాయి సాయి, భూపతిపాలెం చైర్మన్ గల్లా రాము, కురుకూరి వీర వెంకట చౌదరి,ఇమ్మెళ్ళ గంగాధర్ చౌదరితదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో

# ప్రథమ స్థానంలో ఉండాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి



**రాజోలు మార్చి 04 మనసులోమాట:** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖధికారి బుధవారం తనిఖీ చేశారు. మండలానికి విచ్చేసిన ఆయన మోరి, వుయ్యూరి వారి మెరక, సఖినేటిపల్లి, రామేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. ప్రీ ఫైనల్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అ భి న ం ది ం చా ర ు. ఉపాధ్యాయులకు స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి సూచనలు ఇచ్చారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా తమ పాఠశాలలను మొదటి స్థానంలో నిలపాలను సూచించారు. మండల విద్యాశాఖాధికారులు డి కిషోర్ కుమార్, యం.వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ కృష్ణ, జగదీప్, వీరా స్వామీ ఏడు కొండలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్యశాల కు

# ప్రహరీ గోడ నిర్మించాలి

- చింతూరు ఐటిడిఎ పిఓ కీ వినతి

**ఎటపాక (మనసులో మాట) మార్చి 4:** పోలవరం జిల్లాఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వ వైద్యశాల ప్రహరీ గోడ లేక పశువులు లోపలికి చేరి ఆసుపత్రి మొత్తం అపరిశుభ్రంగా ఉంటుందని రోగులు ఇంకా అనారోగ్యంకి గురయ్యే అవకాశం ఉందని ఎటపాక మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కణితి మధు చింతూరు ఐటిడిఏ పిఓ శుభం నొక్వాల్ కి బుధవారం వినతి పత్రం అందించారు. తక్షణమే స్పందించిన ఐటీడీఏ పీవో లక్ష్మీపురం హాస్పిటల్ ను సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణం ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు. తమ సమస్యపై వెంటనే స్పందించిన చింతూరు ఐటిడిఏ పిఓ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య , కురుసం ముత్తులు, పెనుబల్లి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రౌతులపూడి మండల తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో

# వరుపుల రాజా మూడవ వర్ధంతి వేడుక



**రౌతులపూడి, (మనసులో మాట)మర్చి 04:** ప్రతిపా నియోజకవర్గ జననేత దివంగత వరుపుల రాజా 3 వ వర్ధంతి సందర్భంగా రౌతులపూడి మండల తెలుగుదేశం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ములగపూడి లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో రౌతులపూడిలో తెలుగుదేశం యువ నాయకులు పైల వేణుగోపాల్, ఫైల్ అశోక్ ఇట్టమ్ శెట్టి అశోక్, ఆధ్వర్యంలో వరుపుల రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పైల వేణుగోపాల్, పైల అశోక్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఇటంశెట్టి అశోక్ ఆధ్వర్యంలో రోగులకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ దివంగత నేత వరుపులు రాజా నిరంతరం పేద ప్రజల అభ్యున్నతకే పాటు పడ్డారని వారు తెలిపారు. వారి లేని లోటును వారి సతీమణి ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ తీరుస్తున్నారని నియోజవర్గ అభివృద్ధికి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ న్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బండారు సత్యనారాయణ, నీటి సంఘం చైర్మన్ పైల రాజేష్, మాజీ ఎంపీపీ ఇట్టం శెట్టి సూర్య భాస్కర బాబు, జట్ల రాజా, ఈగల సత్తిబాబు హాస్పటల్ సూపర్డెంట్ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధంపై పోలీసులకు ఫిర్యాదు



**రాజోలు మార్చి 04 మనసులోమాట:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం వుయ్యూరివారిమెరక గ్రామంలో తనకు సంబందించిన గడ్డివామును గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారని వీరా సత్యనారాయణమూర్తి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పశువుల కోసం కొబ్బరి తోటలో 10 ఎకరాల గడ్డిని మేటుగా వేసానని, మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి గడ్డిని పూర్తిగా దహనం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ చేసి తనకు న్యాయం చేయాలని మూర్తి పోలీసులను కోరుతున్నారు.

# పి నాయకంపల్లి లో డస్ట్ బిన్స్ పంపిణీ



**గండేపల్లి (మనసులో మాట)మార్చ్ 4.** గండేపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామంలో సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ, వారి తనయుడు పాపారావు ల ఆధ్వర్యంలో డస్ట్ బిన్స్ పంపిణీ చేశారు. స్వచ్ఛ గ్రామం మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా శ్రీ విజయలక్ష్మి బిబి ఆగ్రో ఇండస్ట్రీ అధినేత బత్తిన శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో గ్రామంలోని ప్రజలకు 1,400 డస్ట్ బిన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కర్రి హరి కృష్ణ సత్య రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ ఎన్ శ్రీనివాస్, కార్యదర్శి బి సత్యనారాయణ,కార్యదర్శి పోతుల వెంకట శిరీష,పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కామరాజుపేట గ్రామం నుంచి జీడి తోటలకు వెళ్లే రైతులు

# తస్మాత్ జాగ్రత్త

**గంగవరం (మనసులో మాట) మార్చి 4..** పోలవరం జిల్లా గంగవరం మండలంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అడవి శాఖ అధికారులు తెలియజేస్తున్నారు.గోకవరం మండలం కామరాజు పేట గంగవరం మండలం గౌర్రగోమ్ము,తదితర గ్రామాల మధ్య పెద్ద పులి సశీచరీస్తూ అటవీశాఖ అధికారులకు కనబడింది. దీనితో బుధవారం అటవీ శాఖ సబ్.డి.ఎఫ్.ఓ ఆ ప్రాంత అటవీ సిబ్బందితో కలిసి పెద్ద పులి సంచరించిన ప్రాంతాలను పరిశీలించారు.ఆ రెండు గ్రామాల మధ్య గల వాగు వద్దకు వచ్చినట్లు పులి పాదముద్రల ఆధారంగా వారు గుర్తించడం జరిగిందన్నారు.ఏలేరు రిజర్వాయర్ పరిసర ప్రాంతంలో అటవీ ప్రాంతం, తాగునీటి సౌకర్యం ఉండడంతో పెద్దపులి ఈప్రాంతంలో సంచరిచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కామరాజుపేట గ్రామం నుంచి జీడి తోటలకు వెళ్లేవారు వ్యవసాయ పనులకు వెళ్లేవారు తస్మా జాగ్రత్తగా ఉండవలసిందిగా అటవీ శాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పెద్దాపురం ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్



**పెద్దాపురం (మనసులో మాట) మార్చి 5;** పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎన్ శ్రీధర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పెద్దాపురం ఆర్డీవో గా పని చేసిన శ్రీ రమణిని వేట్లపాలెం బాణాసంచా ప్రమాద ఘటనకు సంబంధించి సస్పెండ్ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బుధవారం సాయంత్రం శ్రీధర్ పెద్దాపురం ఆర్డిఓ గా బాధ్యతలు చేపట్టారు. కాకినాడ జి జి హెచ్ ఎస్ డి సి గా సేవలు అందిస్తున్న శ్రీధర్ను పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారిగా జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ మోహన్ నియమించారు. వేట్లపాలెం బాణాసంచా ప్రమాద ఘటనకు సంబంధించి ఇప్పటివరకు 26 మంది మృతి చెందారు. ఈ ఘటనపై కూడా రాష్ట్ర ప్రభుత్వం డిసభ్య కమిటీని నియమించడంతో శ్రీధర్ బాధ్యతలు మరింత పెరగనున్నాయి. పెద్దాపురం రెవెన్యూ తాసిల్దార్ వెంకటలక్ష్మి ఇతర అధికారులు కొత్త ఆర్డిఓ శ్రీధర్ కు స్వాగతం పలికారు. అందరి సహకారంతో బాధ్యతలు నిర్వర్తిస్తామని శ్రీధర్ తెలిపారు

## ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయ నిధి

### - మాజీ ఎమ్మెల్యే వర్మ




పిఠాపురం, మనసులో మాట మార్చి 5 :
ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పేర్కొన్నారు. బుధవారం పిఠాపురం పట్టణంలోని పలు వార్డులలో పర్యటించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన నేరుగా అందజేశారు.
ఈ సందర్భంగా 17వ వార్డుకు చెందిన బొబ్బిలి నాగలక్ష్మి, 10వ వార్డు స్టువర్డుపేటకు చెందిన రాయవరపు శివ ప్రసాద్, అగ్రహారానికి చెందిన ఈరుగుల సత్యవేణిలకు మొత్తం రూ. 2 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వర్మ మాట్లాడుతూ.. మాట తప్పని నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటున్నారని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఆపత్కాలంలో అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి పిఠాపురం ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొజ్జా సతీష్, నాయకులు కోళ్ళ బంగారు బాబు, అల్లవరపు నగేష్, దాసం ప్రసాద్, గొర్ల వెంకటరమణ, సిద్ధాంతపు ప్రదీప్, పిల్లి చిన్న, సోము సత్యనారాయణ, కోరుప్రోలు శ్రీను, నల్లా గోవింద్, రావుల రమేష్, గొర్ల నాగార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

## గుర్రపాలెం స్మశాన వాటిక

# అభివృద్ధికి నిధులు కేటాయించండి

### - జగ్గంపేట బి.ఎస్పి ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు





**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 4..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గురప్పాలెం గ్రామంలో బిఎస్పి జగ్గంపేట ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు పర్యటించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుర్రంపాలెం గ్రామంలో దళితులకు కేటాయించిన స్మశాన వాటికకు సరైన సౌకర్యాలు లేక ఎవరైనా చనిపోతే ఇబ్బంది పడే పరిస్థితి ఆ గ్రామంలో నెలకొని ఉందని ఇటీవల కాలంలో ఆ గ్రామానికి సంబంధించి రెండు స్మశాన వాటికలు ఉండగా అగ్ర కులస్తులకు సంబంధించిన స్మశాన వాటికకు సీసీ రోడ్డు వేసి అలాగే ఖననం చేయడానికి షెడ్డులు కట్టడం కూడా జరిగిందని అదే దళితులకు చూసుకున్నట్లయితే ప్రభుత్వంలో ఉండగా షెడ్డు కు పిల్లర్లు వేసి నిరుపయోగంగా వదిలేసిన ఇప్పటి వరకు కూడా దానికి బిల్లు పెట్టలేదని గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు ఇప్పుడు బిల్లులు పెట్టుకుని సిసి రోడ్డు వేసి షెడ్డు ను స్నానాలు చేయడానికి నీటి కులాయి ఏర్పాటు చేస్తున్నారు కానీ ఇక్కడ దళిత కులస్తులకు సంబంధించిన స్మశాన వాటిక మాత్రం అలాగే ఉండిపోయిందని ఎంత దారుణంగా ఉందో ఇట్టే తేటతెల్లం అవుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి దళితులకు సంబంధించినటువంటి స్మశాన వాటిక కు సౌకర్యాలు కల్పించాలని మధ్యలో ఆగిపోయిన షెడ్డును స్నానానికి నీటి సదుపాయాలు కల్పించాలని ఎన్నిసార్లు అధికారులను విన్నవించుకున్నా పూర్తి చేయడానికి ముందుకు రావడం లేదని అక్కడ ఉన్నటువంటి దళితులందరూ కూడా ఆవేదన చెందుతున్నారు. దీనిపై జగ్గంపేట నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ మరియు కాకినాడ జిల్లా అడ్వైజర్ జుత్తుక నాగేశ్వరరావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## కాకినాడ మున్సిపాలిటీ పరంగా

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

### - కమిషనర్ను వేడుకుంటున్న ప్రజలు






**కాకినాడ (మనసులో మాట) మార్చి 4..** వేకువజాము నుండే పర్యటన పేరుతో తిరిగిన వీధిల్లోనే తిరుగుతూ అన్న క్యాంటీన్లను, కొన్ని పార్కులను పర్యవేక్షిస్తున్న పరిస్థితి ఉంది గాని నగర పాలక సంస్థ కమిషనర్ లు కాకినాడ లో అన్ని ప్రాంతంల్లో పర్యటించి ఆయా ప్రాంతంలో ఏవిధం గా పారిశుద్యం, పార్కులు ఎలా ఉన్నాయి, రోడ్ల పరిస్థితి, సాధు జంతువులు పరిస్థితి, విద్యుత్ దీపాలు పరిస్థితి, ప్రజల త్రాగు నీటి పరిస్థితి యే విధంగా ఉన్నాయి. అనే వాటిని అధికారులు పర్యవేక్షణ లేకుండా వ్యవహారిస్తూరే తప్ప, కాకినాడ నరం అంతా మాదే భాద్యత అని వారు గుర్తేరగక పోవడం చేత మిగతా నగరం లో నివాస్తున్న ప్రజలు ఎన్నో బాధ లు ఎదుర్కొనుటున్నారనే నెపం ఉంది. మున్సిపల్ అధికారులు కాకినాడ నరం అంతా పర్యవేస్తూ అన్ని ప్రాంతాల్లోను నగర చేవార్ల లోను వారు ఎప్పటి అప్పుడు చూడాలని, మున్సబ్ గారి వీధి, స్లామ్ ఏరియా ల్లో ఉన్నా దుస్థితి, జగన్నాధపురం, మేదరిపేట ఆర్ టి సి కంప్లెక్స్, రైతు బజారు తదితర ప్రాంతాల్లో కూడా తెల్లవారు జామున పర్యటించాలని డిమాండ్ చేస్తున్నారు.
నగరంలో పలు వీధుల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు గగ్గోలుపెడుతున్నారు.
.స్థానికజగన్నాథపురం 21 వ డివిజన్ ముత్తానగర్ వాటర్ ట్యాంక్ వద్ద పార్కు పరిస్థితి మరింత అద్వానంగా ఉంది మందుబాబులకు ఆవాసలుగా ఉన్నాయి. ఇక పార్కుల్లో ఎటువంటి భద్రత ఏర్పాటు లు లేకపోవడం తో ఆవులకు నివాసంగా మారాయి. పట్టించుకోవలసిన మున్సిపల్ అధికారులు చోద్యం. ఏటిమొగ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పార్కుల్లో కూడా ఇదే పరిస్థితి కనీసం పార్కులను శుభ్రం చేయాల్సిన శానిటేషన్ సిబ్బంది పట్టించుకోక పోవడంతో ప్రజలు మండిపడుతున్నారు.కొంతమంది పార్కులకు మాకు సంబంధం లేదని వ్యవహారిస్తూ సమాధానాలు చెబుతున్నారని ఆ ప్రాంత ప్రజలు విమర్శ స్తున్నారు. అసలు పార్కుల పర్యవేక్షణ భాద్యత ఎవరిదని విస్తూపోతున్నారు. కనీసం పార్కుల్లో పరిస్థితి ని ఎప్పటికి కప్పుడు పరిశుభ్రత పాటించడానికి అధికారులు తీసుకున్న చర్యలు ఏవని ప్రశ్నిస్తున్నారు.మొక్కల పెంపకం ఎవరి భాద్యత అని వ్యాఖ్యని స్తున్నారు. మున్సిపల్ పార్కులాల్లో ఒక్క మొక్క కూడా లేకుండా దర్శనం ఇస్తున్నా అధికారుల చర్యలు ఎవన్నారు. ప్రజలు పన్నుల రూపం లో కట్టుతున్న లక్షలాది రూపాయలు ఏమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ నగరాభివృద్ధి పేరుతో వస్తున్నా, కేటాయిస్తున్న సొమ్ములు ఎక్కడ హెచ్చేస్తున్నారు.అభివృద్ధి పేరుతో కాకినాడ కి వచ్చే కోట్లలాది రూపాయలు మాయం అవుతున్నాయని అనే ఆరోపణలు ఉన్నా పట్టణ, జిల్లా ఉన్నదాధికారులు చోద్యం చూస్తున్నారని ఆక్షేపేస్తున్నారు. ఇప్పటికి కైనా మున్సిపల్ శాఖధికాలు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కౌలు రైతులను సంరక్షించాల్సిన

# బాధ్యత ప్రభుత్వంపై ఉంది

- అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి
- ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సహకారం కల్పించాలి
- ప్రకృతి వ్యవసాయంలో ఉన్న సిబ్బందికి జీతాలు పెంచాలి - ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి (మనసులో మాట) మార్చి 4:** బుధవారం అసెంబ్లీ సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, సీఎంఆర్ కి ధాన్యం అమ్మిన తర్వాత 24 గంటల్లోగా డబ్బులు చెల్లించడం వల్ల రైతులు చాలా ఆనందంగా ఉన్నారు. అదే సమయంలో ఎం ఎస్ పీ విషయంలో కూడా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారు. కౌలు రైతులకు కౌలు కార్డులు ఇవ్వడంలో కొన్ని సాంకేతికపరమైన, మరికొన్ని న్యాయపరమైన ఇబ్బందులు ఉండటంతో పూర్తిస్థాయిలో వారికి సిసిపీఆర్ కార్డులుఇవ్వలేకపోతున్నాం ఏదైతే భూ యజమానులు ఉన్నారో వారి దగ్గర నుండి అనుమతి కావాలనే నిబంధన ఉండడంతో భూయజమానుల ఆందోళనల నేపథ్యంతో, కౌలు రైతులకు పూర్తిస్థాయి న్యాయం చేయలేకపోతున్నాం అన్నారు. కౌలు రైతులను సంరక్షించేందుకు ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటుందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఆనాడు లాల్ బహుదూర్ శాస్త్రి గారు ప్రధానిగా ఉండగా, ఆహార ఉత్పత్తులు పెంచాలనే ఉద్దేశ్యంతో పురుగుమందులు, ఎరువుల వాడకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి తద్వారా ఆహార ఉత్పత్తులు పెంచడం జరిగింది. కానీ దానివల్ల నేడు అనారోగ్య పరిస్థితులు ఉత్తమవుతున్నాయి. ముఖ్యంగా క్యాన్సర్, డయాబెటిస్ తదితర రోగాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.
కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ముందుకు వెళుతున్న నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా మొన్నటి బడ్జెట్లో దీని నిమిత్తం 208 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ మొత్తం సరిపోతుందా పరిశీలించవలసిందిగా కోరుతూ ఉన్నాను. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆహార ఉత్పత్తులు చేస్తున్న రైతులకు సరైన మార్కెటింగ్ సహకారం లేదు. వారికి మార్కెట్ ధర లభించని పక్షంలో వారు నిరుత్సాహానికి గురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా గానీ, ప్రైవేటు రిటైల్ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా గానీ ఆలోచన చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాం అన్నారు.

## నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాలకు

# వంద స్టీల్ కంచాలు వితరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:**రాజమహేంద్రవరం నెహ్రూ నగర్ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో భాగంగా విద్యార్థులు భోజనం చేసేందుకు వీలుగా వంద స్టీల్ కంచాలను అందజేశారు. స్థానిక దాత గేదల విక్రాంత్, జయశ్రీ దంపతుల కుమార్తె చిరంజీవి జస్విక ఐదవ పుట్టిన రోజు సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డాక్టర్ జీ మహాలక్ష్మి, సీపీ అండ్ పీహెచ్ పీ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు, రెడ్ క్రాస్ జిల్లా ఎంసీ సభ్యుడు బళ్ళా శ్రీనివాసరావుల చేతుల మీదుగా వంద స్టీల్ కంచాల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ ఆశాకిరణ్, పట్టా బాపూజీ, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్, జాన్సన్, రాజేంద్ర, ఏవీడీ ప్రసాద్, దివ్యశీల తదితరులు పాల్గొన్నారు..

**ఆటోమేటిక్ స్కూల్ బెల్ వితరణ..**
నెహ్రూ నగర్ ఉన్నత పాఠశాల కు మరో దాత, పాస్టర్ జక్కల లాల్ బహదూర్ శాస్త్రి రూ. 6,500లు విలువజేసే ఆటోమేటిక్ స్కూల్ బెల్ ను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆశా కిరణ్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.



# సుమశ్రీకి మహిళా కీర్తిరత్న అవార్డు

**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 04:** మండల పరిధిలోని గాడిమొగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ సహాయ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న భూపతి సుమశ్రీకి ప్రతిష్ఠాత్మకమైన "మహిళా కీర్తిరత్న అవార్డు" వరించింది. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ కళావేదిక, సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఇచ్చే ఈ అవార్డు మార్చి 3 మంగళవారం విజయవాడ సర్వోత్తమ గ్రంథాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో అందున్నట్లు సుమశ్రీ బుధవారం స్థానిక మీడియా కు తెలిపారు. శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం, జాతీయ కార్యదర్శి డాక్టర్ పార్థసారథిల నుండి ఈ అవార్డు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. సాహిత్య రంగంలో కనపరచిన ప్రతిభ, నిబద్ధత, సేవలను గుర్తించి అవార్డు ఇచ్చిన సంస్థల నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే పలు అవార్డు లు అందుకున్న సుమశ్రీ ఈ అవార్డు వహించడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు మంగాయమ్మ , ఉమా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## కాకినాడలో వివిధ

# పన్నుల వసూళ్లపై ప్రజలకు విజ్ఞప్తి

### - కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట( మార్చి 4..** కాకినాడ నగర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఆస్తి పన్ను, కుళాయి పన్నులను ఖాళీగా ఉన్న స్థలాల పై పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కాకినాడ నగర పాలక సంస్థ కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కే. టీ. సుధాకర్ బుధవారం విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన పలు విషయాలను వెల్లడించారు. కాకినాడ కార్పొరేషన్ పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో వెనకబడి ఉందని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది పన్నుల వసూళ్లు ఆశించిన స్థాయిలో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలంటే పన్నుల వసూళ్లు సమర్థవంతంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ బాధ్యతగా ఆస్తి పన్ను, కుళాయి పన్నులను నిర్దేశిత గడువులోపు చెల్లించాలని కోరారు. పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంతోనే మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల సంరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి సేవలను మెరుగుపరచడం సాధ్యమవుతుందని ఆయన వివరించారు.డిప్యూటీ కమీషనర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ నగర అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు. పన్నులను సకాలంలో చెల్లించడం ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.

# సినిమాలను తలపిస్తున్న గంజాయి రవాణా

- సినీ పక్కిలో చేంజ్ చేసి పట్టుకున్న పోలీసులు
- ఎక్కువ డబ్బులకు అత్యాశపడుతున్న యువత
- 59.160 కేజీల గంజాయి కారు స్వాధీనం
- నలుగురు అరెస్ట్ - ఇద్దరు పరారీ





**గోకవరం (మనసులో మాట), మార్చి 4 :** సినిమాలను తలపిస్తున్న గంజాయి రవాణా పై సినీ పక్కిలో చేంజ్ చేసి పోలీసులు పట్టుకుంటున్నారం. ఎక్కువ డబ్బులకు అత్యాశపడుతున్న యువతే ఇందుకు కారణం అన్నారు. ఇదే తరహాలో కారులో రవాణా అవుతున్న గంజాయిని పోలీసులు అత్యంత చాకచక్యంగా చేంజ్ చేసి పట్టుకున్న సంఘటన గోకవరం మండలంలో జరిగింది. దీనికి సంబంధించి బుధవారం మండల కేంద్రమైన గోకవరం పోలీస్ స్టేషన్ లో గోకవరం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ ఎంవీఎస్ మూర్తి మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రం చిత్ర కొండ ప్రాంతానికి చెందిన పంగి శ్రీధర్, గణపతి ఒడిస్సా రాష్ట్రం లో అక్రమంగా గంజాయి సాగు చేసే వారి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి ఆ గంజాయి ని వారికి పరిచయం ఉన్న వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు వారి యొక్క వివిధ లోడింగ్ పాయింట్స్ నకు ఆంధ్ర ప్రదేశ్ పోలవరం జిల్లా రంపచోడవరం మండలం యర్లమామిడి గ్రామానికి చెందిన కత్తుల ప్రతాప్ రెడ్డి, పోలవరం జిల్లా గుర్తేడు మండలం దుంపవలస గ్రామానికి చెందిన కొండల శ్రీ కృష్ణ రెడ్డి, రాజస్థాన్ రాష్ట్రం అల్వార్ జిల్లా కారోడా పోస్ట్ కు చెందిన హవా సింగ్ , రాజస్థాన్ రాష్ట్రం అల్వార్ జిల్లా దాహమీ గ్రామానికి చెందిన పవన్ కుమార్ యాదవ్ తో గంజాయి రవాణా చేస్తూ అక్రమార్జన చేస్తున్నారన్నారు. పంగి శ్రీధర్ చిత్ర కొండ ఒడిస్సా (పరారీ లో ఉన్నారు ), గణపతి చిత్ర కొండ ఒడిస్సా (పరారీ లో ఉన్నారు).

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి భారీ విరాళం

**ఐ. పోలవరం మండలం,( మనసులో మాట),మార్చి 4.** మురమళ్లలో నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి బుధవారం భక్తుడు భారీ విరాళం అందించారు. భీమవరం వాస్తవ్యులు పసుపులేటి చంద్రశేఖర్ రు 50116 ( యాభై వేల నూట పదహార్లు) భారీ విరాళం శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టలి కి అందించారు. ఈసందర్భంగా దాతను స్వామి చిత్రపటం, శేష వస్త్రం, ప్రసాదం అందించి సత్కరించారు. ఆలయ అర్చకులు దాతకు ప్రత్యేక దర్శనం అందించారు. ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి వి. సత్యనారాయణ దాతను అభినందించారు. నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ వందల మంది భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూఉంటారు. ఈ సందర్భంగా సహాయ కమీషనర్ మాట్లాడుతూ స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారి తెలిపారు..

## అనారోగ్యంతో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన గాది నాగరాజు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 4..** జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీ సగరపేటలో ఆరోగ్యం క్షీణించడం వల్ల ముల్కి దత్తుడు అప్పారావు చనిపోవడం జరిగింది. పెద్ద దిక్కును కోల్పోయి బాధలో ఉన్న ఆ కుటుంబానికి సగర పేట జనసేన నాయకుడు గాది నాగరాజు బుధవారం ముల్కి దత్తుడు కుటుంబానికి తోటి జనసైనికులతో కలిసి 2,000 నగదు 25 కేజీల బియ్యం అందివ్వడం జరిగింది. ఆ కుటుంబానికి ఆర్థికంగా జన సైనికులు 2000 రూపాయలు, మరియు 25 కేజీ బియ్యం బస్తా ఇవ్వడం జరిగింది. ఇలా ఆపదలో ఉన్న పలువురిని ఆర్థికంగా ఆదుకోవడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## అభివృద్ధి చేయడం లక్ష్యంగా...



మార్చి 8 వ తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహణ కొరకు కాకినాడ జిల్లా ఎస్. పి జి. బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఆర్యన్ పాఠశాల ,పాలిటెక్నిక్ నగరం లోని ఇతర పాఠశాల ,కళాశాల విద్యార్థినులలో అవగాహన పెంపొందించి, తమకు తాము రక్షించుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా బుధవారం స్వీయ రక్షణ (సెల్ఫ్ డిఫెన్స్ ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ప్రమాద పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, స్వీయ రక్షణకు అవసరమైన ప్రాథమిక పద్ధతులు, అప్రమత్తత మరియు భద్రతా చర్యలపై ప్రాక్టికల్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. అదనంగా మహిళల భద్రత కోసం పోలీసు శాఖ అందిస్తున్న సేవలు, అత్యవసర పరిస్థితుల్లో డయల్ చేయవలసిన 112, శక్తి టీమ్స్ సహాయం, మరియు మహిళల రక్షణకు సంబంధించి శక్తి యాప్ మరియు చట్టాల గురించి కూడా విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ సీఐ రవి కుమార్, ఎస్ ఐ అనూష మరియు సిబ్బంది, పాఠశాలు కళాశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పీఆర్సీ కమీషన్ వేసి 30 శాతం ఐఆర్
# ఉగాది రంజాన్ కానుకగా ప్రకటించాలి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 4** ఏ.పీ.ఎస్జీ.ఆర్.ఈ అసోసియేషన్ కాకినాడ జిల్లా బ్రాంచి పెన్షనర్స్ భవన్లో జిల్లా అధ్యక్షులు కె. పద్మనాభం అధ్యతన బుధవారం ఎగ్జిక్యూటివ్ కమిటి సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు పి.ఎన్.ఎన్. ఎన్.పి. శాస్త్ర మాట్లాడుతూ నారాచంద్రబాబు నాయుడు కార్యాలయం లో సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతూ కొన్ని హామీలు ఇవ్వడం జరిగిందన్నారు.

ముఖ్యం గా ఈ.హెచ్. ఎస్. కార్డుపై నగదు రహిత వైద్యసేవలు అందించడం, మెడికల్ క్లయిమ్ స్లాబ్ 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడం, జిల్లా పరిధిలో శాంక్షన్ పరిధి 50 వేల రూపాయల నుండి ఒక లక్షకు పెంచడం 60 రోజులలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఒక సమావేశం జరిపారు. కాని మూడు నెలలు దాటినా ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఎంతోమంది ఆర్థికంగా వెసులు బాటు లేక వైద్యం చేయించుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు . ఒక వేళ చేయించుకొన్న వారి బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడంతో ఎంతోమంది అప్పులపాలై బాధలు పడుతున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని,అలాగే వెంటనే పి.ఆర్.సి. కమీషన్ వేసి ఉగాది, రంజాన్ కానుకగా 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని మాకు రావలసిన డి ఆర్.పి .ఆర్ సి ఎరియర్స్ సొమ్ము ఎవరికి ఎంత వస్తుందో లెక్కలు కట్టి పి.పి.ఓ.స్లిప్ లో చూపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

జిల్లా అధ్యక్షులు కె. పద్మనాభం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాలిడేషన్ యాక్ట్ 1972 లోని జూన్ నెల ఒకటవ తేదిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ప్రక్కన పెట్టి, ఆర్థిక భారం పేరుతో 8 వ పి .ఆర్ .సి . కమీషన్ ఇచ్చే రిపోర్టును అమలు చేయడమనేది మా ఇష్టంగా పేర్కొనడం పెన్షనర్స్ గొడ్డలిపెట్టులాంటిదని పేర్కొంటూ కేంద్రప్రభుత్వం దానిని ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు.


ఈ సమావేశంలో 47 మంది సభ్యులు, ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి. నూకరాజు మరియు రాష్ట్రకార్యవర్గ సభ్యులు అయిన తాతరావు, ఇబ్రహీం, శేషగిరి మొదలైనవారు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# మెగా రక్తదాన శిబిరం




జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 4.. జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్ డా. దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో జంతుశాస్త్ర విభాగం ఆద్యాపకుడు పి.శ్రీనివాస రావు,కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఘనంగా మరియు సీసీపీడీసీ కాక్రటరీ) విజయవంతంగా నిర్వహించబడింది. ఈ రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా సీపీడీసీ కార్యదర్శి దేవరపల్లి సత్యనారాయణ మూర్తి రిసోర్స్ పర్సన్ గా రోటరీ బ్లడ్ బ్యాంక్ నుండి విచ్చేసిన డా.పి. కామరాజు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ మరియు ముఖ్య అతిథి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు మాట్లాడుతూ రక్త దానం అత్యున్నత మానవ సేవ అని పేర్కొన్నారు, ఒక యూనిట్ రక్తం అనేక ప్రాణాలను రక్షించగలదని, విద్యార్థులకు రక్తదానం యొక్క సామాజిక ప్రాముఖ్యతను వివరించి, యువత ముందుండి సేవాభావంతో ముందుకు రావాలని ప్రేరేపించారు. ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను రక్షించే మహోన్నత సేవ అని, రక్తానికి ప్రత్యామ్నాయం లేదని అది మనుషుల నుండే లభిస్తుందని తెలిపారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వస్తే రక్త కొరత సమస్య గణనీయంగా తగ్గుతుందని తెలియజేశారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక భాధ్యతను పెంపొందిస్తాయని, కళాశాల ప్రిన్సిపాల్ను అభినందిస్తూ విద్యార్థులను ఉత్తేజపరిచారు. రిసోర్స్ పర్సన్ డా.పి. కామరాజు రక్తదానం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరంపై వివరించారు. రక్తదాతలకు సర్టిఫికెట్ మరియు గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటు ప్రతి దాతకు ఒక లక్ష రూపాయల బీమా రక్షణ కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వయంగా ముందుగా రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. బోధన మరియు బోధనేతర సిబ్బంది. అలాగే సుమారు 29 మంది విద్యార్థులు రక్తదానం చేసి సేవాభావాన్ని చాటారు. ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించిన జంతుశాస్త్ర విభాగాన్ని కళాశాల యాజమాన్యం అభినందించింది.

## స్వచ్ఛ సర్వేక్షణలో అత్యుత్తమ ర్యాంక్ సాధాన లక్ష్యంగా కార్పొరేషన్ చర్యలు
### - కమిషనర్ సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 4..** పట్టణ స్వచ్ఛ సర్వేక్షణలో కాకినాడ నగరానికి అత్యుత్తమ ర్యాంక్ సాధించేందుకు నగర ప్రజలు, వ్యాపారస్తులు, ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ కోరారు. ఈ మేరకు బుధవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో స్వయం సహాయక బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ ప్రాముఖ్యత, నగర పరిశుభ్రత ప్రమాణాలు, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై కమిషనర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించారు. మన కాకినాడ నగరాన్ని క్లిన్ సిటీగా తీర్చిదిద్దడంలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు.

ప్రతి సంఘ సభ్యులు తమ తమ వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ పరిసరాల పరిశుభ్రత, త్రాగునీటి స్వచ్ఛత, చెత్త నిర్వహణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. అలాగే ప్రజలు తమ సమస్యలను వెంటనే తెలియజేయడానికి ఉపయోగపడే 'పురమిత్ర' యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు. స్వచ్ఛతకు ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని, సమిష్టి కృషితోనే ఉత్తమ ర్యాంక్ సాధ్యం అవుతుందని కమిషనర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, టిపిఆర్డీ శైలజ, ఈగల్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని...
## సైబర్ నేరాలపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ వై. లక్ష్మి ఆధ్వర్యంలో...
# మహిళలకు అవగాహన సదస్సు




**కాకినాడ (మనసులో మాట) మార్చి 4..** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వ తేది ని పురస్కరించుకుని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు సిడిపిఓ వై లక్ష్మి ఆధ్వర్యంలో కరప మండలం పెద్దారపుపాడు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మార్చి రెండవ తారీకు నుంచి మార్చి20 తారీకు వరకు సైబర్ నేరాలు మరియు పోక్సో చట్టం గురించి, మొబైల్ ఫోన్ వాడకం, బ్యాంకింగ్ లావాదేవీలు, మొదలైన వాటి గురించి మహిళలకు అవగాహన కల్పించడం జరుగుతుంది.

సిడిపిఓ వై లక్ష్మీ మాట్లాడుతూ మహిళలందరూ కూడా తమ పిల్లలను మొబైల్ వాడకం నుండి రక్షించాలని సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకింగ్ లావాదేవీలు చేసినప్పుడు ఎటువంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కుటుంబాన్ని నడిపించే బాధ్యత స్త్రీలదినని అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ చిన్న బాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు బాలికకు,21 సంవత్సరాలు బాలుడుకు వివాహ వయసుగా బాల్య వివాహ నిరోధక చట్టం 2006 నిర్ణయించబడిందని ఆ వయసులోపు ఎవరైనా వివాహం చేసుకుంటే పడే శిక్షల గురించి మరియు ఫోక్సో చట్టం గురించి అలాగే డిపార్ట్మెంట్ అందించే సేవలు గురించి మాట్లాడటం జరిగింది. హెల్త్ సూపర్వైజర్ రమణ రమణారావు మాట్లాడుతూ స్త్రీలు అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. అంగన్వాడి సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ సెక్టార్ పరిధిలో ప్రతి అంగన్వాడి పాఠశాలలో ఉన్న పిల్లలకు సరైన పౌష్టికాహారం ఆటపాటలతో కూడిన విజయం నేర్పించడమే మా పాఠశాల యొక్క ఉద్దేశమని చెప్పారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థినీ విద్యార్థులకు బాల్యవివాహాలు మరియు బాలికల విద్యా అలాగే బాలల హక్కులు మరియు ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. బాల బాలికలచే బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ రాలి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిఎంఎస్ కే భామరాజు పారా లీగల్ వాలంటీర్స్ అబ్దుల్ మరియు మల్లికార్జున, అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్స్ ఏఎన్ఎం ఎమ్మెల్హెచ్పి, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.




## సైబర్ మోసాలా పై మహిళలలు, బాలికలకు అవగాహన

**రాజోలు మార్చి 04 మనసులోమాట:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజుల మండలం శివకోటి శ్రీ లక్ష్మీనరసింహ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సైబర్ మసాలా పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, సైబర్ భద్రత & డిజిటల్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైనాల శ్రీనివాస్, సీడీపీఓ సిహెచ్. ఇందిర, సూపర్వైజర్లు ఎస్.కె.మునిషా, జి.సరస్వతి, అంగన్వాడి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా తోట శ్రీరాంజీ
# పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 4..** మాజీ మంత్రి,మాజీ పార్లమెంట్ సభ్యుడు జగ్గంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం తనయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగశీ ప్రధాన కార్యదర్శి,ఉభయగోదావరి జిల్లాల స్టూడెంట్ విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ పుట్టినరోజు వేడుకలు అభిమానులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా తోట శ్రీరాంజీ ని కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా,కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సగర సంగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి, జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కాపవరపు వరప్రసాద్,కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు రావుల సురేష్ కుమార్, జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నక్కిరెడ్డి సుధాకర్, గొన్యాల కృష్ణార్జున్ అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేట్లపాలెం ప్రమాద ఘటనలో
# మరో ముగ్గురు మృతి





**సామర్లకోట (మనసులో మాట) మార్చ్ 5;** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం లో శనివారం జరిగిన బాణాసంచా పరిశ్రమ ప్రమాద ఘటనకు సంబంధించి మరో ముగ్గురు బుధవారం మృతి చెందారు. ప్రమాదం జరిగిన నాటినుండి చికిత్స పొందుతున్న బాధితుల్లో వేట్లపాలెం సామర్లకోటకు చెందిన కాతే ఈటి శ్రీను చిటికెల లక్ష్మి పల్లపాటి వీర శ్రీనివాస్ బుధవారం మృతి చెందారు. సామర్లకోట వేట్లపాలెం గ్రామాలు శాఖ సముద్రంగా మారాయి. ప్రమాద ఘటనపై కఠిన చర్యలు చేపట్టాలని. బాధితు కుటుంబాలను పూర్తిస్థాయిలో ప్రభుత్వము ఆదుకోవాలని స్థానికులు బాధిత కుటుంబ సభ్యులు, ప్రజలు కోరుతున్నారు

## జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు
# సాధారణ కార్యక్రమం కాదు



**పల్నాడు, మార్చి 4, (మనసులో మాట):** జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం సాధారణ కార్యక్రమం కాదని ఒక మహా ఉద్యమం అని క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు భరోసా కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని జనసేన నాయకులు పగడాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బెల్లంకొండ మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి టెంపుల్ ఎదురుగా జనసేన క్రియాశీలక పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొదటి సభ్యత్వం గాండ్ల వెంకట సుబ్బయ్య ,రెండవ సభ్యత్వం మౌలాలి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 రూపాయల తో సభ్యత్వం చేసుకొంటే 5 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పించడం ద్వారా కార్యకర్త కుటుంబానికి ఆర్థిక రక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ చేపట్టారన్నారు. పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు జనసేన అండగా ఉంటుందని ఆసక్తి ఉన్న యువత మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నాయకులుగా ఎదగాలని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కృషి నిబద్ధత ఆధారంగా ఎదిగే వేదిక జనసేన కల్పిస్తుందన్నారు. క్రమశిక్షణతో సేవాస్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు బైసు వెంకటరావు, నామాల బ్రహ్మనాయుడు, వేణు,సుభాని, ఈసూబ్, దీపాల కోటేశ్వరరావు,మందలనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గా ధరణి అధినేత రమణారావు నియామకం

**కాకినాడ (మనసులో మాట) మార్చి 4..** రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గా కాకినాడకు చెందిన ప్రముఖ సంఘ సేవకులు ఆధ్యాత్మిక చింతనాపరులు క్రెడాయ్ కాకినాడ చాప్టర్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ధరణి కన్స్ట్రక్షన్స్ అధినేత అయిన టి. వి. రమణరావును నియమించారు, రమణ రావు 2026- 27 రోటరీ క్యాలెండర్లో వివిధ కార్యక్రమాలను చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించుకుంటూన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్గా బాధ్యతలు చేపడుతున్న విజయవాడకు చెందిన ప్రముఖ సంఘ సేవకులు గుప్తా శ్రీరామ్ పరిపాలనా సౌలభ్యం నిమిత్తం అసిస్టెంట్ గవర్నర్లను నియమించారు వారి టీమ్ లో కాకినాడ రోటరీ క్లబ్ కాకినాడ పూర్వాధ్యక్షులు ధరణి కన్స్ట్రక్షన్స్ అధినేత టి. వెంకట రమణారావును నియమిస్తూ ఆదేశాలు చేరి చేశారు. విరి ఆధ్వర్యంలో కాకినాడ రోటరీ క్లబ్, కాకినాడ సెంట్రల్ రోటరీ క్లబ్, కాకినాడ ఎలైట్ రోటరీ క్లబ్, కాకినాడ రోటరీ స్మార్ట్ సిటీ క్లబ్ తోపాటు పెద్దాపురం రోటరీ సామ్రాజ్య క్లబ్బులు ఉన్నాయి. ఈ సంవత్సరం జూలై 1 నుండి వచ్చే సంవత్సరం జూన్ 30 వరకు రమణా రావు రోటరీ అసిస్టెంట్ బాధ్యతలను నిర్వహిస్తూ తనకు అప్పుచెప్పిన బాధ్యతలను తన పరిధిలో ఉన్న ఐదు క్లబ్ లకు చెందిన క్లబ్ కార్యవర్గం మరియు సభ్యుల అందరితోనూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రోటరీ గవర్నర్ శ్రీరామ్ సూచించిన సేవా కార్యక్రమాల విజయవంతానికి అవసరమైన సూచనలను సలహాలను అందజేస్తారు.

రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుప్త శ్రీరామ్ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన శ్రీకారం అసిస్టెంట్ గవర్నర్ల శిక్షణ శిబిరంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ బాధ్యతలు స్వీకరించిన టి. వి. రమణా రావు ప్రసంగించారు. కాకినాడ రోటరీ క్లబ్ లో పుష్కరం కాలం వివిధ విభాగాల కు చెందిన కమిటీ బాధ్యతలను చేపట్టి సమర్థవంతంగా నిర్వహించడమే కాక వాటికి మంచి గుర్తింపు మరియు పేరు తీసుకొచ్చారు రోటరీ క్లబ్ కాకినాడలో టిక్కు సూచనల మేరకు సభ్యత్వాన్ని స్వీకరించిన కొద్ది కాలంలోనే ఆ క్లబ్ అధ్యక్షత బాధ్యతలను చేపట్టి విజయవంతంగా సంవత్సరం కాలం పాటు క్లబ్బు ను ప్రగతి మార్గమును నడిపించారు అనేక అవార్డులు కూడా స్వీకరించారు. రోటరీ క్లబ్ కాకినాడలో యూత్ సర్వీసెస్, కమ్యూనిటీ సర్వీసెస్ విభాగాలలో బాధ్యతలు చేపట్టి పాఠశాల వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడలలో అనేక పోటీలను నిర్వహించి మంచి ప్రశంసలు పొందారు.

## గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద ముమ్మర వాహన తనిఖీలు






**పిఠాపురం( మనసులో మాట) మార్చి 4 :** గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని బీటీ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ తనిఖీల్లో ప్రధానంగా డ్రింక్ అండ్ డ్రైవ్పై దృష్టి సారించారు. బ్రెత్ అనలైజర్ల ద్వారా వాహనదారులకు శ్వాస పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.

అలాగే "వాష్, గో" కార్యక్రమంలో భాగంగా వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శాస్త్ర విజ్ఞానం పట్ల విద్యార్థులకు అవగాహన పెంచండి

### - డీఐ బీ దిలీప్ కుమార్ - ముగిసిన మండల స్థాయి విజ్ఞాన వారోత్సవాలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానం పట్ల మక్కువ పెంచడానికి జాతీయ సైన్స్ దినోత్సవం నుండి మార్చి ఆరవ తేదీ వరకు విజ్ఞాన వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ తెలిపారు. స్థానిక ఎస్ కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం మండల స్థాయి విజ్ఞాన వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..ఇండియన్ స్పేస్ టెక్నాలజీపై పోస్టర్ ప్రెజెంటేషన్, సైన్స్ లో మహిళల పై క్విజ్ పోటీ (జాతీయ సైన్స్ దినోత్సవం 2026 థీమ్), సైన్స్ - టెక్నాలజీపై చర్చా పోటీ - సుస్థిర అభివృద్ధికి కీలకం, ఫ్యాన్సీ డ్రెస్ (శాస్త్రవేత్తలు), రోజువారీ జీవితంలో సైన్స్ పై సెమినార్..ఈ అయిదు అంశాలపై పోటీలు నిర్వహించామని తెలిపారు. విజేతలను జిల్లా స్థాయికి పంపిస్తామని దిలీప్ కుమార్ తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన విజేతలు..ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో..

ప్రాథమిక స్థాయిలో.. కుమార్ ఆనంద్ (తుమ్మలావా మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్), సెకండరీ స్థాయిలో ఎం నాగశ్రీ నిత్య (ఎస్ కె వి టి ప్రభుత్వ ఉన్నత పాఠశాల) విజేతలుగా నిలిచారు. పోస్టర్ ప్రజెంటేషన్ లో..ఎస్ డైమండ్ సిద్దు (సిటీ మున్సిపల్ ఉన్నత పాఠశాల), సైన్స్ టాపిక్ సెమినార్ లో..ఎం నిహాల్ షణ్ముఖ తేజ్ (ఎస్ కె విటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల), నిత్యజీవితంలో సైన్స్ సెమినార్ అంశంలో ఉపాధ్యాయ కేటగిరిలో..

ఎన్ఎస్ బీ ప్రభుత్వ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు వరహాగిరి కృష్ణమోహన్, క్విజ్ పోటీలో..నెహ్రూ నగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులు పీ సర్థిష్, బీ కృష్ణ హేమంత్, బీ అఖిల్ విజేలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె వి టి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎంవీఎం సుబ్రహ్మణ్యం, సీఆర్ఎంటీలు జయంతి శాస్త్రి, జే శ్రీనివాసరావు, పబ్బినీడి ప్రసాద్, కుమారి, ఇందిర, కోటేశ్వరి, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సేంద్రియ విధానంలో సాగుచేసిన ఉత్పత్తులకు బ్రాండింగ్ ఇమేజ్ పెంచాలి

### - ఆన్లైన్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలకు ప్రత్యేక వెబ్సైటు పోర్టల్ ప్రారంభించాలి
### - ఫుడ్ సేఫ్టీ అథారిటీ అనుమతి తీసుకునే విధానంపై రైతులకు అవగాహన కలిగించాలి
### -రైతులతో ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ...




**ఏలూరు, మార్చి , 4 (మనసులో మాట)..** ఏలూరు జిల్లాలో సేంద్రియ విధానంలో సాగు చేసిన ఉత్పత్తులకు బ్రాండింగ్ ఇమేజ్ ని పెంచి ఆన్లైన్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలకు ప్రత్యేక పోర్టల్ ప్రారంభించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం ఏలూరు జిల్లా సహజ మరియు సేంద్రిక వ్యవసాయ ఉత్పత్తుల ఆన్లైన్ విక్రయాలపై రైతులతో అవగాహన కార్యక్రమంలో రైతుల ఉత్పత్తులను పరిశీలించి, వారి సమస్యలను గురించి కలెక్టర్ రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మరింత మెరుగైన ధర లభించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా సాధ్యమన్నారు. రైతులను ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేలా అవగాహన కలిగించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలలో మంచి అవగాహన ఉందని, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకన్నా ఎక్కువ ధర లభిస్తున్నదన్నారు. వాటికి మరింత లాభం చేకూర్చేలా ఆన్లైన్ ద్వారా అమ్మకాలు పెంచేలా ఏలూరు జిల్లా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకలకు ఆన్లైన్ పోర్టల్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో జిల్లాలోని రైతులు సేంద్రియ ఉత్పత్తులైన వంట నూనె, కొబ్బరి నూనె, వంట దినుసులు, హోమ్ మేడ్ చాకొలేట్, బెల్లం ఉత్పత్తులు, ఆహార పొడులు, తదితర ఉత్పత్తులకు ఫుడ్ సేఫ్టీ అథారిటీ ద్వారా అనుమతి తీసుకునే విధానంపై రైతులకు అవగాహన కలిగించి, అనుమతులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం నుండి వెళ్లే రైతులు తమ ఉత్పత్తులకు ఆన్లైన్ మార్కెటింగ్ సౌకర్యాలపై స్పష్టమైన అవగాహనతో వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా వినియోగదారులకు నేరుగా రైతులు తమ ఉత్పత్తులు వినియోగించుకునేలా ఆన్లైన్ మార్కెటింగ్ విధానం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## విద్యుదాఘతానికి గురై చికిత్స పొందుతున్న ఇద్దరు విద్యార్థులు

### - పరామర్శించిన మాజీ ఎంపీ మార్గాని భరత్
### - వరుస ఘటనలతో ప్రజలు విలవిల...పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** స్థానిక అనుశ్రీ థియేటర్ వద్ద గల ట్రైనింగ్ కాలేజీ ప్రాంగణంలో ఉన్న పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విద్యుదాఘాతానికి గురయ్యారు. దానవాయిపేట సురక్ష హాస్పిటల్ లో 15 వ వార్డుకు చెందిన ఎన్ రమేష్, దివాన్ చెరువు కేశవ హాస్పిటల్ లో 27 వ వార్డుకు చెందిన ఉజ్వల ఈశ్వర సాయి చికిత్స పొందుతున్నారు. పాఠశాల నిర్వహణ సమయంలో ఈ ఇద్దరు విద్యార్థులు మామిడి కాయలు కోసేందుకు బయటకు వచ్చారు. ఉపాధ్యాయులు తిడతారని గోడ దూకే క్రమంలో ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. విద్యా శాఖ అధికారులు వచ్చి తలొక పది వేల రూపాయలు వైద్య ఖర్చులకు ఇచ్చి వెళ్లిపోయారని బాధిత తల్లిదండ్రులు చెబుతున్నారని మాజీ ఎంపీ భరత్ తెలిపారు. ఇక్కడ వీళ్ల పరిస్థితి ఎంత దారుణం అంటే ప్రైవేట్ ప్రదేశాలలో కూడా గాయాలయ్యి చికిత్స పొందుతున్నారని, ప్రతిపక్ష హోదాలో తాము తెలుసుకుని వస్తె తప్ప ఎవరికీ తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరు పట్ల భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారితో మాజీ ఎంపీ మాట్లాడారు. ఈ విద్యార్థులకు ప్రభుత్వం తరపున వైద్య సహాయం అందించాలని, లేకపోతే సహించేది లేదని హెచ్చరించారు. మొన్న కల్తీ పాల ఘటన, వేట్లపాలెం బాంబు పేలుడు ఘటన, రెండు రోజుల క్రితం ఈ విద్యార్థుల ఘటన.. అసలు కూటమి ప్రభుత్వ ఏమి చేస్తోందని ప్రశ్నించారు. బాధితుల కష్టాలు పట్టవా.. కనీసం పట్టించుకోరా..అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ విద్యార్థులకు అండగా నిలవాలని భరత్ డిమాండు చేశారు. చెప్పిన వెంటనే పీతా రామకృష్ణ మిత్ర బృందం, వంగల మహాలక్ష్మి, దుర్గారావు, 29 వార్డు ఇంచార్జి మునీశ్వరరావు, రేగుళ్ళ శ్రీధర్ లు చూపించిన చొరవ పట్ల భరత్ వారిని ప్రశంసించారు.

## జగ్గంపేటలో ఘనంగా విద్యుత్ 'లైన్ మ్యాన్ దివాస్' వేడుకలు






**జగ్గంపేట (మనసులో మాట) మార్చ్ 4..** కాకినాడ జిల్లా జగ్గంపేటలోని మండలం విద్యుత్ కార్యాలయంలో ఏఈ మాధురి ఆధ్వర్యంలో లైన్మ్యాన్ దివాస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండల పరిధిలోని లైన్మెన్ లతోపాటు పలువురు విద్యుత్ ఉద్యోగులను ఏఈ మాధురి ఆధ్వర్యంలో పూలమాలలు,శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏఈ మాధురి మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ప్రాణాలకు తెగించి నిరంతరం సేవలు అందిస్తున్న ఫ్రంట్లైన్ యోధులైన లైన్మెన్ల సేవలను గుర్తించి వారిని గౌరవించడం లైన్మ్యాన్ దివాస్ ముఖ్య ఉద్దేశం అని ఆమె అన్నారు. ప్రతి లైన్మ్యాన్ నిత్యం భద్రతా పరికరాలు ఉపయోగించుకుంటూ సురక్షితంగా పని చేయాలని సూచించారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు లైన్మెన్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.



## దివంగత టిడిపి నేత వరుపుల రాజాకు ఏలేశ్వరంలో ఘన నివాళి



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 4..** దివంగత ప్రతిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్, ఆప్కాబ్ వైస్ చైర్మన్ వరుపుల రాజా మూడో వర్ధంతిని ఏలేశ్వరం మండలం లోని పలు గ్రామాలలో టిడిపి శ్రేణులు ఘనంగా బుధవారం నిర్వహించారు. జే అన్నవరం గ్రామంలో సీనియర్ టిడిపి నేత అలక్ రాజు ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఏలేశ్వరం పట్టణములో బోదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి)ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బొదిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ దివంగనత వరుపుల రాజా పేద ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు అంతేకాక ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతిపాడు గ్రామంలో పేద ప్రజలకు వైద్య సహాయం నిమిత్తం ప్రత్యేక కార్యక్రమాలతో పాటు వారికి అత్యున్నత వైద్యులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులతో సహా అందించే వారన్నారు. అలాగే ప్రముఖ కంటి వైద్య నిపుణులతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించే వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ మోదీ నారాయణస్వామి మాట్లాడుతూ వరుపుల రాజా తనకు అత్యంత సన్నితుడని ఆయన లేని లోటు వర్ణించలేదని అన్నారు ఆయన ప్రతి సంవత్సరం విద్యార్థులకు జరిగే వార్షిక పరీక్షలకు ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పెన్నులు పెన్సిళ్లు అందించే వారన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు రాజాకు ఆత్మ శాంతి కలగాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం స్థానిక ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పాలు పంచారు.

అదేవిధంగా ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ వైభోగుల సుబ్బారావు ఆధ్వర్యంలో దివంగత నేత వరుపుల రాజా చిత్రపటానికి బుధవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వరుపుల రాజా ప్రత్తిపాడు నియోజవర్గంలో శంఖవరం ఏలేశ్వరం రౌతులపూడి ప్రత్తిపాడు మండలాల పరిధిలో ఉన్న పేద ప్రజలకు ప్రతి సంవత్సరం చేసే సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా స్మృతించుకున్నారు. ఆయన చేసిన అనేక సేవా కార్యక్రమాలలో ప్రజలు ఎంతో మంది లబ్ది పొందాలని వైభోగుల వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన వాకాడ కనకరాజు అప్పారావు కోరాడ శివ రేఖ గంగాధర్ సుంకర రాజు మువ్వల మువ్వల గంగరాజు కాటమస్వామి పి సోమరాజు షేక్ సత్తార్ బాబు వాకాడ రాజా కేసును గుర్తు వీరబాబు కూరకూర చంటి పెనుగొండ శ్రీను సేనాపతి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను అరికట్టడానికి విజిబుల్ పోలీసింగ్

### ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలి



**పల్నాడు, మార్చి 4 (మనసులో మాట):** నేరాలను అరికట్టడానికి విజిబుల్ పోలీసింగ్ ,ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని ట్రైనీ ఐపీఎస్ నిరంజన్ అన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం 5 గంటల నుండి పల్నాడు జిల్లా నరసరావుపేట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద, శివుడు బొమ్మ వద్ద, గడియార స్తంభం వద్ద, రైల్వే స్టేషన్ రోడ్డు నందు ట్రైనీ ఐపీఎస్ నిరంజన్, నరసరావుపేట ఇన్చార్జి డీఎస్పి ఎం. హనుమంతరావు , నరసరావుపేట 1వ పట్టణ సిఐ ఫిరోజ్, నరసరావుపేట 2వ పట్టణ సిఐ ప్రభాకర్, నరసరావుపేట రూరల్ సిఐ సుబ్బారావు,ట్రాఫిక్ సిఐ లోకనాథం పోలీసు అధికారులు,సిబ్బందితో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుచున్నది. ప్రజలకు భద్రతపై భరోసా కల్పిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సమాజంలో జరిగే వ్యక్తిగత, ఆర్థిక, భద్రత పరమైన నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగిస్తూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్ సి హెచ్ ఓ లు ముఖ్యమైన కూడళ్ళలో, ప్రజలతో రద్దీగా ఉండే ప్రదేశాలలో విజుబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, దీనివలన నేరాలు నియంత్రించవచ్చునని తెలిపారు. ప్రజలు సంఘముగా, సంఘటితంగా ఉన్నప్పుడే ఉత్తమ ఫలితాలను సమిష్టిగా సాధించగలరనీ, అప్పుడు సంఘ అభివృద్ధితో పాటు స్వీయ అభివృద్ధి కూడా జరిగి సమాజంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయని తెలిపారు.

కావున ప్రజలు పోలీస్ వారితో సమన్వయం కలిగి వారి శాంతి భద్రతల పరిరక్షణ కొరకు వారి ఆజ్ఞలను, సూచనలను పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం, గంజాయి, గుట్కా, ఇతర నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాను అరికట్టనున్నట్లు తెలిపారు.మహిళల కళాశాలలు, బాలికల పాఠశాలలు,బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లు ముఖ్యమైన కూడళ్ళలో పెట్రోలింగ్ గస్తీ పటిష్టంగా నిర్వహించనున్నట్లు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిల పై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.కొందరు వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల నియమ నిబంధనలు పాటిస్తూ సరైన మార్గంలో వెళుతున్న వాహనదారులు పాదచారులు కూడా ప్రమాదానికి గురి కావాల్సి వస్తుందని, కావున తరచు ముఖ్యమైన కూడళ్ళలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకొని మరోసారి మద్యం సేవించి వాహనం నడపకుండా వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

అదేవిధంగా ఓవర్ లోడింగ్ హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారి మీద మోటారు వాహనాల నూతన చట్టాల ప్రకారం అపరాధ రుసుం విధిస్తున్నట్లు తెలిపినారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రవీణ్ కృషి

# అభినందనీయం

### అంతర్జాతీయ బ్రాహ్మణ సమాఖ్య దక్షిణ ప్రాంత మాజీ ఉపాధ్యక్షులు నాగేశ్వర శర్మ

**పల్నాడు, మార్చి 4, (మనసులో మాట):** పెదకూరపాడు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ చేస్తున్న కృషి అభినందనీయమని అంతర్జాతీయ బ్రాహ్మణ సమాఖ్య దక్షిణ ప్రాంత మాజీ ఉపాధ్యక్షులు, పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పీసపాటి నాగేశ్వర శర్మ అన్నారు. బుధవారం అమరావతిలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో నాగేశ్వర శర్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రవీణ్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిర్వహిస్తున్న వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో దిగ్విజయంగా కొనసాగడంతో ప్రతిపక్ష పార్టీల నాయకుల గుండెల్లో గుబులు మొదలైందని అన్నారు. గతంలో ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారాన్ని ప్రజల సమక్షంలో సంబంధిత అధికారులతో వెంటనే పరిష్కారం మార్గం చూపుతున్నారని సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చూపుతున్న చొరవకు నియోజకవర్గ ప్రజలందరూ పార్టీలకతీతంగా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగానే స్థానిక అధికార పార్టీ నాయకుల సిఫార్సుతో పని లేకుండా అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఆయా సమస్యలు వెంటనే పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమం రాష్ట్రంలో గుర్తింపు సాధించి నియోజకవర్గ ప్రజలు మరల మరోసారి ప్రవీణ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని నాగేశ్వర శర్మ అన్నారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్ కు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. అలాగే పుణ్యక్షేత్రంగా, అంతర్జాతీయ పర్యాటక క్షేత్రం గా గుర్తింపు పొందిన అమరావతిని అభివృద్ధి చేసేందుకు వందల కోట్ల రూపాయల నిధులతో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు సాధించటం ఖాయమని నాగేశ్వర శర్మ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## 49వ గుడారాల పండుగకు సకల ఏర్పాట్లు



**పల్నాడు, మార్చి 4, (మనసులో మాట):** అమరావతి మండలంలోని లేమల్లె గ్రామంలో హోసన్నా మినిస్ట్రీస్ వారు నిర్వహించే జాతీయ 49వ గుడారాల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని పాస్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం టెంట్లు తాటాకు పందిళ్లు ఏర్పాటు చేశామన్నారు. గురువారం సాయంకాలం నుంచి ప్రార్థనలు జరుగుతాయన్నారు. గుడారాలకు వచ్చే భక్తుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రైలు ఏర్పాటు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం రాత్రి 11 గంటలకు కల్పించిందని తెలిపారు. వైద్య సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేశారన్నారు. లక్షలాదిమంది క్రైస్తవ భక్తులు గుడారాల పండుగలో పాల్గొంటారని ఆయన అన్నారు. 12 ప్రాంతాల్లో పోలీసు ఠానాలు ఏర్పాటు చేశారన్నారు. ఆ దేవదేవుని స్తుతించేందుకు ప్రార్థన ద్వారా మహిమ పరిచేందుకు దైవ సేవకులు ఉపదేశించేందుకు రానున్నారని అన్నారు. ఈ గుడారాల పండుగల ద్వారా నిర్వహించే ప్రాంతంలో వేలాదిమంది క్రైస్తవులు పాల్గొని ప్రభువైన యేసు దీవెనలు పొందాలని ఆయన కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు

**- జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో..**

**- మహిళల భద్రత, సాధికారత, బాలికలకు ఆత్మ రక్షణ సంబంధించి మెలకువలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు**






**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 4:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ స్కూళ్లు, కాలేజీలలో ఈ కార్యక్రమాలను పోలీసు శాఖ నిర్వహిస్తోంది. మహిళల భద్రత, సాధికారతపై విస్తృత అవగాహన కల్పించి, బాలికలకు ఆత్మ రక్షణ సంబంధించి మెలకువలు నేర్పించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం (డ్రగ్స్) వల్ల కలిగే అనర్థాలు, పోక్సో చట్టం, రోడ్డు భద్రత నియమాలు, మహిళా భద్రత మరియు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నూతన చట్టాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు కరాటే మాస్టర్లు ప్రత్యక్షంగా వివిధ రకాల స్వీయ రక్షణ పద్ధతులను ప్రదర్శిస్తూ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ మహిళా దినోత్సవం వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు మహిళల్లో శక్తి, మానసిక స్థైర్యం, స్వీయ రక్షణ సామర్థ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. చదువుతో పాటు శారీరక దృఢత్వం కూడా ఎంతో ముఖ్యమని, కరాటే తదితర మార్షల్ ఆర్ట్స్ వంటి శిక్షణలను నేర్చుకోవడం ద్వారా తమ భద్రతను మరింత బలోపేతం చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థినులు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించడం, ప్రమాదకర పరిస్థితుల్లో వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులకు సమాచారం అందించడం, అలాగే మహిళల కోసం ఏర్పాటు చేసిన డయల్ 112 లేదా శక్తి యాప్ వంటి అత్యవసర సేవలను వినియోగించుకోవాలని ఎస్పీ నరసింహ కిశోర్ సూచించారు.

### వివిధ కేసుల్లో పోలీసులు విచారణలో

# వయోవృద్ధులకు ఇబ్బంది కలిగించరాదు

**- కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బుద్ధరాజు సత్యనారాయణరాజు**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 4** .. వివిధ న్యాయ స్థానాలలో విచారణ సమయంలో వయోవృద్ధులను మానసిక వేదనకు గురి చేయరాదు అంటూ సుప్రీంకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ గీత మిట్టల్ పేర్కొనడం హర్షణీయమని కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. బుధవారం రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వాంగ్మూలాల నమోదు సమయంలో వయోవృద్ధులను మానసిక వేదనకు గురి కాకుండా సురక్షిత ,స్నేహపూర్వక వాతావరణంలో విచారించాలంటూ సూచనలు చేశారని అన్నారు. వాంగ్మూల సమయంలో సాక్షులు నిందితులను నేరుగా ఎదుర్కోకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని కూడా మిట్టల్ సూచించారని అన్నారు . వయోవృద్ధులు వేచి ఉండేందుకు గదులు ఏర్పాటు చేయడంతో పాటు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కూడా కల్పించాలంటు మిట్టల్ సూచించారని బుద్ధరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గిడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**అయినవిల్లి (మనసులో మాట) మార్చి 4 :** గత రెండు దశాబ్దాలుగా శిథిలావస్థలో ఉన్న ముక్తేశ్వరం జగన్నాథపురం రోడ్డు ను ఈ గండవరం నియోజకవర్గం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చొరవతో 2.20 కోట్ల రూపాయలు నిధులతో మంజూరు చేయచి నాలుగు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించి నందుకుగాను అయినవిల్లి మండలం కూటమి నాయకులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసిఆనందోత్సవాలు జరుపుకున్నారు. బుధవారం ముక్తేశ్వరం రోడ్ సెంటర్లో ఆయన చిత్రపటానికి జనసేన నాయకుడు మద్దా చంటి ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఆనదోత్సవాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలో ఎంతమంది ఎమ్మెల్యేలు వచ్చినా జగన్నాథపురం రోడ్డును మాత్రం ఎవరూ పట్టించుకోలేదని దీంతో ఆరోడ్డున వెళ్ళే వారు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. గిడ్డి సత్యనారాయణ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నియోజకవర్గంలో రెండేళ్లలో 200 కోట్ల రూపాయలతో రోడ్లు అభివృద్ధి చేశారని దీనితో నియోజకవర్గంలో 80 శాతం రోడ్లు పూర్తయ్యాయన్నారు. కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్దే ధ్యేయంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే గిడ్డ సత్యనారాయణ పి గన్నవరం నియోజవర్గ ఎమ్మెల్యేగా రావడం నియోజవర్గ ప్రజల అదృష్టమని అంబాజీపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ఎవరు ఎమ్మెల్యే వద్దకు వెళ్లినా తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను ప్రతి ఒక్కరు అభినందించాలని ఎంపిటిసి కల్లేపల్లి సుబ్బరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యపరాజు సత్తిబాబు రాజు మండల తెదేపా అధ్యక్షుడు వస్కా శ్యామ్ సరెళ్ళసత్యనారాయణ బిజెపి తెదేపా జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

### రైతులకు సమగ్ర సస్యరక్షణ లో

# మేలైన ఎరువులపై అవగాహన





**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 4..** ఏలేశ్వరం మండలం మద్రివీడు ,పరిమితడక జె.అన్నవరం,తూర్పు లక్ష్మీపురం , లింగంపర్తి,పేరవరం గ్రామాలలో ఉద్యాన అధికారి కె.దివ్యశ్రీ ఆధ్వర్యంలో , ఉద్యాన పంటలు,మామిడి , జీడిమామిడి లో సమగ్ర సస్యరక్షణ మరియు మేలైన ఎరువుల యాజమాన్య పద్ధతులు గూర్చి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ ఉద్యాన పంటలలో పాటించవలసిన ఎరువుల యామాన్యం గురించి వివరించారు. మామిడిలో రసం పీల్చే తామర పురుగులు , తేనే మంచు పురుగులు నివారణకు, వేప నూనె 5. మిల్లీలు , కార్బన్డిజం 1 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. డైమెథోయేట్ 2 ఎం ఎల్ లీటరు నీటికి చొప్పున కలిపి పూత మొదలయ్యే సమయంలో మరియు పిందె తయారు అయ్యే సమయంలో పిచికారీ చేయాలి .ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ , లేదా లామడా సైహలోత్రిన్ 2.0 మి.లీ +నీటిలో కరిగే గంధకం 3 గ్రా, పిప్రోనిల్ 2. మి లీ+ మాంకోజబ్ 3 గ్రా. పై మందులు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేస్తే చాలా రకాల పురుగులు నివారణ చేయబడతాయని తెలిపారు.

మామిడిలో పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి పిందె గోలీకాయల సైజ్ ఉన్నప్పుడు పిచికారి చేయటం వలన అధిక దిగుబడులు పొందవచ్చని వివరించారు. మామిడి కాయలకు కవర్లు (ఫ్రూట్ కవర్స్) కట్టుకోటం ద్వారా పండ్ల నాణ్యత పెరుగుతుందని వివరించారు . మామిడిలో పిందె ఏర్పడిన తర్వాత ఫిబ్రవరి రెండో వారం లో మొక్కకు 500 గ్రాముల యూరియా 750 గ్రాముల పోటాష్,500 గ్రాముల సూపర్ పాస్ఫేట్ చొప్పున ఎరువులు అందించాలని తెలిపారు .

జీడిమామిడి లో తేయాకు దోమ నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి లీ, పూత సమయంలో లామడా సైహలోత్రిన్ 2.0 మి.లీ , బటాణి గింజ దశలో ప్రొఫెనోఫాస్ 2 మి లీ, కార్బన్డిజం 1 గ్రా, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.

ఆయిల్ పామ్ తోటలలో యాజమాన్య పద్ధతులను వివరించారు .రసం పీల్చే రుగోస్ తెల్ల దోమ నివారణకు వేపనూనె అజాదిరాచాటిన్ 10000 పి పి ఎం మందును 1 ఎం ఎల్ లీటరు నీటికి చొప్పున కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారీ చేయాలన్నారు .నల్లకొమ్ము పురుగు నివారణకు మొవ్వులో 5-10 గ్రాములు ఫెర్టరా గుళికలు పెట్టుకోవాలని, లింగకర్షక ఎరలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అరటిలో దుంప పుచ్చు నివారణకు ప్రోపికనజోల్ మందును మొక్క మొదలు తడిచేలా పిచికారీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తోటలను పరిశీలించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,గ్రామ ఉద్యాన వ్యవసాయ సహాయకులు నిఖిల్ , సువర్ణ లత, నిఖిల్ వెంకటసాయి, నానిబాబు, రాజ్ కుమార్,దీప్తి , సింహాద్రి గ్రామ రైతులు పాల్గొన్నారు




## కేజీబీవీ స్కూల్లో కరాటే

# సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు

**- ఎటపాక పోలీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ**

**ఎటపాక( మనసులో మాట) మర్చి 4:** పోలవరం జిల్లా ఎటపాక మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్లో విద్యార్థినిలకు మార్చి 8వ తారీఖున మహిళ సాధికార వారోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు ఆధ్వర్యంలో కరాటే ట్రైనింగ్ ఇప్పించారు. మహిళ సాధికార వారోత్సవానికి విద్యార్థినిలకు భద్రాచలం నుండి కరాటే మాస్టర్ను పిలిపించి కేజీబీవీ స్కూల్లో డిఫెన్స్ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు, సబ్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పిఠాపురంలో ఘనంగా

# మహిళా దినోత్సవ వేడుకలు

**- సైబర్ మోసాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి: సిడిపిఓ దుర్గాదేవి**




**పిఠాపురం, మనసులో మాట మార్చి 4:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పిఠాపురంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక మండల సమైక్య కార్యాలయం నందు ఐసిడిఎస్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మహిళలు సైబర్ మోసాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఓటిపి లు చెప్పవద్దని, నకిలీ లింకులు మరియు వెబ్‌సైట్లలో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మి మోసపోవద్దని అవగాహన కల్పించారు.

**బాల్య వివాహాలు చేస్తే జైలు శిక్ష** జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ దుర్గారాణి మాట్లాడుతూ.. సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా లేదా సహకరించినా 'బాల్య వివాహ నిషేధ చట్టం 2006' ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితులకు రెండేళ్ల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిజిటల్ లిటరసీ కౌన్సిలర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే లక్ష్యంగా..

## పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**పిఠాపురం, మనసులో మాట మార్చి 4:** పిఠాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యవతి అధ్యక్షతన బుధవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం కీలక చర్చల మధ్య జరిగింది. పట్టణంలోని ప్రధాన సమస్యలపై కౌన్సిల్ సభ్యులు అధికారులను నిలదీశారు. ప్రధానంగా మూడు అంశాలపై సభ్యులు ముక్తకంఠంతో తమ గళాన్ని వినిపించారు.

1. రైతు బజార్ వినియోగంలోకి రావాలి:
పట్టణంలో భారీ వ్యయంతో నిర్మించిన రైతు బజార్ ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని, దానిని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సభ్యులు డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయినా వాడుకలోకి రాకపోవడం వల్ల ప్రజలకు, రైతులకు నష్టం జరుగుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బజార్ ను పలువురు వ్యక్తులు ఆక్రమించి గోదాములుగా వినియోగించుకుంటున్నారని తక్షణమే వారిని ఖాళీ చేయించి అద్దెకు ప్రతిపాదికన మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

2. చేపల మార్కెట్ నిర్లక్ష్యంపై ధ్వజం:
సుమారు రూ. 25 లక్షల ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి చేపల మార్కెట్‌ను నిర్మించినప్పటికీ, వ్యాపారులు ఇంకా రోడ్డుపైనే వ్యాపారాలు సాగించడంపై కౌన్సిలర్లు అధికారులపై మండిపడ్డారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని, తక్షణమే రోడ్డుపై వ్యాపారాలను నియంత్రించి మార్కెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించాలని కోరారు.

3. మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై చర్యలు:
సోమేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న మున్సిపల్ స్థలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అనధికారికంగా నాలుగు దుకాణాలు నిర్మించి అద్దెకు ఇచ్చుకుంటున్నారని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ ఆస్తులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని, ఆ దుకాణాలను వెంటనే స్వాధీనం చేసుకుని మున్సిపాలిటీకి అటాచ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ చట్టరీత్యా అక్రమ నిర్మాణదారులకు నోటీసులు అందజేశామని కోర్టు ద్వారా త్వరలోనే స్వాధీన పరుచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. కౌన్సిల్ సభ్యులు అలా వరకు నగేష్ రాయుడు శ్రీనుబాబులు చైర్పర్సన్ పోడియం ఎదుట బైఠాయించి అధికారులు ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నారని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జిల్లా యంత్రాంగం తక్షణమే పిఠాపురం మున్సిపల్ కార్యాలయం పై దృష్టి సారించి ప్రజల యొక్క ఆస్తులను రక్షించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

# ఐదుగురు దుర్మరణం

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
గురువారం 5 మార్చి 2026






**పలమనేరు మార్చి 5( మనసులో మాట):** రోడ్డు ప్రమాదంలో ఐదు మంది కర్ణాటక రాష్ట్రం చెందినవారు మృతి చెందడం జరిగింది. గంగవరం సీఐ రాంభూపాల్ కథనం మేరకు వివరాలు ఇలా.. కర్ణాటక రాష్ట్రానికి ఒకే కుటుంబానికి చెందిన ఐదు మంది నాగరాజు రావు( 60) జయంతి(48) కుసుమ(35) మోహన్ దాస్(53) పూజ(18) వీరందరూ కారులో బెంగళూరు నుండి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళుతుండగా పలమనేరు సమీపంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద చిత్తూరు వైపు వెళుతున్న లారీ వెనుక వైపు వస్తున్న కారు ఢీకొనడంతో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఐదు మంది అక్కడకక్కడే మృతి చెందినారు. విషయం తెలుసుకున్న వెంటనే గంగవరం సీఐ రాంభూపాల్ సహాయక చర్యలు చేపట్టారు. ఈ విషయం రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిత్తూరు ఎంపీ దుగ్గిమల్ల ప్రసాదరావు కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు రోడ్డుపై ఉన్న లారీని కారును ప్రక్కకు తీసివేశారు. కారులో ఇరుక్కుపోయిన శవాలను అతి కష్టం మీద వెలికి తీశారు. మృతదేహాలను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శవాలను వారి బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. గంగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## చిత్తూరు జిల్లా ఎస్పీని సన్మానించిన జై సింగ్



**పలమనేరు మార్చి 5( మనసులో మాట):** పలమనేరు పట్టణంలోని రాజస్థాన్ కు చెందిన మార్వాడీలు ఘనంగా హోలీ పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడే కు పసుపు కుంకుమ పూసి అక్కడ సంబరాలు చేసుకున్నారు. అనంతరం చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడే కి శాలువా కప్పి స్వీట్ అందించి హోలీ పండుగ శుభాకాంక్షలు పలమనేరు పట్టణానికి చెందిన జై సింగ్, తిరుమల తిరుపతి దేవస్థానానికి కూరగాయలు పంపిణీ చేసే కాపల్లి గ్రామానికి చెందిన రవీంద్రారెడ్డి తెలియజేశారు.



## ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**- ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**పెనుమూరు, మార్చి 5 (మనసులో మాట):** ఎదురు ఎదురుగా వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన పెనుమూరు మండలంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు పెనుమూరు మండలం స్వామి రెడ్డి పల్లి పంచాయతీ బట్టు వారి పల్లె గ్రామానికి చెందిన మునస్వామి కుమారుడు గోవిందు (45) తాసిల్దార్ కార్యాలయం వద్ద అర్జీలు రాస్తుంటాడు. బుధవారం మధ్యాహ్నం తన ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి పెనుమూరు నుండి బయలు దేరాడు. ఇదే క్రమంలో పాకాల మండలంకు చెందిన బాబు (60), రెడ్డప్ప ఆచారి (75) చిత్తూరు నుండి పెనుమూరు వైపు ద్విచక్ర వాహనంలో వస్తుండగా చర్వగాని పల్లె సమీపంలో ఎదురు ఎదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో గోవిందు అక్కడికక్కడే మృతి చెందగా బాబు, రెడ్డప్ప ఆచారి తీవ్రంగా గాయపడ్డారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పెనుమూరు ఎస్సై శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

**- ధర్మవరంలో విద్యార్థినులకు ఘనంగా 'సెల్ఫ్ డిఫెన్స్' శిక్షణ**



**ధర్మవరం మార్చి 04 (మనసులో మాట)..** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలో విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యపై ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మవరం 2-టౌన్ సీఐ శ్రీ రెడ్డెప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా భద్రతకు పెద్దపీట వేస్తూ పలు కీలక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూకార్యక్రమ ముఖ్యాంశాలులోప్రాక్టికల్ ట్రైనింగ్: ప్రముఖ కరాటే మాస్టర్ ఇనాయతుల్లా పర్యవేక్షణలో సుమారు రెండు గంటల పాటు బాలికలకు, విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ) పద్ధతులపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.కీలక మెళకువలో ఆపద సమయంలో నిందితుల నుండి ఎలా తప్పించుకోవాలి, శారీరక బలం కంటే తెలివితేటలతో ఎలా ఎదురుదాడి చేయాలి అనే అంశాలపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు అని తెలిపారు.పోలీస్ అధికారుల సందేశంలో ప్రస్తుత సమాజంలో మహిళల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ప్రతి మహిళ ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో

ఈ కార్యక్రమంలో డీఎంఎం 2-టౌన్ ఎస్ఐ శ్రీ వీరేష్, డీఎంఎం రూరల్ ఎస్ఐ శ్రీ రాజశేఖర్, పద్మావతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు కళాజ్యోతి గర్ల్స్ హై స్కూల్, పద్మావతి డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమ విజయవంతానికి డీఎంఎం సబ్ డివిజన్ శక్తి టీమ్-1 సభ్యులు ఎం. రవీంద్ర నాయక్ మరియు గౌరీ సుంకమ్మ తమ సమన్వయంతో అత్యంత విజయవంతంగా నిర్వహించారు.

## కాకతీయ విద్యానికేతన్ నందు ఘనంగా సరస్వతి పూజ



ధర్మవరం మార్చి 04 (మనసులో మాట) పట్టణంలోని స్థానిక కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా సరస్వతి పూజ నిర్వహించారు 2026 మార్చ్ 16వ తేదీన పదవ తరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థిని విద్యార్థులు అత్యంత భక్తి శ్రద్ధలతో గణపతి, సరస్వతి, లక్ష్మీ పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాయబోవు విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే తిరుగులేని విజయాలు సాధిస్తారని ఆ దిశగా విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేశారు. పరీక్ష సమయంలో చదువు తో పాటు ఆరోగ్యాన్ని కూడా తగు జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్య ప్రకాశ్ రెడ్డి ,శెట్టిపి పద్మ, శెట్టిపి జశ్వంత్ రెడ్డి, శెట్టిపి హర్షిత్ ప్రణవ్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ బకాయిలను ప్రజలు సహకరించి చెల్లించండి

**పురపాలక సంఘ కమిషనర్ వెంకటరమణయ్య**



**ధర్మవరం మార్చి 04 (మనసులో మాట)..** పట్టణంలోని 40 వార్డులలో గల ప్రజలు పురపాలక సంఘ బకాయిలను చెల్లించి సహకరిస్తే పట్టణం అభివృద్ధి చెందుతుందని పురపాలక సంఘ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణములో పలుచోట్ల బకాయిలు గల వాటిపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచి, దీంతోపాటు వారు తిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పలు థియేటర్లు, పలు డిగ్రీ, జూనియర్ కళాశాలలు, దీర్ఘకాలిక బకాయిలు ఉన్న ఇళ్ల వద్దకు స్వయంగా వెళ్లడం జరిగిందని తెలిపారు. మార్చి 4వ తేదీ నాటికి ఇంటి పన్ను ఎనిమిది కోట్ల 50 లక్షల రూపాయలు ఉండగా, కుళాయి పన్నులు ఏడు కోట్ల 50 లక్షలు బకాయిలు కలవని తెలిపారు. ఈ సందర్భంగా జనవరి నెల నుంచి మార్చి 4వ తేదీ వరకు ఇంటి పన్నులు ఒక కోటి 50 లక్షల రూపాయలు వసూలు కావడం జరిగిందని, అదేవిధంగా కొళాయి పన్నులు 69 లక్షల 80 వేల రూపాయలు వసూలు కావడం జరిగిందని తెలిపారు. మిగిలిన బకాయిలను మార్చి మాసము లోపు చెల్లించే విధంగా ప్రజలు కూడా సహకరించాలని తెలిపారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో మొత్తము 9 బృందాలు రెవెన్యూ వసూలు కొరకు తిరుగుతున్నారని తెలిపారు. మా సిబ్బంది మీ వద్దకు వచ్చినప్పుడు సహకరించి, నగదు చెల్లించి, రసీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివా, రవి తో పాటు బృందాల సభ్యులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసే వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడి ఆసుపత్రిలో మృతి

**- టూ టౌన్ సీఐ రెడ్డప్ప**



ధర్మవరం మార్చి 04 (మనసులో మాట) పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో నారాయణస్వామి (35) తో పాటు మరో ముగ్గురు దొంగతనం చేయడానికి వెళ్లారు. ఈ సందర్భంలో ఓ ఇంటిలో దొంగతనం చేస్తుండగా కుటుంబ సభ్యులు గమనించి కేకలు వేయడంతో స్థానిక ప్రజలు గుమికూడి ఆ దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నం చేశారు. దొంగలు పరిగెత్తడంలో కేతిరెడ్డి కాలనీ ముందు రైల్వే స్తంభం కు నారాయణస్వామి తగలడంతో, జారి కింద పడ్డాడు. తదుపరి కేతిరెడ్డి కాలనీ ప్రజలు చెట్టుకు కట్టేసి డైల్ 100 కు ఫోన్ చేశారు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న 2 టౌన్ సీఐ రెడ్డప్పతోపాటు సిబ్బంది అక్కడికి చేరుకొని నారాయణస్వామిని వైద్య చికిత్సల నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య చికిత్సలు పొందుతూ తలకు తీవ్రంగా గాయం కావడంతో దొంగ మృతి చెందాడని తెలిపారు. దొంగతనం చేయడానికి నారాయణస్వామి తో పాటు మరో ముగ్గురు బళ్లారి పట్టణంలోని నగిరికేరే అను ఏరియాకు సంబంధించిన వారు అని విచారణలో తేలిందని తెలిపారు. చెట్టుకు కట్టేసి మృతుని కొట్టారా? లేదా అన్న విచారణ చేపట్టినట్లు తెలిపారు. తదుపరి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతునికి వివాహమయ్యింది, కానీ భార్యకు దూరంగా ఉంటున్నాడని తెలిపారు.

## మన రక్తదానం మరొకరు ప్రాణదానం

**- చంద్రశేఖర్ రెడ్డి**



**ధర్మవరం మార్చి 04 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గం లో ఉన్న బత్తలపల్లి ఆర్డిట్ ఆస్పటల్ నందు రేవతి చిన్నారి తలసేమియాతో బాధపడుతూ అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం తక్కువ ఉందని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని అత్యవసరంగా ధర్మవరం నుంచి బత్తలపల్లి ఆర్డిట్ హాస్పిటల్ దగ్గరికి చంద్రశేఖర్ రెడ్డి వెళ్లి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంకు వారు అత్యవసర సమయంలో రక్తదానం తన బాధ్యతగా వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. రేవతి, వారు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా మిత్రులు చంద్రశేఖర్ రెడ్డి, సరైన సమయంలో రక్తదానం చేసి ఆపదలో ఆపద్బాంధవుడుగా నిలిచారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 18 వ సారి ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో నా వంతుగా ప్రతి 3 నెలలు ఒకసారి కచ్చితంగా మన రక్తదానం మరొకరి ప్రాణదానం అనే నిదానంతో నా వంతు బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు.

## మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు ఆపం

**6వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు. జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్**




**ధర్మవరం మార్చి 04 (మనసులో మాట)** మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపము అని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు తాసిల్దార్ కార్యాలయ ముందు దీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ దీక్షా శిబిరం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు.

గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు, దీక్షలో అంజన్ రెడ్డి, అశోక్ రెడ్డి,

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఏపీలో ఈసారి తీవ్ర ఎండలు

## -ఈ జిల్లాల్లో వడగాల్పులు



ఏపీలో ఈసారి భానుడి భగభగలు తప్పవని తేలిపోయింది. అదీ ఈనెల నుంచే ఎండలు మండిపోతాయని అధికారులు ఇవాళ వెల్లడించారు. ఈ నెల నుంచి ప్రారంభమయ్యే భారీ ఉష్ణోగ్రతలు, ఏప్రిల్, మే కల్లా మరింత పెరుగుతాయని అంచనా వేశారు. ఈ మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ాణహీూ) తాజా రిపోర్ట్ విడుదల చేసింది. వేడి వాతావరణం దృష్ట్యా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రతలను కూడా వెల్లడించింది. మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన నంబర్లను కూడా ప్రకటించింది. ఈ ఏడాది కూడా మార్చి నుంచే ఎండల తీవ్రత క్రమేపీ పెరగనుందని, ఏప్రిల్, మే నెలల్లో పరిస్దితి మరింత తీవ్రంగా ఉంటుందని, దీంతోపాటు వడగాలుల ప్రభావం కూడా అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ బులెటిన్‌లో పేర్కొందని విపత్తుల సంస్థ ఎండి ప్రఖర్ జైన్ తెలిపారు. మార్చి నెలలో శ్రీకాకుళం, ప్రకాశం, మార్కాపురం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదైయ్యేందుకు అవకాశం ఎక్కువగా ఉందన్నారు. అలాగే కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం జిల్లాల్లో వడగాలులు ఎక్కువ రోజులు వీచే అవకాశం ఉందన్నారు. మార్చి నుంచి మే నెల వరకు శ్రీకాకుళం, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగతా చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయన్నారు. అలాగే గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాబట్టి విపత్తుల నిర్వహణ సంస్థ తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు ఎండతీవ్రతపై ముందస్తుగా హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. జిల్లాయంత్రాంగం సమన్వయ చర్యలతో ప్రాణనష్టాన్ని తగ్గించగలుగుతుందన్నారు. ఎండల సమాచారం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే విపత్తుల సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలని కోరారు. ప్రజలకు విపత్తుల సంస్థ నుంచి వడగాల్పుల హెచ్చరిక సందేశాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరోవైపు ఎండలతో పాటు క్యుములోనింబస్ మేఘాల వలన ఆకస్మికంగా భారీవర్షాలు, పిడుగులు పడనున్నందున చెట్ల క్రింద ఉండకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎండతీవ్రతకు గురికాకుండా ఉండేందుకు ఇంటి పైకప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్ ను వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేడపైన మొక్కలు, ఇంట్లో ని మొక్కలు (ఇండోర్ ప్లాంట్స్) భవనాన్ని చల్లగా ఉంచుతాయని, అదేవిదంగా ఉష్ణతాపాన్ని తగ్గిస్తాయని తెలిపారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచుకోవాలన్నారు. వంటగది తలుపులు, కిటికీలను తీసివుంచితే తగినంత గాలి వచ్చేవిదంగా చూసుకోవాలన్నారు. మధ్యాహ్నా సమయంలో బయటికి వెళ్లాలంటే తప్పకుండా గొడుగు వెంట తీసుకెళ్లాలన్నారు. తెలుపు రంగు, పలుచటి కాటన్ వస్త్రాలు ధరించడం, కర్చీఫ్ కట్టుకోవడం , టోపి పెట్టుకోవడం, కళ్ళ రక్షణ కోసం నాణ్యమైన సన్ గ్లాసెస్ ఉపయోగించడం వంటి చిన్న చిన్న జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు వీలైనంత వరకు ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలన్నారు.

# ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్

### మే 30 వరకు సర్వీస్ లెక్కింపు..

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు , పోస్టుల హేతుబద్ధీకరణ కోసం పాఠశాల విద్యాశాఖ పటిష్టమైన మార్గదర్శకాలను రూపొందించింది. గతంలో బదిలీల సమయంలో తలెత్తే న్యాయపరమైన చిక్కులను అధిగమించడానికి ప్రభుత్వం ఈసారి చట్టబద్ధమైన విధానాన్ని అనుసరిస్తోంది. దీనివల్ల బదిలీల ప్రక్రియలో పారదర్శకత పెరగడమే కాకుండా, ఉపాధ్యాయులకు ఒక ఖచ్చితమైన కాలక్రమం అందుబాటులోకి రానుంది. ఈ విడత బదిలీలకు సంబంధించి ప్రభుత్వం రెండు కీలకమైన గడువు తేదీలను ప్రకటించింది. ఉపాధ్యాయులు ఒకే చోట పనిచేసిన కాలాన్ని మే 30వ తేదీ వరకు ప్రాతిపదికగా తీసుకుంటారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను నిర్ణయించే 'హేతుబద్ధీకరణ' ప్రక్రియ కోసం ఏప్రిల్ 30 నాటి విద్యార్థుల హాజరును పరిగణనలోకి తీసుకోనున్నారు. ఈ మేరకు 'యూ డైస్' లో వివరాలు నమోదు చేయడానికి పాఠశాలలకు మరో అవకాశం కల్పించారు. ూశ్రీంశీ =ఝుం ఖీతీవవ దీబం ఏపీలో ప్రారంభమైన కొత్త పథకం, వారికి కూడా ఇంద్రధనస్సు పాత జిల్లాల ప్రాతిపదికనే ంఝుఎ్ట్రవతీ బదిలీలు: పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడినప్పటికీ, ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతుల ప్రక్రియను మాత్రం 13 ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికనే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల సీనియారిటీ జాబితాల తయారీలో మరియు పదోన్నతుల కల్పనలో ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా సాగే అవకాశం ఉంది.

దివ్యాంగుల బదిలీలపై మినహాయింపు: దివ్యాంగ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ప్రస్తుతం న్యాయస్థానంలో కేసు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, వారికి బదిలీల నుంచి ప్రభుత్వం మినహాయింపునిచ్చే ఆలోచనలో ఉంది. అయితే, తప్పనిసరి బదిలీ లేనప్పటికీ, ఒకవేళ వారు స్వచ్ఛందంగా బదిలీ కావాలనుకుంటే మాత్రం తమ ఐచ్ఛికాలను (ఔవఎ ాజుాఆశీఅం) నమోదు చేసుకునే వెసులుబాటును కల్పించింది. ఏటా వేసవి సెలవుల్లోనే బదిలీలు పూర్తి చేయడం ద్వారా జూన్ నెలలో పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి ఉపాధ్యాయులు తమ కొత్త స్థానాల్లో విధుల్లో చేరే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ తాజా నిర్ణయం ఉపాధ్యాయుల్లో హర్షాన్ని కలిగిస్తోంది, ఎందుకంటే ఇది పారదర్శకమైన మరియు క్రమబద్ధమైన బదిలీల వ్యవస్థకు నాంది పలుకుతోంది.




# లడ్డూ వ్యవహారంలో.. ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు

లడ్డూ వ్యవహారంలో ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. లడ్డూ కల్తీ వ్యవహారం రాజకీయం గా పతాక స్థాయికి చేరింది. ఇప్పటికే సిట్ ఈ అంశం పైన విచారణ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. కాగా, ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ విచారణ మొదలు పెట్టింది. ఈ అంశం పైన తాజాగా మిత్రపక్షాలైన పవన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో సీఎం చంద్రబాబు ప్రత్యేకం గా చర్చించారు. ఇటు వైసీపీలోనూ కీలక నేతల కసరత్తు కొనసాగుతోంది. దీంతో.. ఇప్పుడు ఈ అంశం పైన ఈ రోజు చోటు చేసుకొనే పరిణామాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది. తిరుమల లడ్డూ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. అటు సుప్రీం ఆదేశాల మేరకు విచారణ చేసిన సిట్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. అందులో పేర్కొన్న అంశాల పైన రాజకీయంగా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. కాగా.. ప్రభుత్వం దినేశ్ కుమార్ తో కీలక అంశాల విచారణ కోసం ఏక సభ్య కమిటీ నియమించింది. ఈ కమిటీ నియామకం పైన అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుబ్రమణ్య స్వామి సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసారు. విచారణ చేసిన సుప్రీంకోర్టు సిట్, ఏకసభ్య కమిటీ ఒకరి విచారణ మరొకరి పైన ప్రభావం చూపకుండా చట్టానికి లోబడి తమ విధులు పూర్తి చేయాలని నిర్దేశించింది. దీంతో, తిరుమల కేంద్రంగా విచారణ మొదలు పెట్టింది. ఇదే సమయంలో ఈ అంశం పైన ఈ రోజు శాసన మండలిలో చర్చ జరగనుంది. ఇందులో ప్రధానంగా హెరిటేజ్ - ఇందా పూర్ సంబంధాల పైన వైసీపీ నేతలు చర్చ కోసం పట్టుబట్టారు. మండలిలో ఈ అంశం పైన చర్చకు ప్రభుత్వం సిద్దమని ప్రకటించింది. కాగా.. సభలో చోటు చేసుకున్న పరిణామాలు.. ప్రభుత్వం ప్రకటన.. వైసీపీ చర్చ... ఛైర్మన్ రూలింగ్ తో ఈ వ్యవహారం వాయిదా పడింది.

మండలిలో చర్చ వేళ కీలక పరిణామాలు సెలవుల తరువాత ఈ రోజు తిరిగి ప్రారంభం అవుతున్న మండలి సమావేశాల్లో ఈ అంశం పైన చర్చకు సిద్దంగా ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. తిరుమల లడ్డు కల్తీ నెయ్యి వ్యవహారం పై చర్చ కు వైసీపీ డిమాండ్ చేస్తున్న వేళ నేరుగా ప్రభుత్వమే స్టేట్మెంట్ ఇస్తుందా.. లేక చర్చ కు సిద్ధమవుతుందా అనేది తేలాల్సి ఉంది. తిరుమల లడ్డు వ్యవహారం పై చర్చించేలా మండలి చైర్మన్ రేపటికి వాయిదా వేసిన నేపథ్యంలో మండలి లో వాడి వేడిగా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. మండలిలో విపక్ష నేత బొత్స అస్వస్థతకు గురి కావటంతో.. ఆయన హాజరు పైన ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అదే సమయంలో వైసీపీ సభ్యులు ఇప్పటికే జగన్ తో సమావేశం అయ్యారు. చర్చలో ప్రస్తావించాల్సిన అంశాల పైన చర్చించారు. అటు చంద్రబాబు - పవన్ భేటీలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. సభలో వైసీపీని దీటుగా ఎదుర్కొనేలా కూటమి సభ్యులకు దిశానిర్దేశం చేయాలని ఉభయులూ నిర్ణయించారు. దీంతో.. ఈ రోజు మండలి వేదికగా లడ్డూ వ్యవహారం లో చోటు చేసుకునే చర్చ.. పరిణామాలు ఉత్కంఠ పెంచుతున్నాయి.

# చిత్తూరులో కాల్పుల కలకలం



పేకాట ఆడుతున్న సమయంలో ఇద్దరు స్నేహితుల మధ్య బాకీ గురించి ఘర్షణ. రూ.2 లక్షలు ఎప్పుడు ఇస్తావ్ అంటూ గొడవ. మాటమాట పెరిగి సాయికుమార్ (24) అనే యువకుడిని నాటు తుపాకీతో కాల్చి చంపిన ఢిల్లీ బాబు (26). చిత్తూరు రూరల్ మండలంలోని తుమ్మిందపాల్యంలో ఘటన.. మృతులిద్దరిదే అదే గ్రామం



# వామ్మో.. మళ్లీ వచ్చిన చిరుత

### - ఈ సారి అలిపిరి టోల్ గేట్ వద్దే తిష్ట

### - జింకపై దాడి

గతంలో లాగే తిరుమలలో మరోసారి చిరుతల సంచారం మళ్లీ ఆరంభమైనట్టే కనిపిస్తోంది. తాజాగా అలిపిరి టోల్ గేట్ వద్ద చిరుత సంచరించింది. అక్కడితో ఆగలేదు. ఓ జింకపై దాడి చేసింది. ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తోన్న వాహనదారులను తీవ్ర భయాందోళనలకు గురి చేసింది. సమాచారం అందుకున్న వెంటనే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. భద్రత చర్యలు చేపట్టారు. కొద్ది రోజులుగా తిరుపతి-తిరుమల మెట్ల మార్గంలో చిరుత కనిపించడం పరిపాటిగా మారింది. ఇదివరకు అలిపిరి నడక దారిలో చిరుత సంచరించిన విషయం తెలిసిందే. 350వ మెట్టు సమీపంలో, అలిపిరి-శ్రీవేంకటేశ్వర జూ పార్క్ మార్గంలో, శ్రీవేంకటేశ్వర యూనివర్శిటీ క్యాంపస్ ఆవరణలో అది సంచరించింది. వీటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి అప్పట్లో. ఇప్పుడు తాజాగా మళ్లీ చిరుత కనిపించడం కలకలం రేపింది. వాహనదారులు, శ్రీవారి భక్తుల్లో భయాందోళనలను నింపింది. ూశ్రీంశీ =ఝుం " తిరుమలకు వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారా, టీటీడీ కీలక సూచన..!!" ఈ తెల్లవారు జామున అలిపిరి టోల్ గేట్ వద్ద చిరుత సంచారం కనిపించింది. సమీప పొదల్లో ఓ జింక కళేబరాన్ని శ్రీవారి భక్తులు గుర్తించారు. ఈ విషయాన్ని టీటీడీ అటవీ విభాగం సిబ్బంది తెలియజేశారు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది దీన్ని స్వాధీనం చేసుకున్నారు. చిరుత దాడి చేయడం వల్లే జింక మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. దీని కదలికపై నిఘా పెట్టారు. అలిపిరి కాలినడక మార్గంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఇదివరకే అమర్చిన సీసీటీవీ కెమెరాల ద్వారా చిరుత సంచారాన్ని పసిగడుతున్నారు. సీసీటీవీ ఫుటేజీని నిశితంగా పరిశీలిస్తోన్నారు. ప్రస్తుతానికి ఇది అలిపిరి పరిసర ప్రాంతాల్లోనే తిరుగాడుతుండొచ్చనే నిర్ధారణకు వచ్చారు. కాలినడకన తిరుమలకు రాకపోకలు సాగిస్తోన్న భక్తులకు జాగ్రత్తలను సూచించారు.ాశీషవతీవం దీఎ ాఖఞూ శేషాచలం అడవుల్లో చిరుతలు, ఎలుగుబంట్లు, ఇతర వణ్య ప్రాణుల సంఖ్య భారీగా పెరుగుతోందనడానికి తాజా ఉదంతం ఉదాహరణగా చెప్పుకోవచ్చు. గత మూడేళ్లుగా చిరుతల సంచారం బాగా పెరిగింది. అలిపిరి, శ్రీవారిమెట్టు, గాలి గోపురం పరిసర ప్రాంతాల్లో చిరుతలు కనిపించాయి అప్పట్లో. వాటిని కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించడానికి సుమారు 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలిపిరి నుంచి గాలిగోపురం, శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం, 38వ మలుపు, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం క్యాంపస్ సహా మొత్తం ఏడు చోట్ల చిరుతల సంచారాన్ని గుర్తించారు. =వషేఎవవఅవవం ఖీశీతేశీబ "తిరుమల లడ్డూ వ్యవహారంలో కీలక పరిణామం.. రంగంలో దిగారు" ఇప్పుడు మరోసారి చిరుతల బెడద మొదలైంది. దీన్ని నివారించడంపై టీటీడీ ఇప్పటికే దృష్టి సారించింది. అలిపిరి మార్గాన్ని చిరుత రహిత ప్రాంతంగా మార్చడానికి కెమెరా ట్రాప్స్, స్మార్ట్ స్టిక్స్, బయో ఫెన్సింగులు, నెట్ గన్స్, హై ఫ్లాష్ టార్చ్ లైట్లు, పెప్పర్ స్ప్రేలు.. తదితర వస్తువులను రక్షణ పరికరాల వినియోగించేలా నిర్ణయం తీసుకుంది.

# భార్య, అత్తను దారుణంగా నరికి చంపిన కిరాతకుడు !

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కోరుకొండ పరిధిలోని సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామంలో ఓ వ్యక్తి తన భార్యతో పాటు అత్తను కత్తితో దాడి చేసి హత్య చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. ఏపీ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పోలీసుల వివరాల ప్రకారం.. సోడదాసి సీతారామరాజు, లత ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రారంభంలో వారి దాంపత్య జీవితం సజావుగానే సాగినప్పటికీ.. గత కొంతకాలంగా తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. కుటుంబ కలహాలు ఎక్కువ కావడంతో లత తన తల్లి లక్ష్మి ఇంటికి వెళ్లి అక్కడే నివసిస్తోంది. ఈ నేపథ్యంలో భార్యపై అనుమానం పెంచుకున్న సీతారామరాజు ఆగ్రహంతో ప్రవర్తించినట్లు పోలీసులు తెలిపారు. కాగా సోమవారం అర్ధరాత్రి సమయంలో సీతారామరాజు అత్తగారింటికి వెళ్లి, లత, లక్ష్మిపై కత్తితో దాడి చేశాడు. దాడి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం. అరుపులు విని పొరుగువారు బయటకు రావడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని చెబుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో రక్తపు మరకలు, పగిలిన గృహోపకరణాలు కనిపించడం దాడి తీవ్రతను సూచిస్తున్నాయి. ఈ ఘటన వెనుక భార్యపై ఉన్న అనుమానమే ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కుటుంబ సభ్యులు, పొరుగువారి వాంగ్మూలాలు సేకరిస్తున్నారు. నిందితుడు గతంలోనూ ఓ హత్య కేసులో జైలుకు వెళ్లి వచ్చిన వ్యక్తేనని పోలీసులు వెల్లడించారు. అతని ప్రవర్తనపై ఇప్పటికే గ్రామంలో భయాందోళనలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ూంజవతీఅంవఎవత్ ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. కుటుంబ కలహాలు, అనుమానాలు ఎంతటి దారుణ పరిణామాలకు దారితీస్తాయో ఈ సంఘటన మరోసారి గుర్తు చేసింది. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| | | | | |
|---|---|---|---|---|
| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

గురువారం 05 మార్చ్ 2026


# కేంద్ర జాబితాలో లేని 40 బీసీ కులాలు

## జనగణనలో వారిని కూడా చేర్చేలా చూడాలి

## సీఎస్‌ను కోరిన తెలంగాణ బీసీ కమిషన్



**హైదరాబాద్, మార్చి 4:** తెలంగాణ రాష్ట్రంలో జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు గృహాల నమోదు జరగనుంది. ఆ తర్వాత జనాభా గణన 2027 ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 28, వరకు జరగనుంది. జనగణనలో కేంద్ర ప్రభుత్వ ఓబీసీ లిస్టులో ఉన్న తెలంగాణలోని 90 కులాల ప్రజలను మాత్రమే ఓబీసీలుగా గణనలోకి తీసుకోవడం జరుగుతోంది. తద్వారా తెలంగాణలో ఉన్న బీసీ కులాల సంఖ్యను తక్కువగా చూపెట్టే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 130 కులాలను వెనుకబడిన తరగతుల కులాలుగా గుర్తించడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లిస్ట్‌లో కేవలం 90 కులాలను మాత్రమే చేర్చి 40 కులాలను చేర్చడం జరగలేదు. తద్వారా తెలంగాణలో బీసీల సంఖ్య తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. బీసీ లిస్ట్‌లో లేని 40 కులాలను కూడా ఓబీసీ లిస్ట్‌లో చేర్చాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కమిషన్ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని ఇప్పటివరకు దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ 40 కులాలను ఓబీసీ లిస్ట్‌లో చేర్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో జనగణనను ప్రారంభించాలి. విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ లిస్ట్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని బిసి కమిషన్ తెలిపింది.

## హోంమంత్రి అమిత్ షాతో

# సీఎం రేవంత్ భేటీ



- ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన
- సీఎంను, డీజీపీ బృందాన్ని అభినందించిన అమిత్ షా

**తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. అమిత్ షా నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని అంతర్గత భద్రత, ముఖ్యంగా నక్సల్స్ నిర్మూలనలో సాధించిన విజయాలపై కీలక చర్చలు జరిగాయి. ఈ భేటీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో నక్సలిజం దాదాపు కనుమరుగైందని, రాష్ట్ర పోలీసుల సమర్థత వల్ల ఇది సాధ్యమైందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ భేటీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య భద్రతా పరమైన సమన్వయం మరింత బలపడింది.**

**న్యూఢిల్లీ, మార్చి 4:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందించారు. దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

# సింగూర్ భద్రతపై రాజీపడం

- త్వరలోనే స్వయంగా డ్యామ్‌ను సందర్శిస్తా
- ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు
- జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
- పాలెం ప్రాజెక్ట్ సమస్యలను పరిష్కరిస్తా
- ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశాలు
- ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సమీక్ష



**హైదరాబాద్, మార్చి 4:** హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారమైన సింగూర్ డ్యామ్ భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలతో కలిసి ఆయన నీటిపారుదల శాఖ ఇంజనీర్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జంటనగరాలకు తాగునీటిని అందిస్తూనే పరిసర ప్రాంతాలకు సాగునీరు అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణ, పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు రాష్ట్ర అధికారుల నుంచి వచ్చిన హెచ్చరికల నేపథ్యంలో, ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సింగూర్ ప్రాజెక్టు ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, ప్లంజ్ పూల్ సమస్యలను గుర్తించినట్లు వెల్లడించిన మంత్రి, బండ్ దిగువన దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు, అండర్‌వాటర్ సర్వేలు నిర్వహించి రెండు మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని సూచించారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లను నిలిపివేయాలని అధికారులను ఆదేశిస్తూ, తానే స్వయంగా త్వరలోనే ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రభుత్వం రూ. 5,000 కోట్ల నిధులను విడుదల చేయనుందని, ఈ ప్రక్రియను జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పాలెంవాగు ప్రాజెక్టులోని గేట్లు, రెగ్యులేటర్ సమస్యలను క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి, ఆందోల్ నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఉగాదిలోగా శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. సింగూర్ కాలువ లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేయాలని, పంటల విరామం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ నిబంధనల మేరకు సింగూర్ రక్షణకు టెక్నికల్ కమిటీని నియమించాలని, ఆందోల్ పరిధిలోని చెరువుల పునరుద్ధరణ పనులను ఈ సీజన్లోనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

# ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికపై సీఎస్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్, మార్చి 4:** మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సీఎస్ మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులు ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రభత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు.

# మహిళా లోకానికి 'ఆరోగ్య' కానుక


- అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున భారీ స్క్రీనింగ్ ప్రారంభం
- 46 లక్షల మందికి ఉచిత పరీక్షలు!
- టీ డయాగ్నస్టిక్స్ ద్వారా 30 రకాల టెస్టులు
- 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్, మార్చి 4 :** రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాల న-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమిక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనా రాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కం ట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీ ఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ÷ల్లై పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ఫ్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. ÷ళి 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు. బస్తీల్లో మొబైల్ వెహికిల్స్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యం చేరువ చేయనున్నారు. ఫుడ్ సేఫ్టీ మేళాలు నిర్వహించి ప్రజల్లో కల్తీ ఆహారంపై చైతన్యం తీసుకురావాలని మంత్రి సూచించారు.

# మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వండి

## రాహుల్‌కు మందకృష్ణమాదిగ లేఖ



**వరంగల్, మార్చి 4:** రాజ్యసభ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణలో భర్తీకాబోతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానం మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి, వరంగల్, నాగర్ కర్నూల్ స్థానాల్లో కూడా మాదిగలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో మాదిగలకు ప్రాతినిధ్యం లేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానమైనా మాదిగలకు అవకాశం కల్పించాలని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# హిందూ పండగలంటే చిన్న చూపెందుకు

## సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్



**హైదరాబాద్, మార్చి 4:** హిందూ పండుగలు, ముస్లింల పండుగల మధ్య తెలంగాణ ప్రభుత్వం తేడాలు ఎందుకు చూపిస్తోందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. అలాగే హిందూ పండగలపై చిన్నచూపెందుకని అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు ఇఫ్తార్ ఇచ్చినట్లుగానే హిందువుల కోసం ప్రత్యేక వేడుకలు చేసేలా కాంగ్రెస్ సర్కార్ ప్రకటన చేసేలా చూడాలని కోరారు. రంజాన్ కోసం ఇఫ్తార్ మాదిరిగా హిందువుల కోసం నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింల ఓట్ల కోసం ఇఫ్తార్ వేడుకలను చేసే నేతలకు హిందువుల ఓట్లు అవసరం లేదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల గురించి టోపీ పెట్టుకొనే రాజకీయ పార్టీలకు హిందువులు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే రాజాసింగ్ సూచించారు.



# యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

**త్వరలోనే వివరాలు బయటపెడతాం**

**జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్, మార్చి 4 :** యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోందని.. 15 లక్షల క్యూబిక్ మీటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని హరీష్ రావు ఆరోపించారు. అక్కడ రెడిమిక్స్‌కు పర్మిషన్ లేదన్నారు.

# ఇది మనిషి సృష్టించిన పెను విషాదం

**ఇరాన్‌లో పాఠశాల బాలికల మృతిపై కేటీఆర్**



**హైదరాబాద్, మార్చి 4:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్, అమెరికా బలగాలు వైమానిక దాడులతో ఇరాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పైన, తన పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన ప్రతిదాడులు చేస్తోంది. ఫలితంగా పశ్చిమాసియాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ మారణహోమంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఓ బాలికల పాఠశాల నేలమట్టమవగా.. ఆ శిథిలాల కింద చిక్కుకుని 165 మంది బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇవాళ వారి అంత్యక్రియలు విషాదకరంగా జరిగాయి. ఈ నేపథ్యంలో.. 'పాఠశాలపై ఇజ్రాయెల్, అమెరికా బలగాలు జరిపిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన 165 మంది బాలికల అంత్యక్రియలకు సంబంధించిన భయంకరమైన, మనసును కలచివేసే దృశ్యాలు..' అని పేర్కొంటూ కేటీఆర్ ఆ మరణించిన బాలికల సామూహిక సమాధుల దృశ్యాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం ఆవశ్యకత గురించి చెబుతున్న ఉద్దేశాలు ఏవైనా ఇది మనిషి సృష్టించిన విషాదమేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ యుద్ధం రాబోయే తరాలకు బాధను, విషాదాన్ని మాత్రమే మిగిల్చుతుందని తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు.

# తెలంగాణ వర్సిటీలో విద్యార్థుల ఘర్షణ

**కామారెడ్డి, మార్చి 4:** తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థుల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి శివారులో ఉన్న వర్సిటీలోని సౌత్ క్యాంపస్ వసతీగృహంలో మంగళరవా అర్ధరాత్రి విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. హోలీ సంబరాల అనంతరం సీనియర్, జూనియర్ విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ కొట్లాటలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వర్సిటీ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన వారికి చికిత్స అందించారు. వసతీ గృహం వద్దకు స్థానిక ఎస్సై ఆంజనేయులు, వార్డెన్ డాక్టర్ యాలాద్రి అక్కడకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# జైలు నుంచి బాల్క సుమన్ విడుదల

- క్యాతన్‌పల్లిలో మంత్రి వివేక గూండాగిరీ
- మీడియా ముందు బాల్క సుమన్ ఆరోపణలు



**ఆదిలాబాద్, మార్చి 4:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులో జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్‌కి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఇప్పటికైనా సవ్యంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# టీజీఎస్ ఆర్టీసీలో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు

- ఉద్యోగుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం
- సంస్థ వీసీ అండ్ఎండీ వై. నాగిరెడ్డి



హైదరాబాద్, మార్చి 4: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో జాతీయ భద్రతా వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మార్చి 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలు, వర్క్‌షాప్‌లు, ఉత్పత్తి యూనిట్లలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం అన్ని విభాగాల్లో 'భద్రతా దినోత్సవాన్ని' నిర్వహించి, సిబ్బందికి భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సంస్థ వీసీ ౘ ఎండీ వై. నాగిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్పొరేషన్‌లో పనిచేసే ప్రతి ఉద్యోగి, సూపర్వైజర్ భద్రతను తమ ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని నాగిరెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యంగా బస్ డిపోలు, వర్క్‌షాప్‌లలో భారీ యంత్రాలు, వెల్డింగ్ పరికరాలు, ఇంధన నిర్వహణ వంటి క్లిష్టమైన పనులు చేసే సమయంలో కార్మికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సురక్షితమైన పని వాతావరణం ఉండటం వల్ల ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ లభించడమే కాకుండా, సంస్థ ఖ్యాతి కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది అట్టడుగు స్థాయి వరకు అవగాహన కల్పించేలా అన్ని గ్యారేజీలు, జోనల్ వర్క్‌షాప్‌లు మరియు బాడీ బిల్డింగ్ యూనిట్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ వారోత్సవాల ద్వారా పని ప్రదేశాల్లో యాంత్రిక గాయాలు, విద్యుత్ షాక్‌లు, అగ్ని ప్రమాదాల నివారణపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. అలాగే వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలు, రసాయన పొగలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. సురక్షితమైన పని పద్ధతుల ద్వారా సంస్థ ఆస్తులను కాపాడుతూ, ఉత్పాదకతను పెంచడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని ఎండీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడీ (ఈ అండ్ఏఎం) సీహెచ్ వెంకన్నతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొని భద్రతా ప్రతిజ్ఞ చేశారు.

# నిర్ణీత గడువులోగా పోలవరం జల విద్యుత్ కేంద్రం పనులు పూర్తి కావాలి

- ఏపీ జెన్కో ఎండీ పీ పుల్లారెడ్డి
- జల విద్యుత్ కేంద్రం నిర్మాణ పనులు పరిశీలించిన జెన్కో ఎండీ



**పోలవరం, మార్చి 4 :** పోలవరం జల విద్యుత్ కేంద్రం పనులు నిర్ణీత గడువులోగా పూర్తి కావాలని ఏపీ జెన్కో ఎండీ పీ పుల్లారెడ్డి అన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్ట్ పూర్తి అయ్యే సమయానికి జల విద్యుత్ కేంద్రం విద్యుత్ ఉత్పత్తికి సిద్ధం కావాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనులు చేపట్టాలని నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ కు సూచించారు. పనుల పురోగతిని అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, అనుకున్న ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయో లేదో సమీక్షించాలన్నారు. బుధవారం పోలవరం జల విద్యుత్ కేంద్రం నిర్మాణ ప్రాంతాన్ని జెన్కో థర్మల్, హైడెల్ డైరెక్టర్స్ ఎం. సుజయ్ కుమార్, పీ. అశోక్ కుమార్ రెడ్డి, సివిల్ విభాగం చీఫ్ ఇంజనీర్ పీ రవీంద్ర రెడ్డి, హెచ్పీసీ చీఫ్ ఇంజనీర్ ఎస్ విశ్వేశ్వర రావు, ఎస్ఈ లు చంద్ర శేఖర్, సి హనుమ తదితరులతో కలిసి సందర్శించారు. అనంతరం జెన్కో అధికారులు, నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష, జెన్కో సీఎండీ పర్యటనలో ఎం ఈ ఐ ఎల్ జాయింట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర, ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ ప్రసేన్ జిత్ మజుందార్, జెన్కో అధికారులు భీమాదానారావు, రాజ్ కుమార్, సుబ్రహ్మణ్యం, రామ్ మోహన్, రమేష్ నాయుడు, వ్యాప్కోస్ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ కొలగాని మూర్తి పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ తో పాటు, జల విద్యుత్ కేంద్ర నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆయన వివరించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. తానూ కూడా ప్రాజెక్ట్ పురోగతిని ప్రత్యేక్షంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణం సమయంలో ఏవైనా అవాంతరాలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. జల విద్యుత్ కేంద్రం నిర్మాణం పూర్తి అయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరుతుందని, పంటలు, పరిశ్రమలకు పుష్కలంగా విద్యుత్ అందించవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టుతో పాటు, జల విద్యుత్ కేంద్రం ఒకే సమయంలో పూర్తి కావాలనే పట్టుదలతో ఉన్నారని అన్నారు. అందుకు అనుగుణంగా అందరూ పని చేయాలని అన్నారు. ఇప్పటి వరకు పనులు అనుకున్న లక్ష్యం ప్రకారం జరుగుతున్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా పుల్లారెడ్డి జల విద్యుత్ కేంద్రం ఎగువ భాగం, అప్రోచ్ ఛానల్, ఇంటేక్ పూల్ , నీటితో పాటు వచ్చే తేలియాడే ఘన వ్యర్థాలను అడ్డుకోవడానికి ఏర్పాటు చేసిన ఇనుము గ్రిల్స్ పనులు, నీటి ప్రవాహాన్ని నియంత్రించి, పెన్‌స్టాక్ , స్పైరల్ కేసింగ్ వైపు మళ్లించే సివిల్ , హైడ్రో-మెకానికల్ నిర్మాణాలు , జల విద్యుత్ కేంద్రం దిగువ భాగం, భారీ యంత్ర పరికరాల దిగుమతి, నిల్వ , అమరిక కోసం కేటాయించిన విభాగం, టర్బైన్ , జనరేటర్ యూనిట్ల నిర్వహణ , మరమ్మత్తుల కోసం వినియోగించే విభాగం, విద్యుత్ ఉత్పత్తి చేసే 11 యూనిట్స్, టర్బైన్ రన్నర్‌కు సమానంగా నీరు పంపిణీ చేయడానికి రూపొందించిన ప్రవేశ భాగం, స్పైరల్ కేసింగ్ , జనరేటర్ బ్యారెల్స్ , ఎలక్ట్రికల్ ప్యానెల్స్, కంట్రోల్ సిస్టమ్స్ అనుబంధ యంత్రాల కోసం చేపట్టిన నిర్మాణాలు, టర్బైన్ ద్వారా ఉపయోగించిన నీరు తాత్కాలికంగా నిల్వ ఉండే ప్రాంతం, ఉపయోగించిన నీటిని ప్రధాన నదీ ప్రవాహంలోకి తిరిగి పంపించే కాలువ నిర్మాణం మొదలైన వాటిని సందర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఫీజు చెల్లింపు

**హైదరాబాద్, మార్చి 4:** ఉప్పల్ నియోజకవర్గపరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. 16 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం లక్ష్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డిని కేటీఆర్ అభినందించారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు చెక్కులు అందజేయడం నిజంగా అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుర్చీల వివాదం

## ఏడేళ్లుగా కుల బహిష్కరణ!

### వాంకిడిలో కుల పెద్దల ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు



**మనసులో మాట, వాంకిడి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో అత్యంత విచారకరమైన, అమానుషమైన ఘటన వెలుగులోకి వచ్చింది. కుల పెద్దలు చెప్పిన మాట వినలేదన్న చిన్న కారణంతో ఒక కుటుంబాన్ని గత ఏడేళ్లుగా కుల బహిష్కరణ (సామాజిక వెలి) చేసి వేధింపులకు గురిచేస్తున్నారు. న్యాయం చేయాలని కోరుతూ బాధిత కుటుంబం బుధవారం వాంకిడి పోలీసులను ఆశ్రయించింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పెంచికల్ పేట్ మండలానికి చెందిన పెండెప్, వాంకిడికి చెందిన లావణ్యను 2016లో వివాహం చేసుకున్నారు. లావణ్య తల్లిదండ్రులకు ఆమె ఒక్కతే సంతానం కావడంతో అల్లుడిని ఇల్లరికం తెచ్చుకున్నారు. జీవనోపాధి కోసం వాంకిడిలో ఒక బార్బర్ షాపును ఏర్పాటు చేయించారు. అయితే, తమ అనుమతి లేకుండా షాపు ఎలా పెడతారని మంగళి కుల పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సదరు షాపులో నాలుగు కుర్చీలు కాకుండా కేవలం రెండు కుర్చీలు మాత్రమే ఉండాలని నిబంధన విధించారు.

## ఏడేళ్ల నరకం!

కుల పెద్దలు విధించిన ఈ అహేతుక నిబంధనలను బాధితులు నిరసించడంతో, గత ఏడేళ్లుగా వారి కుటుంబాన్ని కులం నుండి బహిష్కరించారు. గ్రామంలో జరిగే ఎటువంటి శుభకార్యాలకు వారిని పిలవకూడదని, ఆ కుటుంబంతో ఎవరూ సంబంధాలు పెట్టుకోకూడదని ఆంక్షలు విధించారు. సమాజంలో ఒంటరిని చేసి, మానసికంగా క్రుంగదీస్తున్న కుల పెద్దల వేధింపులు భరించలేక బాధితులు పోలీసుల గడప తొక్కారు. తమకు ప్రాణహాని ఉందని, సామాజికంగా తమను వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబం పోలీసులను వేడుకుంది. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న ఇటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## నాణ్యమైన విద్యాబోధన చేయాలి

**మనసులో మాట, కాగజ్‌నగర్:** ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని ఎంపీయూపీఎస్ కడంబ పాఠశాలను జెడ్పీహెచ్ఎస్ అరెగూడ కాంప్లెక్స్ హెచ్ఎం పర్ష చంద్రశేఖర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించిన అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఎఫ్ఎల్ఎన్ పరిశీలనలో భాగంగా 3వ తరగతి విద్యార్థులకు ఎఫ్ఎల్ఎస్ గణిత పాఠాన్ని బోధించగా సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే లిప్ పరీక్షల్లో భాగంగా 6వ తరగతి తెలుగు పాఠ్యాంశాన్ని పరిశీలించి ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బ శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి లక్ష్మణ్, అరుణ్ కుమార్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో పదవ తరగతి కీలకం




**మనసులో మాట, తిర్యాణి:** విద్యార్థి దశలో పదవ తరగతి అత్యంత కీలకమైందని తిర్యాణి మండల విద్యాధికారి కే అంజయ్య అన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాసి అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని అన్నారు. ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు పరీక్షలు రాయడంలో పాటించాల్సిన మెళుకువలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బోరంచు



**మనసులో మాట, ఆదిలాబాద్:** వేసవి దృష్ట్యా ప్రజల ధూపతాపాన్ని తీర్చేందుకు లయన్ గ్రూప్ మిత్ర బృందం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం తెలంగాణ కిసాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాటసారులకు మంచి నీటిని చలివేంద్రం ద్వారా సమాజ సేవా చేయడం, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన మిత్ర మండలి సభ్యులను అభినందించారు. అనంతరం లయన్ గ్రూప్ అధ్యక్షులు శశికాంత్, శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ రాము, కౌన్సిలర్ గజ్జల విజయ్, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ స్వప్న అడెల్లు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, సోయం విక్రమ్, రెండ్ల రాజన్న, అలీమ్, లయన్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## పరీక్షా ప్యాడుల పంపిణీ




**మనసులో మాట, సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూపీఎస్ స్కూల్ విద్యార్థులకు యువసేవ సమితి ఆధ్వర్యంలో 1500 పరీక్షా ప్యాడులను పంపిణీ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహాన పాషా సహకారంతో విద్యార్థులకు పరీక్షా ప్యాడులు అందజేశారు. యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ మాట్లాడుతూ యువసేవ సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. యువత ముందుకు వచ్చి సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు బొంతు వేణు తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

### ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్

**మనసులో మాట, ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ పట్టణంలోని 17వ వార్డు జామా మస్జిద్ సమీపంలో గత కొన్ని రోజులుగా వాటర్ మోటర్ చెడిపోవడంతో కాలనీవాసులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని బుధవారం స్థానికులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించారు. ప్రజా సమస్య పట్ల మానవత్వంతో వ్యవహరించిన ఆయన, ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తన సొంత ఖర్చులతో మోటార్‌కు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మాట్లాడుతూ ప్రజా సేవయే పరమావధిగా పనిచేస్తామని, ప్రతి ఒక్కరికీ తాగునీరు అందేలా చూడటం తన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. తమ విన్నపంపై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్‌కు కాలనీవాసులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గంధం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సయ్యద్ నిసార్, షబ్బీర్, రాజుతో పాటు కాలనీవాసులు తాహెర్ హుస్సేన్, బాబా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌ను విజయవంతం చేయండి




**మనసులో మాట, కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి పిలుపునిచ్చారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులకు ఇది ఒక సువర్ణావకాశమని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావడానికి ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని, అర్హత గల విద్యార్థి తప్పకుండా పాల్గొనాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంబంధించిన నమోదు ప్రక్రియ గురువారం ఉదయం 8 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. గూగుల్ ఫారమ్ ద్వారా నమోదు చేసుకున్న యువత అందరూ చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాగజ్‌నగర్‌లో నిర్వహించబడనున్న ఈ యూత్ పార్లమెంట్ కార్యక్రమం యువతలో నాయకత్వ గుణాలు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంచేందుకు దోహదపడనుందన్నారు.



## ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

**మనసులో మాట, తిర్యాణి:** మండలంలోని తలండి కోదండరామాలయంలో శ్రీ సీతారామాంజనేయ సహిత నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తాండూర్ మండలం ఆచలాపూర్‌కు చెందిన వేద పండితులు గట్టు గణపతి శర్మ, గట్టు సీతారాం శర్మల ఆధ్వర్యంలో రుత్వికులతో గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణం, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ నిర్వహించి లక్ష్మీ గణపతి, నవగ్రహ, వాస్తు హోమాలు, జలాధివాసం కార్యక్రమాలు చేపట్టారు. మూడు రోజుల పాటు ఈ మహోత్సవాలు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం కోదండరాముని, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయానికి జలగం వెంగళరావు పేరు

**మనసులో మాట, సత్తుపల్లి:** సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పేరు నామకరణం చేయడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ సర్దార్ జలగం వెంగళరావు రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా సత్తుపల్లి ప్రాంతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన పేరు మున్సిపల్ కార్యాలయానికి పెట్టడం నగర ప్రజలకు గర్వకారణమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌కు ఈ నిర్ణయం తీసుకున్నందుకు పట్టణ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి అభివృద్ధి చరిత్రలో ఇది ఒక ప్రత్యేక ఘట్టంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## 108 అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

**మనసులో మాట, తాండూర్:** 108 అంబులెన్స్ వాహనంలో మహిళ ప్రసవించిన ఘటన బుధవారం తాండూర్ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన మాడే శాంతకు పురిటినొప్పులు రావడంతో ఆశ కార్యకర్త 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్ సిబ్బంది గ్రామానికి చేరుకుని గర్భిణిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికు తరలిస్తుండగా, మార్గమధ్యంలో నొప్పులు తీవ్రమవడంతో వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి అంబులెన్స్ సిబ్బంది అత్యవసరంగా ప్రసవం నిర్వహించారు. శాంత ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది శివకృష్ణ, పైలెట్ అన్నం తిరుపతి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో సేవలందించిన 108 సిబ్బందిని గ్రామస్థులు అభినందించారు.

## కూరగాయల సాగుకు ప్రోత్సాహం



**మనసులో మాట, తాండూర్:** కూరగాయల సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఎకరానికి రూ.9,600 ఆర్థిక సహాయం అందిస్తోందని బెల్లంపల్లి ఉద్యానవన శాఖ అధికారి అర్చన తెలిపారు. బుధవారం తాండూర్ మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో కూరగాయల సాగు చేస్తున్న రైతుల పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తీగ జాతి కూరగాయలు, ఇతర కూరగాయల సాగు చేసే రైతులు పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో బెల్లంపల్లి ఉద్యాన అధికారిని సంప్రదించాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయం పొందాలని కోరారు.

## యువజన అధ్యక్షుడికి స్వాగతం



**మనసులో మాట, సిరికొండ:** ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిచరణ్ గౌడ్ 40వ వార్డు ధోబికాలనీ కాన్సిలర్‌గా గెలుపొంది మొదటిసారి సిరికొండకు వచ్చిన సందర్భంగా గ్రామస్తులు స్వాగతం పలికారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యువజన కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ్డు దత్తాత్రి, ఉప సర్పంచ్ తోకల రాజు, మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, కంచం లక్ష్మణ్, వార్డ్ మెంబర్స్ షేక్ ఇమామ్, సందీప్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యవసరంగా మహిళకు శస్త్ర చికిత్స



**మనసులో మాట, గుడిహత్నూర్:** మండలంలోని ముత్నూర్ తండాకు చెందిన జాదవ్ కమలాబాయి అనే మహిళకు పెద్ద పేగులో తీవ్రమైన సమస్య తలెత్తి, రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అత్యవసర పరిస్థితిని గుర్తించి శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించారు. రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్‌కు విషయం తెలియజేయగా, ఆయన తక్షణమే స్పందించి శస్త్ర చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయించారు. వైద్యుల చర్యలతో శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తైనట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడే క్రాంతి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మండల ప్రజలకు రిమ్స్ ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఇందులో జైపాల్, జాదవ్ ధన్లాల్ నాయక్, పవార్ మలహరి, పవార్ కృష్ణ, పవార్ ప్రవీణ్, ఆడే రోహిదాస్, జాదవ్ కృష్ణ, పవార్ ఓం ప్రకాష్, పవార్ ప్రవీణ్, జాదవ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోళి వేడుకలు





**మనసులో మాట, నేరడిగొండ (ఇచ్చోడ):** మండలంలోని సాత్ నంబర్ గ్రామంలో గ్రామస్తులు బుధవారం హోళి పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామమంతా రంగుల హరివిల్లుగా మారి పండుగ శోభను సంతరించుకుంది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పరస్పరం రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు, మహిళలు, పిల్లలు కలిసి సంప్రదాయ గీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని హోళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సాత్ నంబర్ గ్రామంలో జరిగిన ఈ వేడుకలు గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి.





# ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

### జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



**మనసులో మాట, ఆదిలాబాద్:** తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా పాలనను చూసి గ్రామాలు కాంగ్రెస్ వైపు ఆకర్షితమవుతున్నాయని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మావల మండలంలోని బట్టిసావర్గం గ్రామ సర్పంచ్ మెట్పెల్లి శ్రీనివాస్ రెడ్డి, జైనథ్ మండలంలోని నిరాల గ్రామ సర్పంచ్ చౌదరి ప్రభాకర్, ఉప సర్పంచ్ ఫిరోజ్, భోరజ్ మండలంలోని తరోడా(బి) గ్రామ సర్పంచ్ బోయర్ అరవింద్, ఆదిలాబాద్ రూరల్ మండలంలోని దిమ్మ గ్రామ సర్పంచ్ కొండ లక్ష్మణ్‌లు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, నల్ల గణపతి రెడ్డి, తడిసేన వెంకట్ రెడ్డి, భోజారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు, ఏవన్, ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 6 నుంచి 'ప్రజా పాలన'

- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



**మనసులో మాట, ఆదిలాబాద్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ లతో కలిసి కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం 10 ప్రధాన అంశాల ఆధారంగా సాగుతుందన్నారు. ప్రతి అంశానికి ఒక నోడల్ అధికారి పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 6 నుంచి 15 వరకు అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య డ్రైవ్ పెండింగ్ ఫైళ్ల పరిష్కార కార్యక్రమం చేపట్టాలని, మార్చి 12న కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించాలని తెలిపారు. గ్రామ స్థాయి ఏప్రిల్ 2, మండల స్థాయి ఏప్రిల్ 16, నియోజకవర్గ స్థాయి మే 2, జిల్లా స్థాయి మే 22, రాష్ట్ర స్థాయిలో జూన్ 2న ఐదు దశల్లో నిర్వహించబడుతుందని వివరించారు. రైతులకు సోలార్ కనెక్షన్ల ప్రయోజనాలు వివరించడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పరిశీలన, మహిళా శిశు సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ, డీఆర్డీఓ రవీందర్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తలుపుల్లేని పబ్లిక్ టాయిలెట్లు

### గంభీరావుపేట పలావర్గంలో అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం

**మనసులో మాట, గంభీరావుపేట:** గంభీరావుపేట మండల కేంద్రంలో పాలక వర్గంలో ప్రజల వినియోగానికి నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు ప్రస్తుతం దయనీయ స్థితిలో ఉన్నాయి. పురుషులు, మహిళల కోసం వేర్వేరు గదులు ఏర్పాటు చేసినప్పటికీ, టాయిలెట్ గదులకు తలుపులు లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. ముఖ్యంగా మహిళలు గోప్యత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛత లక్ష్యంగా ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేసి గ్రామాల్లో పబ్లిక్ టాయిలెట్లు నిర్మించినా, సరైన నిర్వహణ లేకపోతే అవి నిరుపయోగంగా మారుతున్నాయి. తలుపులు లేకపోవడంతో రాత్రి వేళల్లో వినియోగించడం అసాధ్యంగా మారింది. దీంతో ప్రజలు బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రజా సౌకర్యాల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి తక్షణమే తలుపులు అమర్చిచి, పబ్లిక్ టాయిలెట్లను వినియోగానికి అనుకూలంగా మార్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, గౌరవం కాపాడటం అధికారుల బాధ్యత అని వారు స్పష్టం చేస్తున్నారు.



# కేంద్ర బడ్జెట్ తో సంపన్నులకే 'అచ్ఛే దిన్'

- కార్మికులు, రైతులను విస్మరించిన కేంద్రం
- బడ్జెట్‌ను సవరించాలని సీఐటీయూ డిమాండ్



**మెదక్, మార్చి 04 (మనసులో మాట):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం సంపన్నులకే మేలు చేసేలా ఉందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు విమర్శించారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవనంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1న ప్రకటించిన రూ. 53,47,315 కోట్ల బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు, కార్మికులకు, రైతులకు ఒనగూడే ప్రయోజనం ఏమీ లేదని మండిపడ్డారు. రాష్ట్రం నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణకు రావాల్సిన రైల్వే, నీటి ప్రాజెక్టులకు కేటాయింపులు సాధించలేకపోయారని ఆరోపించారు. సంక్షేమ పథకాలకు సబ్సిడీలు తగ్గించి పేద ప్రజలకు నష్టం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ బడ్జెట్‌లో కార్పొరేట్ కంపెనీలు కట్టే పన్నుల వాటా 18 శాతం మాత్రమే ఉండగా, మధ్యతరగతి ప్రజలు కట్టే ఆదాయపు పన్ను 21 శాతంగా ఉండటం అత్యంత అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పనిదినాలను 2021-22లో 380.04 కోట్ల నుండి ప్రస్తుతం 183.77 కోట్లకు తగ్గించడం దారుణమన్నారు. స్కీమ్ వర్కర్లకు 2018 నుండి వేతనాలు పెంచలేదని, కనీస వేతనం రోజుకు రూ. 178 సరిపోతుందని చెప్పడం కార్మిక వర్గాన్ని అవమానించడమేనని విమర్శించారు. విద్యా రంగానికి కేవలం 3 శాతం నిధులే కేటాయించారని, బ్యాంకింగ్ రంగంలో విలీనాలు, ప్రైవేటీకరణ వల్ల సామాన్యులకు తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, బాలమణి, నర్సమ్మ, మహేందర్, నాగరాజు, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు పోషకాహార పంపిణీ

**బాలింతలకు పాలు, కోడిగుడ్లు అందజేసిన సర్పంచ్**



**గొల్లపల్లి, ఫిబ్రవరి 04 (మనసులో మాట):**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగధామునిపల్లె గ్రామ అంగన్‌వాడీ కేంద్రం-ఒకటిలో పోషకాహార పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ జెల్ల అఖిల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు, బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్రవంతి రాథోడ్, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా చిలకమ్మ, సీఏ పద్మ, ఆశా కార్యకర్తలు ఉమా, రమా హాజరయ్యారు. వీరితో పాటు ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు సతీష్, తిరుపతి, లక్ష్మి, భాగ్య, కమలాకర్, లాస్య, బాలింతలు, గర్భిణీలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మురుమూరులో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

- ఎన్నికల హామీల అమలులో ముందంజ
- ఆంజనేయస్వామి ఆలయ దారికి మహర్దశ
- మండలంలోనే గొప్ప గ్రామంగా తీర్చిదిద్దుతామన్న నేత

**పెద్దపల్లి, మార్చి 04 (మనసులో మాట):**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. గ్రామంలోని అభయ ఆంజనేయస్వామి గుడి నుండి ఊరి వరకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులను సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్ బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ దారి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టినట్లు వివరించారు. భవిష్యత్తులో మురుమూరును మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కు గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదండ్ల సుమన్, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు ఉరిమెట్ల రాజలింగం పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఎస్ కమల, వార్డు సభ్యులు రమ్య, రమేష్, రాజశేఖర్, తిరుపతి, జూల విజయ్, కారోబర్ విద్యాకర్, పితాంబరు తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సైబర్ నేరాలు, రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

**అప్రమత్తతే రక్షణ అన్న ఎస్సై మోహన్ రెడ్డి**




**మద్నూర్, మార్చి 04 (మనసులో మాట):**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని మేనూర్ మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులకు బుధవారం సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీపై ప్రత్యేక అవగాహన కల్పించారు. మద్నూర్ ఎస్సై మోహన్ రెడ్డి ఈ సదస్సులో పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఆన్ లైన్ లో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు పాటించాల్సిన నిబంధనలను వివరించారు. రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇక్రిశాట్‌లో రైతు కమిషన్ పర్యటన.. ఆరుతడి పంటలపై ఆరా

**శాస్త్రవేత్తలతో చర్చించిన చైర్మన్ కోదండరెడ్డి బృందం**

**పంట మార్పిడి విధానంపై ప్రత్యేక దృష్టి**

**త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్న కమిషన్**



**హైదరాబాద్, మార్చి 04:** పటాన్‌చెరులోని ఇక్రిశాట్ కేంద్రాన్ని ప్రభుత్వ సలహాదారులు పి. సుదర్శన్ రెడ్డితో కలిసి రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యుల బృందం బుధవారం సందర్శించింది. క్షేత్ర పర్యటనలో భాగంగా అక్కడ సాగు చేస్తున్న ఆరుతడి పంటలను కమిషన్ పరిశీలించింది. తక్కువ నీటితో, తక్కువ కాలంలో సాగు చేసే జొన్న, వేరుశనగ, శనగ, కంది, ఇతర తృణధాన్యాల గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. కొత్త రకం పచ్చి మేత పంటల సాగును కూడా కమిషన్ ప్రతినిధులు పరిశీలించారు. అనంతరం ఇక్రిశాట్ అధికారులతో జరిగిన సమావేశంలో పంటల మార్పిడి, నీటి సంరక్షణ, సుస్థిర వ్యవసాయం, రైతుల ఆదాయం పెంచే మార్గాలపై సుదీర్ఘంగా చర్చించారు.

తెలంగాణలో ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ప్రత్యామ్నాయంగా శనగ, మిల్లెట్లు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కమిషన్ అభిప్రాయపడింది. త్వరలో చేపట్టబోయే జిల్లాల పర్యటనకు ఈ సందర్శన ఎంతో కీలకమని చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దూరదృష్టితో తెలంగాణలో ఇక్రిశాట్ ఏర్పాటు చేశారని, ఇది ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల కొరత తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఇక్కడ తెలుసుకున్న అంశాలపై రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలోనే నివేదిక అందజేస్తామని చెప్పారు. రైతులు కూడా పంటల మార్పిడి విధానాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో రైతు కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి, మెంబర్ సెక్రటరీ గోపాల్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇక్రిశాట్ తరపున డైరెక్టర్ జనరల్ డా. హిమాన్షు పాఠక్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్ తో పాటు సీనియర్ శాస్త్రవేత్తలు డా. సూర్యమణి త్రిపాఠి, డా. కుల్దీప్ సింగ్, డా. హరి కిషన్ సుదిని, పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు

**ఉద్యోగుల భద్రతకే మా తొలి ప్రాధాన్యత: వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి**



**హైదరాబాద్, మార్చి 04:** టీజీఎస్ ఆర్టీసీలో జాతీయ భద్రతా వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, వర్క్‌షాప్‌లు, ఉత్పత్తి యూనిట్లలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం అన్ని యూనిట్లలో 'భద్రతా దినోత్సవం' నిర్వహించి సిబ్బందికి భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బస్ భవన్‌లో టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో పనిచేసే ప్రతి ఉద్యోగి, సూపర్‌వైజర్ భద్రతను సంబంధిత అధికారులు తమ ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. బస్ డిపోలు, వర్క్‌షాప్‌లలో భారీ యంత్రాలు, వెల్డింగ్ పరికరాలు, ఇంధన నిర్వహణ వంటి క్లిష్టమైన పనులు చేసేటప్పుడు కార్మికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి ఏటా మార్చి 4న జాతీయ భద్రతా దినోత్సవం జరుపుకుంటామని, ఈ ఏడాది వారం రోజుల పాటు అట్టడుగు స్థాయి వరకు అవగాహన కల్పించేలా అన్ని గ్యారేజీలు, జోనల్ వర్క్‌షాప్‌లు, బాడీ బిల్డింగ్ యూనిట్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశాలను వివరిస్తూ.. యంత్రాల వల్ల కలిగే గాయాలు, విద్యుత్ షాక్‌లు, అగ్ని ప్రమాదాల నివారణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. నిరంతర అభ్యాసం ద్వారా పని ప్రదేశాల్లో బలమైన భద్రతా వాతావరణాన్ని నిర్మించాలని, వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలు, రసాయన పొగలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సురక్షితమైన పని పద్ధతుల ద్వారా సంస్థ ఆస్తులను కాపాడుతూ పనితీరును మెరుగుపరచడం ద్వారా ఉత్పాదకతను పెంచవచ్చని పేర్కొన్నారు. సురక్షితమైన పని వాతావరణం వల్ల ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ లభించడమే కాక సంస్థ ఖ్యాతి కూడా పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈడీ సిహెచ్. వెంకన్నతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొని భద్రతా ప్రతిజ్ఞ చేశారు.

# 100 శాతం ఈ-వేస్ట్, బయోమెడికల్ వ్యర్థాల సేకరణ

**మున్సిపల్ వ్యర్థాల్లో బయోమెడికల్ వేస్ట్ కలిపితే కఠిన చర్యలు**

**నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు 99 రోజుల కార్యాచరణ**



**హైదరాబాద్, మార్చి 04:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వంద శాతం ఈ-వేస్ట్, బయోమెడికల్ వ్యర్థాల సేకరణ జరిగేలా చూడాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాలను ఎట్టిపరిస్థితుల్లోనూ మున్సిపల్ వ్యర్థాలతో కలుపకూడదని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణను బలోపేతం చేసే దిశగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ-వేస్ట్ రీసైక్లర్లు, బయోమెడికల్ వ్యర్థాల శుద్ధి సంస్థలు, సీఎస్ఆర్ భాగస్వాములతో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ.. బయోమెడికల్ వ్యర్థాల సేకరణలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. నిబంధనల ప్రకారం వ్యర్థాలను సేకరించని సంస్థలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రులు, ఆరోగ్య సంస్థలు నిర్దేశిత నియమాలు, యూజర్ ఛార్జీలు పాటించేలా ఏఎంఓహెచ్‌లతో సమన్వయం చేస్తామన్నారు. నగరాన్ని పర్యావరణ హితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ-వేస్ట్ సేకరణ ప్రణాళికపై ఎంఎంసీ కమిషనర్ టీ వినయ్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సర్కిల్‌లో ప్రత్యేక సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ప్రజలు స్వచ్ఛందంగా ఈ-వేస్ట్ ఇచ్చేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రతి శని, ఆదివారాల్లో 300 వార్డుల్లో వార్డు స్థాయి సేకరణ డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు. సేకరణ కేంద్రాల్లో సంస్థల ప్రతినిధులను నియమించాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు కూపన్లు, నగదు ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ రవి కిరణ్ మాట్లాడుతూ.. సేకరణకు అవసరమైన మౌలిక వసతులు సంస్థ అందిస్తుందని, అయితే ధరలు, చెల్లింపులు వంటివి పూర్తిగా రీసైక్లింగ్ సంస్థల పరిధిలోనే ఉంటాయని స్పష్టం చేశారు.

# కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి

**అర్హులైన పేదలకు రూ.20 వేల ఆర్థిక సాయం**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడి**



**పెద్దపల్లి, మార్చి 04 (మనసులో మాట):**

జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లో ప్రధానంగా సంపాదించే వ్యక్తి 18 నుండి 60 ఏళ్ల మధ్య వయసులో మరణిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వం రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వారు పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అయితే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుండి మరే ఇతర ఆర్థిక సాయం అంది ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన జిల్లా సైన్స్ అధికారి

**జనగణన శిక్షణకు వెళ్తున్న రాజిరెడ్డి**

**ఇండ్ల గణనను విజయవంతం చేస్తామని వెల్లడి**



**మెదక్, మార్చి 04 (మనసులో మాట):**

మెదక్ జిల్లా కలెక్టర్‌ను జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ చాంబర్‌లో జరిగిన ఈ భేటీలో ఆయన కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రేపటి నుండి నిర్వహించనున్న జనగణన శిక్షణకు తాను హాజరవుతున్నట్లు రాజిరెడ్డి వివరించారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత జిల్లాలో రాబోయే వేసవిలో జరగనున్న మొదటి దశ ఇండ్ల గణనను అత్యంత సమర్థవంతంగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# గొల్లపల్లిలో ఘనంగా లైన్మన్ దివస్


**విద్యుత్ సరఫరాలో లైన్మన్‌ల సేవలు వెలకట్టలేనివి**

**విధి నిర్వహణలో భద్రత పాటించాలని అధికారుల సూచన**



**గొల్లపల్లి, మార్చి 04 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లైన్మన్ దివస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గొల్లపల్లి, చిల్వకోడూరు సెక్షన్ల సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఏఈ కే. రాకేశ్ కుమార్, సబ్ ఇంజనీర్లు సంజయ్, ప్రవీణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నిరంతర విద్యుత్ సరఫరాలో లైన్మన్‌ల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఎండలు, వానలు, తుఫాన్లను సైతం లెక్కచేయకుండా అర్ధరాత్రి వేళల్లో కూడా ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నారని ప్రశంసించారు. బ్రేక్ డౌన్ల సమయంలో రక్షణ పరికరాలు ధరించాలని, భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం సిబ్బంది తమ విధి నిర్వహణలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. అంకితభావంతో పనిచేస్తున్న గొల్లపల్లి, చిల్వకోడూరు సెక్షన్ల సిబ్బందికి అధికారులు ప్రశంసా పత్రాలు అందజేశారు. భద్రత, నిబద్ధత, ప్రజలకు మెరుగైన సేవలందించాలనే సంకల్పంతో ఈ వేడుకలు ముగిశాయి.



# మాదిగలకు రాజ్యసభ స్థానం కేటాయించాలి

- కాంగ్రెస్ పాలనలో మాదిగలకు తీరని అన్యాయం
- అధిష్టానాన్ని ఒప్పించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదే
- మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నిరసన



**మెదక్, మార్చి 04 (మనసులో మాట):**

తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ స్థానాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసనలో ఎంఎస్పీ అధికార ప్రతినిధి మన్నెల సుధాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాదిగలకు కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు.

రాష్ట్రంలో ఓసీలు, బీసీలు, ఎస్టీలు, ఎస్సీలలో మాలలకు రాజకీయ ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, మాదిగలకు మాత్రం పార్లమెంట్‌లో చోటు లేకుండా పోయిందని వారు ఆరోపించారు. గతంలో టీడీపీ హయాంలో మంద జగన్నాథం, సుగుణ కుమారి లోక్ సభలో, ఆకారపు సుదర్శన్ రాజ్యసభలో ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలపై సవతి ప్రేమ చూపుతున్నారని, ఇటీవల భర్తీ చేసిన ఐదు శాసనమండలి స్థానాల్లో కూడా ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదని మండిపడ్డారు.

ప్రస్తుతం భర్తీ కాబోతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కనీసం ఒకటైనా మాదిగలకు కేటాయించేలా అధిష్టానాన్ని ఒప్పించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. ప్రాతినిధ్యం ఉన్న వర్గాలకే మళ్ళీ పదవులు ఇవ్వాలని చూడటం నియంతృత్వానికి పరాకాష్ట అని హెచ్చరించారు. మాదిగలకు న్యాయం జరగని పక్షంలో మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు, సామేలు, రాజు, గట్టయ్య, సంజీవులు, మైసయ్య, పరమేష్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

# వేసవి నీటి కష్టాలకు చెక్ పెట్టేలా మరమ్మతులు





**మెదక్, మార్చి 04 (మనసులో మాట):**

మెదక్ జిల్లాలో వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నీటి సరఫరాలో సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం తెలిపారు. ముందస్తు నిర్వహణ పనుల వల్ల మార్చి 05, 06 తేదీల్లో జిల్లాలోని పలు ప్రాంతాలకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

పెదరెడ్డిపేటలోని 90 ఎంఎల్ డీ ప్లాంట్‌లో తలెత్తిన సమస్యల పరిష్కారానికి, 1000 మి.మీ. పైప్ లైన్ లీకేజీల అరికట్టడానికి అధికారులు మరమ్మతులు చేపట్టారు. రాయిపహాడ్, యెల్లాపూర్ వద్ద వాల్వ్ మరమ్మతులు పూర్తి చే ని నీ ట ి వృ ధ:ా న ం అరికట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనుల వల్ల మెదక్ నియోజకవర్గంలోని 275 గ్రామాలు, మెదక్, రామాయంపేట మున్సిపాలిటీలతో పాటు ఆందోల్ పరిధిలోని అల్లాదుర్గ్, టేక్మాల్ మండలాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలగనుంది.

నీటి సమస్య తలెత్తకుండా సర్పంచులు స్థానిక వనరులను సిద్ధం చేసుకోవాలని ఈఈ సూచించారు. మార్చి 06వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి పంపింగ్ యథావిధిగా పునఃప్రారంభం అవుతుందని, ప్రజలు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

- ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారుల ముందస్తు చర్యలు
- రెండు రోజులు నీటి సరఫరా నిలిపివేత.. సహకరించాలని కోరిన ఈఈ



# రామాయంపేట మున్సిపల్ కమిషనర్‌గా శ్రవణ్

**పట్టణాభివృద్ధే లక్ష్యమని వెల్లడి**

**బాధ్యతల స్వీకారం**



**రామాయంపేట, మార్చి 04 (మనసులో మాట):**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బి. శ్రవణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్-1 ద్వారా నేరుగా ఎంపికైన ఆయనకు ఇదే మొదటి పోస్టింగ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని, ప్రజలకు సకాలంలో పారదర్శకమైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.

ముఖ్యంగా పట్టణ శుభ్రత, తాగునీటి సరఫరా, డ్రైనేజీ, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపేలా తన పనితీరు ఉంటుందని చెప్పారు. రామాయంపేట అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, తమ సహకారం అందించాలని కోరారు.



# గ్రామీణాభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- 99 రోజుల ప్రభుత్వ కార్యాచరణపై ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్ష
- మార్చి 16లోపు పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలని ఆదేశం

**పెద్దపల్లి, మార్చి 04 (మనసులో మాట):**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం అధికారులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలుపై ఆయన ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ఈ కార్యాచరణను అత్యంత కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పనిచేస్తూ మార్చి 6 నుండి 16వ తేదీ లోపు పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 2వ తేదీన గ్రామ స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాల కంటే ముందే శాఖాపరమైన సన్నాహక సమావేశాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ షెడ్యూల్‌ను తూచా తప్పకుండా పాటిస్తూ పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, హౌసింగ్ ఈఈ రాజేశ్వర్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



## వాంఖడేను సైలెంట్ చేస్తాం

### టీమిండియాకు సామ్ కరన్ హెచ్చరిక

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా నేడు జరగబోయే భారత్ ఇంగ్లాండ్ సెమీఫైనల్ పోరుకు ముందే వాతావరణం వేడెక్కింది. మైదానంలోకి అడుగుపెట్టక ముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లు మైండ్ గేమ్స్ మొదలుపెట్టారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారత అభిమానుల్లో సెగ పుట్టిస్తున్నాయి. వాంఖడే స్టేడియం అంటేనే క్రికెట్?కు పెట్టింది పేరు, అక్కడ ప్రేక్షకుల అరుపులతో స్టేడియం దద్దరిల్లిపోతుంది. అటువంటి స్టేడియాన్ని నిశ్శబ్దంగా మారుస్తామని సవాల్ విసరడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబయిలో జరగబోయే ఈ కీలక పోరులో గెలిచి ఫైనల్?కు దూసుకెళ్లాలనే కసితో ఉన్న టీమిండియాను ఆ మాటలు ఎంతవరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. సెమీ ఫైనల్?కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్?లో సామ్ కరన్ మాట్లాడుతూ గురువారం వాంఖడే స్టేడియం చాలా ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు నవ్వుతూ చెప్పారు. "ఒకవేళ స్టేడియంలోని ప్రేక్షకులు నిశ్శబ్దంగా ఉన్నారంటే, మైదానంలో ఇంగ్లాండ్ జట్టు చాలా బాగా రానిస్తుందని అర్థం" అని వివరించారు. ముంబయి క్రౌడ్ ఇచ్చే మద్దతు తమకు తెలుసని, కానీ వారిని సైలెంట్?గా చేయడం ద్వారా భారత్?పై ఒత్తిడి పెంచవచ్చని కరన్ అభిప్రాయపడ్డారు. అభిమానుల అరుపులను నియంత్రించగలిగితే తాము మ్యాచ్?లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నట్లేనని ధీమా వ్యక్తం చేశారు.

సామ్ కరన్ చేసిన ఈ వ్యాఖ్యలు 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ చేసిన వ్యాఖ్యలను గుర్తుకు తెస్తున్నాయి. అప్పట్లో అహ్మదాబాద్?లోని లక్షా ముప్పై రెండు వేల మంది ప్రేక్షకులను నిశ్శబ్దంగా మార్చడం కంటే సంతృప్తినిచ్చే విషయం మరొకటి ఉండదని కమిన్స్ చెప్పారు. అన్నట్లుగానే ఆ మ్యాచ్?లో ఆస్ట్రేలియా భారత్?ను ఓడించి లక్షలాది మంది భారతీయుల హృదయాలను బద్దలు కొట్టింది. ఇప్పుడు సరిగ్గా అదే బాటలో సామ్ కరన్ కూడా స్టేడియంను సైలెంట్ చేస్తామంటూ వ్యాఖ్యానించడం భారత అభిమానులకు ఆ చేదు జ్ఞాపకాలను గుర్తు చేస్తోంది. భారత్?లో ఆడేటప్పుడు ఉండే హై వోల్టేజ్ శబ్దాన్ని తాము బ్లాక్ చేయగలమని సామ్ కరన్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఐపీఎల్ వంటి టోర్నీల వల్ల ఇక్కడి వాతావరణానికి, ప్రేక్షకులకు బాగా అలవాటు పడ్డారని చెప్పారు. "చాలా మంది యువ క్రికెటర్లు భారత్?తో సెమీస్ ఆడాలని కలలు కంటారు, మాకు ఆ అవకాశం రావడం గొప్ప విషయం" అని కరన్ అన్నారు. స్టేడియం లోపల ఎంత సౌండ్ ఉన్నా దానిని ఒక అద్భుతమైన అనుభవంగా తీసుకుంటామని, కానీ అంతిమంగా మా లక్ష్యం మాత్రం స్టేడియాన్ని నిశ్శబ్దంగా మార్చి ఫైనల్?కు వెళ్లడమేనని కరన్ స్పష్టం చేశారు. భారత్, ఇంగ్లాండ్ జట్లు టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్?లో తలపడటం ఇది వరుసగా మూడోసారి. 2022లో అడిలైడ్?లో జరిగిన సెమీస్?లో ఇంగ్లాండ్ 10 వికెట్ల తేడాతో భారత్?ను చిత్తు చేయగా, 2024లో జార్జ్ టౌన్ వేదికగా జరిగిన పోరులో భారత్ 68 పరుగులతో ప్రతీకారం తీర్చుకుంది. ఈ నేపథ్యంలో సామ్ కరన్ మాట్లాడుతూ 2022లో తాము ఆడిన ఆ 'పర్ఫెక్ట్ గేమ్'ను మళ్లీ రిపీట్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ రోజు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారని, జోస్ బట్లర్, అలెక్స్ హేల్స్ అద్భుతమైన బ్యాటింగ్?తో భారత్?ను ఓడించినట్లు గుర్తు చేసుకున్నారు. ఈ మ్యాచ్?లో తమ జట్టు నుంచి ఒక పర్ఫెక్ట్ గేమ్ వస్తుందా లేదా అనే విషయం తనకు అనవసరమని సామ్ కరన్ వ్యాఖ్యానించారు. "నాకు పర్ఫెక్ట్ గేమ్?తో పనిలేదు, ఏదో ఒక రకంగా మ్యాచ్ గెలిచి మరోసారి ప్రపంచకప్ ఫైనల్?కు చేరుకోవడమే నా ప్రధాన లక్ష్యం" అని కుండబద్దలు కొట్టారు. గత ఐదు వారాలుగా తాము పడుతున్న కష్టమంతా ఈ సెమీస్ గెలిచి ఫైనల్ చేరడానికేనని వివరించారు. గెలుపు కోసం ఎంతటి కష్టనష్టాలకైనా సిద్ధమని, వాంఖడే స్టేడియంలో భారత్?ను వారి సొంత ప్రేక్షకుల ముందే ఓడించి తీరుతామని సామ్ కరన్ ధీమా వ్యక్తం చేశారు. వాంఖడే స్టేడియం నరేంద్ర మోదీ స్టేడియం కంటే చిన్నదైనప్పటికీ, అక్కడి ప్రేక్షకులు చేసే సౌండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. ముంబయి ప్రేక్షకుల మద్దతు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియాకు కొండంత బలాన్ని ఇస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. సామ్ కరన్ వంటి ఆటగాళ్ల మైండ్ గేమ్స్?కు పడిపోకుండా, తమ సహజమైన ఆటతో ఇంగ్లాండ్?కు బుద్ధి చెప్పాలని టీమిండియా భావిస్తోంది. వెస్టిండీస్?పై సంజు శాంసన్ ఆడిన ఇన్నింగ్స్ ఇచ్చిన ఊపుతో భారత్ ఈ మ్యాచ్?లో కూడా పైచేయి సాధించాలని పట్టుదలతో ఉంది. సామ్ కరన్ విసిరిన ఈ 'సైలెన్స్' సవాల్ ను టీమిండియా స్వీకరించి, వాంఖడేలో ఇంగ్లాండ్ బౌలర్ల పని పడుతుందో లేదో చూడాలి.

# కీలక పోరుకు టీమిండియా సిద్ధం

నేడు వాంఖడే మైదానం వేదికగా సెమీఫైనల్-2

ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్

అభిషేక్ శర్మపై వేటు పడే అవకాశం!



**ముంబై:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్దమైంది. ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా గురువారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే సెమీఫైన్-2లో ఇంగ్లండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరనుండటంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా సన్నదమవుతున్నాయి. వెస్టిండీస్‌తో తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించిన భారత్.. అదే జోరు కనబర్చి ఇంగ్లండ్‌ను మట్టికరిపించాలనుకుంటుంది. తద్వారా టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. బలబలాల పరంగా ఇరు జట్లు పటిష్టంగా ఉండటంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. లీగ్ దశను భారత్ అజేయంగా ముగిస్తే.. సూపర్-8ను ఇంగ్లండ్ అజేయంగా ముగించి సెమీస్‌కు అర్హత సాధించింది. పేలవ ప్రదర్శనతో జట్టుకు భారంగా మారిన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చాడు. విండీస్‌తో మ్యాచ్‌లో రెండు సునాయస క్యాచ్‌లను వదిలేసాడు. ఇప్పటి వరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో మూడు సార్లు డకౌట్ అయిన అభిషేక్ శర్మ 80 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. ఆఫ్ స్పిన్నర్‌ను ఎదుర్కోవడంలో అభిషేక్ శర్మ తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఆ సాహసం చేయకపోవచ్చు. ఎలాంటి మార్పులు లేకుండా గత కాంబినేషన్‌నే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత మూడు మ్యాచ్‌ల్లో తీవ్రంగా తడబడ్డాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. దాంతో వరుణ్ చక్రవర్తిని తప్పించి కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తారా? అనే చర్చ కూడా జరుగుతుంది. కానీ ఇంగ్లండ్‌పై వరుణ్ చక్రవర్తికి మెరుగైన రికార్డ్ ఉంది. కాబట్టి అతన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. అయితే వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. అలా అని కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తే టీమిండియా బ్యాటింగ్ డెప్త్ తగ్గనుంది. కాబట్టి మరోసారి కుల్దీప్ యాదవ్‌కు నిరాశే ఎదురవ్వనుంది. టీ20ల్లో ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో ఆడితే ప్రయోజనం ఉంటుందని టీమిండియా మేనేజ్‌మెంట్ గట్టిగా నమ్ముతుంది. వ్యూహాత్మకంగా కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. బ్యాటింగ్ లైనప్‌లో ఎలాంటి మార్పులు జరిగే ఛాన్స్ లేదు. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ ఆడనున్నారు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం సంజూను తిరిగి ఆడించగా.. అతను కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. అభిషేక్ శర్మ కూడా చెలరేగితే టీమిండియాకు తిరుగుండదు. ఇషాన్ కిషన్, సూర్య, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ మిడిల్, లోయార్డర్‌లో ఆడనున్నారు. రింకూ సింగ్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. సూర్య ఒత్తిడిని పక్కనపెట్టి స్వేచ్ఛగా ఆడాల్సిన అవసరం ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. హార్దిక్ అతనికి అండగా నిలవనున్నాడు. శివమ్ దూబేతో బౌలింగ్ వేయించలేని పరిస్థితి నెలకొంది. ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ ఎవరా? అనేది టీమిండియాకు సవాల్‌గా మారింది. సిరాజ్‌కు మరోసారి మొండి చెయ్యే ఎదురు కానుంది.

**ఇంగ్లండ్‌తో సెమీఫైనల్లో తలపడే భారత తుది జట్టు(అంచనా)**

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా.

## హిస్టరీ క్రియేట్ చేయనున్న జస్‌ప్రీత్ బుమ్రా..



టీ20 ప్రపంచకప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండో సెమీఫైనల్ పోరుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ మ్యాచ్ కేవలం భారత్ ఫైనల్ చేరుతుందా లేదా అన్నదానికే పరిమితం కాలేదు.. టీమిండియా గన్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కెరీర్‌లో ఒక మైలు రాయిని చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా 500 వికెట్ల క్లబ్‌లో చేర డానికి సరిగ్గా ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. ఇప్పటివరకు భారత క్రికెట్ చరిత్రలో కేవలం ఏడుగురు బౌలర్లు మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించారు. ఇప్పుడు ఆ దిగ్గజాల సరసన బుమ్రా పేరు కూడా చేరబోతోంది. ప్రస్తుతం బుమ్రా గణాంకాలు చూస్తే.. మూడు ఫార్మాట్లు (టెస్టులు, వన్డేలు, టీ20లు) కలిపి మొత్తం 499 వికెట్లు పడగొట్టాడు. ఇందులో టెస్టుల్లో 234 వికెట్లు, వన్డేల్లో 149 వికెట్లు, టీ20 ఇంటర్నేషనల్స్‌లో 116 వికెట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్‌తో జరిగే ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో బుమ్రా ఒక్క వికెట్ తీసినా, అంతర్జాతీయ స్థాయిలో 500 వికెట్ల మార్కును అందుకున్న ఎనిమిదో భారత బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, అది కూడా గాయాల బెడదను తట్టుకుంటూ ఇన్ని వికెట్లు తీయడం బుమ్రాలోని అసాధారణ ప్రతిభకు నిదర్శనం. భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన జాబితాను పరిశీలిస్తే.. అనిల్ కుంబ్లే (956), రవిచంద్రన్ అశ్విన్ (765), హర్భజన్ సింగ్ (717), కపిల్ దేవ్ (687), రవీంద్ర జడేజా (634), జహీర్ ఖాన్ (610), జవగల్ శ్రీనాథ్ (551) వంటి దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు బుమ్రా కూడా ఈ ఎలైట్ లిస్టులోకి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా వాంఖడే వంటి బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లను కట్టడి చేయడంలో బుమ్రా పాత్ర కీలకం కానుంది. జోస్ బట్లర్ లేదా సాల్ట్ వంటి కీలక వికెట్లను బుమ్రా తన 500వ వికెట్‌గా మార్చుకుంటాడేమో చూడాలి. ఈ వరల్డ్ కప్ టోర్నీలో టీమిండియా ప్రదర్శన అద్భుతంగా సాగుతోంది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఒక్క ఓటమి మినహా, భారత్ అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించింది. ముఖ్యంగా సూపర్ 8 చివరి పోరులో వెస్టిండీస్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించి సెమీస్‌కు దూసుకొచ్చింది. అటు ఇంగ్లాండ్ కూడా బలంగా ఉంది. ఇలాంటి హై వోల్టేజ్ మ్యాచ్‌లో బుమ్రా తన పదునైన యార్కర్లతో ఇంగ్లాండ్ వికెట్లను పడగొట్టి భారత్‌ను ఫైనల్‌కు చేరుస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. బుమ్రా రికార్డుతో పాటు భారత్ గెలుపు కూడా తోడైతే వాంఖడేలో పండుగే పండుగ.


## అభిషేక్ శర్మపై వేటు పడే అవకాశం!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్దమైంది. ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా గురువారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే సెమీఫైన్-2లో ఇంగ్లండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరనుండటంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా సన్నదమవుతున్నాయి. వెస్టిండీస్‌తో తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించిన భారత్.. అదే జోరు కనబర్చి ఇంగ్లండ్‌ను మట్టికరిపించాలనుకుంటుంది. తద్వారా టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. బలబలాల పరంగా ఇరు జట్లు పటిష్టంగా ఉండటంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. లీగ్ దశను భారత్ అజేయంగా ముగిస్తే.. సూపర్-8ను ఇంగ్లండ్ అజేయంగా ముగించి సెమీస్‌కు అర్హత సాధించింది. పేలవ ప్రదర్శనతో జట్టుకు భారంగా మారిన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చాడు. విండీస్‌తో మ్యాచ్‌లో రెండు సునాయస క్యాచ్‌లను వదిలేసాడు. ఇప్పటి వరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో మూడు సార్లు డకౌట్ అయిన అభిషేక్ శర్మ 80 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. ఆఫ్ స్పిన్నర్‌ను ఎదుర్కోవడంలో అభిషేక్ శర్మ తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఆ సాహసం చేయకపోవచ్చు. ఎలాంటి మార్పులు లేకుండా గత కాంబినేషన్‌నే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత మూడు మ్యాచ్‌ల్లో తీవ్రంగా తడబడ్డాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. దాంతో వరుణ్ చక్రవర్తిని తప్పించి కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తారా? అనే చర్చ కూడా జరుగుతుంది. కానీ ఇంగ్లండ్‌పై వరుణ్ చక్రవర్తికి మెరుగైన రికార్డ్ ఉంది. కాబట్టి అతన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. అయితే వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. అలా అని కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తే టీమిండియా బ్యాటింగ్ డెప్త్ తగ్గనుంది. కాబట్టి మరోసారి కుల్దీప్ యాదవ్‌కు నిరాశే ఎదురవ్వనుంది. టీ20ల్లో ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో ఆడితే ప్రయోజనం ఉంటుందని టీమిండియా మేనేజ్‌మెంట్ గట్టిగా నమ్ముతుంది. వ్యూహాత్మకంగా కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. బ్యాటింగ్ లైనప్‌లో ఎలాంటి మార్పులు జరిగే ఛాన్స్ లేదు. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ ఆడనున్నారు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం సంజూను తిరిగి ఆడించగా.. అతను కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. అభిషేక్ శర్మ కూడా చెలరేగితే టీమిండియాకు తిరుగుండదు. ఇషాన్ కిషన్, సూర్య, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ మిడిల్, లోయార్డర్‌లో ఆడనున్నారు. రింకూ సింగ్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. సూర్య ఒత్తిడిని పక్కనపెట్టి స్వేచ్ఛగా ఆడాల్సిన అవసరం ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. హార్దిక్ అతనికి అండగా నిలవనున్నాడు. శివమ్ దూబేతో బౌలింగ్ వేయించలేని పరిస్థితి నెలకొంది. ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ ఎవరా? అనేది టీమిండియాకు సవాల్‌గా మారింది. సిరాజ్‌కు మరోసారి మొండి చెయ్యే ఎదురు కానుంది.

**ఇంగ్లండ్‌తో సెమీఫైనల్లో తలపడే భారత తుది జట్టు(అంచనా)**

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా.

## పాక్ క్రికెట్‌లో కలకలం..



టీ20 వరల్డ్ కప్ 2026లో నిరాశాజనక ప్రదర్శన తర్వాత పాకిస్థాన్ క్రికెట్‌లో భారీ మార్పులు మొదలయ్యాయి. ఈ పరిణామాల్లో భాగంగా పాకిస్థాన్ సెలక్షన్ కమిటీ సభ్యుడు, మాజీ అంతర్జాతీయ అంపైర్ అలీం దార్ తన పదవికి రాజీనామా చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు లో సెలెక్టర్‌గా 2024లో చేరిన అలీం దార్, కమిటీలో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలు, నిర్ణయాల్లో స్వేచ్ఛ లేకపోవడమే రాజీనామాకు ప్రధాన కారణమని తెలిపారు. టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ జట్టు సూపర్-8 దశలోనే బయటపడింది. ముఖ్యంగా భారత్, ఇంగ్లాండ్ జట్లపై వచ్చిన ఓటములు జట్టుపై తీవ్ర విమర్శలకు దారి తీశాయి. ఇప్పటికే జట్టు ఆటగాళ్లపై పీసీబీ భారీ జరిమానాలు విధించిన నేపథ్యంలో, అలీం దార్ రాజీనామా పాకిస్థాన్ క్రికెట్‌లోని అంతర్గత సమస్యలను బహిర్గతం చేసినట్టుగా భావిస్తున్నారు. పాకిస్థాన్ మీడియా నివేదికల ప్రకారం, టీ20 వరల్డ్ కప్ జట్టు ఎంపిక సమయంలో అలీం దార్ కొన్ని కీలక నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉన్నారు. ముఖ్యంగా సీనియర్ ఆటగాళ్లు బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్ ఎంపికను ఆయన తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. వారి తాజా ప్రదర్శనలను దృష్టిలో ఉంచుకుంటే జట్టులో స్థానం ఇవ్వకూడదని దార్ అభిప్రాయపడ్డారని సమాచారం. బదులుగా వికెట్ కీపర్-బ్యాటర్ మొహమ్మద్ రిజ్వాన్‌ను నంబర్-6 స్థానంలో స్పష్టమైన పాత్రతో ఆడించాలనే సూచన చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ సూచనలను పట్టించుకోకపోవడంతో చివరకు బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్ జట్టులో చోటు దక్కించుకున్నారు. టోర్నమెంట్‌లో వారి ప్రదర్శన కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడం విమర్శలకు దారితీసింది. అలీం దార్ అసంతృప్తికి మరో ప్రధాన కారణం హెడ్ కోచ్ మైక్ హెసన్ జోక్యం అని సమాచారం. జట్టు ఎంపికలో కోచ్ అధిక ప్రభావం చూపడం వల్ల సెలక్షన్ కమిటీ స్వతంత్రత తగ్గిందని ఆయన భావించినట్లు తెలుస్తోంది. సెలెక్టర్ ఆకిబ్ జావేద్ మద్దతుతో హెసన్ నిర్ణయాలు తీసుకోవడం దార్‌కు నచ్చలేదని నివేదికలు చెబుతున్నాయి. ఇప్పటికే సెలక్షన్ కమిటీ సభ్యులు ఆకిబ్ జావేద్, అసద్ షఫీక్, డేటా అనలిస్ట్ ఉస్మాన్ హష్మి మాత్రమే మిగిలారు. ఈ నేపథ్యంలో పీసీబీ తమ సెలక్షన్ వ్యవస్థలో కీలక మార్పులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. అలీం దార్ రాజీనామా పాకిస్థాన్ క్రికెట్‌లో కొనసాగుతున్న అంతర్గత విభేదాలకు స్పష్టమైన సంకేతంగా మారింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# కమల్, రజనీ మూవీపై సర్వత్రా ఆసక్తి

## వచ్చే యేడు షూటింగ్ మొదలవుతుందని టాక్

46 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత లెజెండరీ యాక్టర్లు కమల్ హాసన్, రజనీకాంత్ కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'జైలర్'ఫేం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ప్రతీ రోజు ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తోంది. తాజా న్యూస్ ఒకటి మూవీ లవర్స్‌తోపాటు అభిమానుల్లో క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా..? అని ఎదురు చూస్తున్నఅభిమానుల కోసం అదిరిపోయే వార్త షేర్ చేశాడు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్. ఈ టాలెంటెడ్ కంపోజర్ ప్రకారం ఈ మూవీ షూట్ వచ్చే ఏడాది మొదలు కానుందని చెప్పాడు. ప్రస్తుతం రజినీకాంత్, కమల్ హాసన్ తమ కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రాజెక్ట్ షూటింగ్‌లో చేరనున్నారని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది. కాగా ఈ సినిమాని 80స్, 90స్‌లో ఉపయోగించిన ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయనున్నారంటూ ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. నెల్సన్, రాజీవ్ మీనన్ ఇప్పటికే ప్రోమోను ఇదే పద్దతిలో షూట్ చేయాలనుకున్నా.. టైం తక్కువగా ఉండటం వల్ల డిజిటల్ మెథడ్‌లో ప్రోమోను తెరకెక్కించారని ఇన్‌సైడ్ టాక్. మల్టీస్టారర్ స్పెషల్ గ్లింప్స్ కూడా విడుదల చేయగా.. గ్లింప్స్‌లో కమల్-రజనీ ఇద్దరూ ఎవరు స్టైల్‌లో వారు కనిపిస్తూ.. కాస్ట్యూమ్స్, బూట్లు, బెల్ట్, వాచ్, కళ్లద్దాలతో ఒకరినొకరు డామినేట్ చేసుకునేలా కనిపిస్తూ సందడి చేస్తున్నారు.

# యశ్ టాక్సిక్ జూన్‌కి వాయిదా




యశ్ హీరోగా రానున్న తాజా సినిమా 'టాక్సిక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ, ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా దీన్ని జూన్ 4కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'మేం ఈ 'టాక్సిక్'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించ నుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.

# మణిపురి బూంగ్‌కు బ్రిటిష్ అకాడమీ అవార్డు



మణిపురి భాషలో తెరకెక్కిన 'బూంగ్' చిత్రం ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డుల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 'బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్' కేటగిరీలో విజేతగా నిలవడమే కాకుండా బాఎ÷-టా గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయం తర్వాత మేకర్స్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ప్రపంచ వేదికపై భారతీయ ప్రాంతీయ సినిమా సత్తాను చాటిన ఈ చిత్రం మార్చి 6న థియేటర్లలోకి రాబోతుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వానీ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా, లక్ష్మీప్రియ దేవి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామానికి చెందిన 'బూంగ్' అనే చిన్నారి చుట్టూ కథ తిరుగుతుంది. తన తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించే ఆ బాలుడు, ఆమెకు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకురావడమేనని బలంగా నమ్ముతాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలిసి తండ్రి కోసం అతడు చేసే అన్వేషణ, ఆ ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. దర్శకురాలు లక్ష్మీప్రియ దేవి చిన్నపిల్లల అమాయకత్వాన్ని, వారిలోని స్వచ్ఛమైన ప్రేమను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు.




# సాంప్రదాయిని సుప్పిని సుద్దిపూసని ఓ మంచి చిత్రం

## నటుడు శివాజీ వెల్లడి

శివాజీ, లయ మరోసారి నవ్వులు పంచేందుకు సిద్ధమయ్యారు. వారిద్దరూ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. 'ఈటీవీ విన్' ఒరిజినల్ మూవీగా రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ఈనెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో శివాజీ మాట్లాడుతూ మన దేశంలో వినోదం అనగానే సినిమానే గుర్తుకొస్తుందన్నారు. ఈటీవీ విన్ నుంచి సినిమా వస్తుందంటే ఆడియన్స్‌లో ఆసక్తి రెట్టింపు అవుతుంది. వారికి మరింత వినోదం ఇవ్వడం కోసం ఈటీవీ విన్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.499కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్, ఎంపిక చేసిన మల్టీప్లెక్స్‌ల్లో రూ.799కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్ అందించాలని నిర్ణయించుకుంది. సినిమా అందరికీ చేరువకావాలనే ఈ ఆఫర్‌ను 'ఈటీవీ విన్' బిజినెస్ హెడ్ సాయికృష్ణ ప్రకటించారు. సినిమా థియేటర్‌లలో పాప్‌కార్న్ అనేది చాలా పెద్ద ఇష్యూ.. దాన్ని ఈటీవీ విన్ సెట్ చేసేసింది. ఈ సినిమా కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది. కుటుంబసమేతంగా చూసి ఎంజాయ్ చేసే చిత్రమిది. నేను ఈ సినిమాకు ఖర్చు పెట్టాల్సింది అంతా కూడా స్క్రీన్ మీదే పెట్టాను. ఒక్కోసారి టీచర్‌లా ప్రవర్తించాను. అలా ఉండడానికి కారణం.. ఒక గొప్ప సంస్థ నన్ను నమ్మి నాకు ఓ బాధ్యత ఇచ్చినప్పుడు వాళ్లకు మంచి అవుట్‌పుట్ ఇవ్వాలి. అందుకే ఈ సినిమాకు మరింత కష్టపడి వర్క్ చేశాను. వాళ్లకు మాట ఇచ్చినట్లు మంచి చిత్రం తీశాను. ఈ ఆఫర్‌ను మాత్రం అందరూ గుర్తుపెట్టుకోండి అని అన్నారు.



# రై రై రారా పాటకు భారీగా లైక్స్



పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాటకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించడం విశేషం. అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం మాస్, మోటివేషనల్ టచ్‌తో ఆకట్టుకుంటోంది. జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ సాంగ్‌కు హైలైట్‌గా నిలిచింది.ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు, ఫాస్ట్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. కొందరు అభిమానులు ఆయన డ్యాన్స్‌ను 'చిరుత' రోజుల్ని గుర్తు చేసేలా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటపై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు. 'రై రై రా రా' సాంగ్ ఎనర్జీ, ఎమోషన్, సినిమాటిక్ బ్రిలియన్స్‌తో అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. రామ్ చరణ్ డ్యాన్స్ తనను ఎంతో గర్వపడేలా చేసిందని, స్క్రీన్‌పై ఆయన గ్రేస్ ప్రత్యేకంగా మెరిసిందని వ్యాఖ్యానించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా, ఏఆర్ రెహమాన్ సంగీతం, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ అందరి కృషి వల్లే ఈ సాంగ్ మరోస్థాయికి వెళ్లిందని అభినందించారు. ఈ ప్రశంసలకు బుచ్చిబాబు సానా భావోద్వేగంగా స్పందిస్తూ, మెగాస్టార్ నుంచి వచ్చిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. రికార్డుల విషయానికి వస్తే, విడుదలైన 24 గంటల్లోనే 'రై రై రా రా' లిరికల్ వీడియో 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ అందుకున్న లిరికల్ సాంగ్‌గా నిలిచింది. మాస్ బీట్, ఎనర్జిటిక్ ట్యూన్, రామ్ చరణ్ డ్యాన్స్ అన్నీ కలిసి ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించాయి.అయితే టాప్ లిరికల్ వ్యూస్ జాబితాలో రెండో స్థానంలో కూడా 'పెద్ది' చిత్రానికే చెందిన 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో నిలవడం విశేషం.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861